TGTEL/25/A0880

# నమస్తే భారత్

తెలుగు దినపత్రిక

NAMASTHE BHARAT TELUGU DAILY

న్యాయమిత్ర న్యూస్ దినపత్రిక

నమస్తే భారత్ తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY

మన సమాజంలో జరుగుతున్న న్యాయపరమైన, చట్టపరమైన మరియు సామాజిక సమస్యలపై సందేహాలు మరియు పరిష్కారం కొరకు ఒక నిబద్ధతతో కూడిన సంబంధిత సమస్యలకు అనుభవజ్ఞులైన న్యాయనిపుణుల సహకారంతో పరిష్కార వేదికగా నమస్తే భారత్ మరియు న్యాయమిత్ర వేదికగా నిలుస్తుంది. అలాగే ప్రభుత్వ విభాగంలో నేలకొనియున్న అన్ని సమస్యలకు పరిష్కార మార్గం చూపుతుంది. మీకు మరియు మీ చుట్టు పక్కల వారి హక్కుల ఉల్లంఘనను, మీకు జరిగిన అన్యాయం గురించి ఫిర్యాదులను మరియు వాటికీ సంబందిచిన సమాచారని, సాక్షాలతో మాకు తెలియపరచగలరు

– ఎడిటర్ డెస్క్ – 94906 17666

మల్కాజిగిరి సంపుటి : 01 సంచిక : 165 బుధవారం, మే 20, 2026, పేజీలు - 08 వెల : 4/-

# రేవంత్ రెడ్డి సరికొత్త ఆలోచన..

## యాదగిరిగుట్టలో కేబినెట్ భేటీ..



హైదరాబాద్, మే 19 :సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈసారి కేబినెట్ భేటీని యాదగిరిగుట్టలో నిర్వహించాలని నిర్ణయించారు. అదే సమయంలో ఈనెల 21న జరగనున్న మంత్రివర్గ సమావేశాన్ని కూడా ఈనెల 23కు వాయిదా వేశారు. అయితే గతంలోనూ కేబినెట్ భేటీని.. మేడారంలో నిర్వహించి అందర్నీ ఆశ్చర్యానికి గురి చేసిన రేవంత్ రెడ్డి.. మరోసారి ఇలా యాదగిరిగుట్టలో నిర్వహించి.. మరోసారి సరికొత్త ఆలోచన చేశారు.ఈనెల 21వ తేదీన తెలంగాణ కేబినెట్ భేటీ జరగనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే వెల్లడించింది. అయితే తాజాగా ఆ సమావేశాన్ని వాయిదా వేసింది. ఈనెల 21వ తేదీన సరస్వతి అంత్య పుష్కరాలు ఉన్న నేపథ్యంలో.. రెండు రోజుల తర్వాత నిర్వహించాలని నిర్ణయించుకుంది. ఈ నేపథ్యంలోనే మంత్రివర్గ సమావేశాన్ని హైదరాబాద్‌లోని సచివాలయంలో కాకుండా ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్టలో ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ నిర్ణయం రాష్ట్ర రాజకీయాలతోపాటు.. పాలనా పరమైన నిర్ణయాల్లో అత్యంత ఆసక్తికరంగా మారింది. యాదగిరిగుట్టలో కేబినెట్ సమావేశంమొదట కేబినెట్ భేటీని ఈనెల 21వ తేదీనే నిర్వహించాలని భావించినా.. ఆ రోజు సరస్వతి పుష్కరాలు ఉండటంతో ఈనెల 23వ తేదీకి మార్చింది. ఇక అదే 23వ తేదీన యాదగిరిగుట్టలో వేద పాఠశాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనుండటం గమనార్హం. మంత్రివర్గ సమావేశం అంటే రాజధాని హైదరాబాద్‌కే పరిమితం కాకుండా.. రాష్ట్ర ప్రజలకు, పుణ్యక్షేత్రాల వద్దకు ప్రభుత్వ పాలనను తీసుకెళ్లాలనే సీఎం రేవంత్ రెడ్డి ఆలోచనలో భాగంగానే ఈ సరికొత్త ఆలోచన చేసినట్లు తెలుస్తోంది.

## కేసీఆర్ హయాంలో ఆ ప్రాజెక్టుకు భూసేకరణ

### లేకుండానే టెండర్లు పిలిచారు.. మంత్రి ధ్వజం



హైదరాబాద్, మే 19 : పాలమూరు ప్రాజెక్టులను పూర్తి చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. దేవాదుల, ఎస్ఎల్‌బీసీ, సీతారామ ప్రాజెక్టులతో సమాన ప్రాధాన్యం ఇస్తామని వ్యాఖ్యానించారు. కేసీఆర్ హయాంలో పాలమూరు – రంగారెడ్డి పనులు 90శాతం పూర్తి అయ్యాయన్నది అసత్యమని అన్నారు. బీఆర్ఎస్ నేతలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ధ్వజమెత్తారు. భూసేకరణ లేకుండానే టెండర్లు పిలిచారని విమర్శించారు. ఈరోజు (మంగళవారం) సచివాలయంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రాజెక్టులపై మంత్రి ఉత్తమ్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై మంత్రి దిశానిర్దేశం చేశారు. పాలమూరుకు కేసీఆర్ హయాంలో జరిగిన అన్యాయాన్ని సరిదిద్దుతామని చెప్పుకొచ్చారు. జూరాల ప్రాజెక్టులో పూడిక తొలగించి నిల్వ సామర్థ్యం పెంచుతున్నట్లు తెలిపారు. ఐ=ౠ కింద జూరాల అభివృద్ధికి ప్రతిపాదనలు చేశామని వివరించారు.వర్షాకాలానికి ముందే చెరువుల్లో పూడికతీత పనులు చేపడతామని స్పష్టం చేశారు. పాలమూరు – రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేస్తామని తెలిపారు. 12.30 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.

## తృణమూల్ కాంగ్రెస్ పై పిడుగుపాటు



పశ్చిమ బెంగాల్: ఫాల్తా అసెంబ్లీ నియోజకవర్గం రీ పోలింగ్ లో తృణమూల్ కాంగ్రెస్ కు భారీ షాక్ తగిలింది. ఆ పార్టీ అభ్యర్థి జహంగీర్ తన నామినేషన్‌ను ఉపసంహరించుకున్నారు. ఎల్లుండి.. అంటే మే 21వ తేదీన ఈ రీపోలింగ్ జరగాల్సి ఉంది. సరిగ్గా రెండు రోజుల ముందు జహంగీర్ తన అభ్యర్థిత్వాన్ని వదులుకున్నారు. పోటీ చేయట్లేదని ప్రకటించారు. అనూహ్యంగా చోటుచేసుకున్న ఈ పరిణామంతో తృణమూల్ కాంగ్రెస్ లో ఉలిక్కిపడింది.కిందటి నెల పశ్చిమ బెంగాల్ లో అసెంబ్లీ ఎన్నికలు జరిగిన విషయం తెలిసిందే. ఏప్రిల్ 29న మలి విడతలో ఫాల్తా అసెంబ్లీ నియోజకవర్గంలో ఎన్నికలు జరగాల్సి ఉన్నప్పటికీ.. అక్కడ చోటు చేసుకున్న హింసాత్మక పరిస్థితుల వల్ల మొత్తం పోలింగ్ ను రద్దు చేసింది కేంద్ర ఎన్నికల కమిషన్. ఈవీఎం బటన్లను తారుమారు చేయడం, పోలింగ్ సమయంలో అంతరాయాలు వంటి అనేక కీలక అక్రమాల ఆరోపణల తర్వాత ఈ నిర్ణయం తీసుకుంది.ఈ నెల 21వ తేదీన రీ పోలింగ్ నిర్వహిస్తామని అప్పట్లో ప్రకటించింది. ఆ తర్వాత పశ్చిమ బెంగాల్ లో తృణమూల్ ఓడిపోవడం, బీజేపీ గెలవడం, సువేందు అధికారి ముఖ్యమంత్రి కావడం చకచకా జరిగిపోయాయి. ఫాల్తా నియో జకవర్గం రీపోలింగ్ గడువు సమీపించిన ప్రస్తుత పరిస్థితుల్లో జహంగీర్ తన నామినేషన్ ను ఉపసంహరించుకోవడం ఆ పార్టీకి పిడుగుపాటు.తన అభ్యర్థిత్వాన్ని జహంగీర్ స్పష్టత ఇచ్చారు.

## దేశంలో ఆర్థిక తుఫాను రాబోతోంది.. సామాన్యులకు ఇబ్బంది తప్పదు

# : రాహుల్ గాంధీ హెచ్చరిక



పశ్చిమ బెంగాల్: పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు ప్రపంచం మొత్తాన్ని ప్రభావితం చేస్తున్నాయి. తీవ్ర ఆర్థిక సంక్షోభం దిశగా ప్రపంచం సాగుతోంది. ఈ నేపథ్యంలో అన్ని దేశాలూ పొదుపు చర్యలను పాటిస్తున్నాయి. ప్రధాని నరేంద్ర మోదీ సైతం.. పొదుపు మంత్రం గురించి ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో ఆయన విదేశీ పర్యటనలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు గుప్పించారు. దేశంలో త్వరలోనే ఆర్థిక సంక్షోభం రాబోతోందని, ఇంధన ధరలు పెంపుతో సామాన్యుల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన దుయ్యబట్టారు.దేశ ఆర్థిక పరిస్థితిపై లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు చేశారు. త్వరలో ఆర్థిక తుఫాను రాబోతోందని, ప్రజలందరూ ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొనక తప్పదని బాంబు పేల్చారు. ప్రధాని నరేంద్ర మోదీ నిర్ణయాలు దేశ ఆర్థిక వ్యవస్థను కుప్పకూల్చబోతున్నాయని ఆయన వ్యాఖ్యానించారు. సామాన్యుల ఆర్థిక భారం మోయక తప్పదని.. బిలియనీర్లకు అనుకూలంగా ఆర్థిక వ్యవస్థను మోదీ మార్చేశారని ఆరోపించారు. గత కొద్ది రోజులుగా ఈ విషయమే తాను ప్రజలకు వివరిస్తున్నానని తెలిపారు. ప్రధాని ఆర్థిక విధానాలతోనే దేశానికి ఈ దుస్థితి రాబోతుందని రాహుల్‌గాంధీ ఆరోపణలు చేశారు.ప్రధాని ఐదు దేశాల పర్యటనపై రాహుల్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. పెట్రోల్, డీజిల్ ధరలు పెంపు వల్ల అంబానీ, అదానీలకు ఏమీకాదని, సామాన్యులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటారని అన్నారు. సంక్షోభ సమయంలో విదేశీ ప్రయాణాలు మానుకోవాలని ప్రజలకు చెబుతున్న మోదీ.. తాను మాత్రం ప్రపంచమంతా పర్యటిస్తున్నారని దుయ్యబట్టారు. "ఆయన రాజభవనాల్లో కూర్చుంటారు.. యువత, ప్రజలు ఇబ్బందులు పడతారు.. రాబోయే ఆర్థిక సంక్షోభం అదానీ, అంబానీలను గానీ, ప్రధానమంత్రిని గానీ ప్రభావితం చేయదు... కానీ సామాన్య ప్రజలనే ఇది తీవ్రంగా దెబ్బతీస్తుంది" ఆయన హెచ్చరించారు. మునుపెన్నడూ చూడని సంక్షోభానికి దారితీస్తుందని, కష్టకాలం ముందుందని రాహుల్ గాంధీ హెచ్చరించారు.రాహుల్ గాంధీ తన సొంత నియోజకవర్గం రాయబరేలీలో రెండు రోజుల పర్యటన కోసం మంగళవారం చేరుకున్న రాహుల్.. స్థానిక చురువా హనుమాన్ ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మోదీపై ఆయన విరుచుకుపడ్డారు. అయితే, వచ్చే యూపీ అసెంబ్లీ ఎన్నికల్లో అఖిలేష్ యాదవ్‌తో పొత్తులపై మీడియా ప్రశ్నించగా... పెట్రోల్, డీజిల్ ధరలు పెరుగుదల వంటివి ప్రధాన అంశాలని నొక్కిచెబుతూ, కీలక సమస్యల నుంచి దృష్టి ఆయన అన్నారు.

# అమెరికాలో ఉన్నా అన్నదాతల మీదే ధ్యాస..

## ధాన్యం కొనుగోళ్ల వేగం పెంచాలని మంత్రులకు ఫోన్..



హైదరాబాద్, మే 19 :తాను ఎక్కడ ఉన్నా ప్రజల కష్టాలు, రైతుల ఇబ్బందుల మీదనే తన ధ్యాస ఉంటుందని మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు మరోసారి చాటి చెప్పారు. అమెరికాలో ఉన్నప్పటికీ నియోజకవర్గంలోని రైతులు ధాన్యం అమ్ముకునేందుకు పడుతున్న కష్టాలను మంత్రుల దృష్టికి తీసుకెళ్లారు. మంత్రులు తుమ్మల, పొన్నం ప్రభాకర్‌లకు ఫోన్ చేసి కొనుగోళ్లలో వేగం పెంచాలని హరీశ్ రావు కోరారు.తన కుమారుడు పోస్ట్ గ్రాడ్యుయేషన్ కాన్వొకేషన్ పట్టా అందుకున్న సందర్భంగా ఇటీవల హరీష్ రావు అమెరికా వెళ్లారు. వ్యక్తిగత పర్యటనలో ఉన్న ఆయన.. సిద్దిపేట నియోజకవర్గంతో పాటు ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోలులో ఆలస్యం కారణంగా రైతులు పడుతున్న ఇబ్బందులకు పరిష్కారం చూపేందుకు చొరవ చూపారు. ప్రధానంగా సిద్దిపేట జిల్లాలో సమస్య ఎక్కువగా ఉందని తన దృష్టికి రావడంతో హరీష్ రావు తక్షణమే స్పందించారు.అమెరికాలో ఉన్న అన్నం పెట్టె అన్నదాతలు ఆందోళనలో ఉన్నారని తెలిసి అటు ప్రభుత్వం మంత్రులతో.. ఇటు అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. కోనుగోలు కేంద్రాల వద్ద రైతులు పడుతున్న అవస్థలు.. ఇబ్బందులు వారి దృష్టికి ఆయన తీసుకెళ్లారు. ఒక వైపు వడ్లు.. మరో వైపు పొద్దు తిరుగుడు ధాన్యం కొనకపోడంతో రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద పడిగాపులు కాస్తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం తో రైతు లు రోడ్ల మీదకు వస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.పొన్నం, తుమ్మలకు ఫోన్రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు హరీష్ రావు అమెరికా నుండి ఫోన్ చేశారు. ధాన్యం, పొద్దుతిరుగుడు కొనుగోళ్లను వెంటనే చేపట్టాలని వారిని కోరారు. గత 40 రోజులకు పైగా పొద్దు తిరుగుడు రైతులు కేంద్రాల వద్దనే పడిగాపులు పడుతూ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని హరీశ్ రావు మంత్రుల దృష్టికి తీసుకెళ్లారు. ఇప్పటికైనా కొనుగోలు చేయకుంటే రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆయన తెలిపారు. అదేవిధంగా జొన్నల కొనుగోలు సైతం వెంటనే చేపట్టాలని, కొనుగోళ్ల కోసం రైతులంతా ఎదురుచూస్తున్నారని ఎమ్మెల్యే ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సిద్దిపేట కలెక్టర్ హైమావతితో సైతం మాట్లాడిన హరీష్ రావు ధాన్యం కొనుగోళ్లపై చర్చించారు.


## బండి సంజయ్ రాజీనామా అక్కర్లేదు



హైదరాబాద్, మే 19 :తెలంగాణ రాజకీయాల్లో ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. తాజాగా తెలంగాణ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ నేత అయిన రేవంత్ రెడ్డిని హైదరాబాద్ వచ్చిన మోడీ.. తమ పార్టీలోకి ఆహ్వానించగా.. మరోవైపు కొడుకు బండి భగీరథ్ మైనర్ బాలికపై లైంగిక వేధింపులకు పోక్సో కేసు విషయంలో కేంద్రమంత్రి బండి సంజయ్ పై ప్రత్యర్థి పార్టీలన్నీ దుమ్మెత్తిపోస్తుండగా.. అందులో కాంగ్రెస్ పార్టీ ఎంపీ మల్లు రవి (మీఖ్రీశ్రీబ ఝజఱ) మాత్రం ఆయనకు అండగా నిలిచారు.కొడుకు బండి భగీరథ్ తప్పు చేశాడని పోలీసులు తేల్చినా నైతిక బాధ్య వహిస్తూ కేంద్రమంత్రి పదవికి బండి సంజయ్ రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ నేతలు డిమాండ్లు చేస్తున్న తరుణంలో.. అదే పార్టీ ఎంపీ మల్లు రవి మాత్రం ఈ వాదనతో విభేధించారు. పిల్లలన్నాక తప్పులు చేయడం సహజమని తేల్చేశారు. అంతమాత్రానికే మంత్రి పదవికి రాజీనామా చేయమనడం సరికాదని కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి అభిప్రాయపడ్డారు.కేంద్ర మంత్రి బండి సంజయ్ తన కుమారుడిని దాచిపెట్టకుండా చట్టానికి లొంగిపోయేలా చేసి బాధ్యతాయుతంగా వ్యవహరించారని మల్లు రవి కితాబిచ్చారు. రాజకీయాలకతీతంగా బండి సంజయ్ వైఖరిని సమర్థిస్తూ మల్లు రవి చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారాయి. దీనిపై రాజకీయ వర్గాల్లో పలు చర్చలు జరుగుతున్నాయి.

ట్రంప్, నెతన్యాహులను చంపేస్తే రూ. 558 కోట్ల బహుమతి..

## పార్లమెంట్‌లో బిల్లు తెస్తున్న ఇరాన్



అమెరికా:అగ్రరాజ్యం అమెరికా, ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య యుద్ధం కొనసాగుతున్న విషయం అందరికీ తెలిసిందే. ప్రస్తుతం కాల్పుల విరమణ కొనసాగుతున్నప్పటికీ.. ఇరాన్ తీవ్ర హెచ్చరిక జారీ చేసింది. తమ దేశ సుప్రీం లీడర్ అలీ ఖమేనీ మృతికి ప్రతీకారంగా.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహులను హతమార్చిన వారికి ఏకంగా రూ. 558 కోట్ల (58 మిలియన్ డాలర్లు) భారీ బహుమతిని ఇచ్చేందుకు ఇరాన్ పార్లమెంట్ ఒక చట్టాన్ని సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఆ పూర్తి వివరాలు మీకోసం. అమెరికా, ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య సాగుతున్న యుద్ధం అత్యంత ప్రమాదకర స్థాయికి చేరుకుంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహులను లక్ష్యంగా చేసుకుని ఇరాన్ ప్రభుత్వం ఊహించని నిర్ణయాన్ని తెరపైకి తెచ్చింది. వీరిద్దరినీ హతమార్చిన వారికి ఏకంగా 50 మిలియన్ యూరోలు (58 డాలర్లు లేదా భారత కరెన్సీ ప్రకారం సుమారు రూ.558 కోట్ల రూపాయలు) బహుమతిగా ఇస్తామంటూ ఇరాన్ పార్లమెంట్ ఒక వివాదాస్పద బిల్లును సిద్ధం చేస్తోంది. 'ఇరాన్ వైర్', 'ది టెలిగ్రాఫ్ యూకే' వంటి అంతర్జాతీయ పత్రికల కథనాల ప్రకారం.. ఈ ప్రతిపాదనకు చట్టబద్ధత కల్పించేందుకు ఇరాన్ పార్లమెంట్ త్వరలోనే ఓటింగ్ నిర్వహించనుంది.ఇరాన్ జాతీయ భద్రత, విదేశాంగ విధాన కమిటీ చైర్మన్ ఇబ్రహీం అజీజీ ఈ బిల్లుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. "ఇస్లామిక్ రిపబ్లిక్ సైనిక, భద్రతా దళాల ఎదురుదాడి" అనే పేరుతో ఒక ప్రత్యేక ముసాయిదాను రూపొందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి 28వ తెలిసిందే.

# ఏపీలోని గ్రామాల్లో కొత్త సర్వే.. పవన్ కళ్యాణ్ కీలక నిర్ణయం



ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. ఏపీలోని గ్రామాల్లో సర్వే చేపట్టాలని నిర్ణయించారు. ఈ సర్వే ద్వారా గ్రామాలకు అవసరమైన మౌలిక సదుపాయాలను గుర్తించటంతో పాటుగా.. పల్లెలు ఆర్థికంగా, సామాజికంగా బలోపేతమవుతాయని పవన్ కళ్యాణ్ పేర్కొ న్నారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఉన్నతాధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించిన పవన్ కళ్యాణ్... ఈ మేరకు అధికారులను ఆదేశించారు. అలాగే జియో ట్యాగింగ్‌తో రోడ్ల పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు.ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. గ్రామాల సమగ్రాభివృద్ధి కోసం అత్యంత పారదర్శకంగా క్షేత్ర స్థాయిలో సర్వే నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి గ్రామంలో ప్రస్తుతం ఉన్న సౌకర్యాలు? ఇంకా ఎలాంటి అవసరాలు ఉన్నాయనే వివరాలతోపాటు పంచాయతీ భూములు, పోరంబోకు స్థలాలు, పశువుల మేత మైదానాలు, స్మశానవాటికల పూర్తి వివరాలను నమోదు చేయాలని సూచించారు. ఈ సర్వే నివేదికల ఆధారంగా గ్రామాల్లో భూములకు రక్షణ కల్పించడంతోపాటు ప్రతి గ్రామం స్వయం సమృద్ధి సాధించేలా నూతన ఆదాయ వనరులను సృష్టించవచ్చని పవన్ కళ్యాణ్ సూచించారు. మంగళవారం క్యాంప్ కార్యాలయంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఉన్నతాధికారులతో పవన్ కళ్యాణ్ ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లె పండుగ 1, 2 కార్యక్రమాల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా గ్రామాల్లో జరుగుతున్న ప్రగతిపై చర్చించారు.

ఈ సందర్భంగా మాట్లాడిన పవన్ కళ్యాణ్ పల్లె పండుగ 1, 2 కార్యక్రమాల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాలలో మౌలిక సదుపాయాల కల్పన వేగంగా జరుగుతోందన్నారు. పల్లె పండుగ తొలి విడతలో 4వేల కిలోమీటర్ల రోడ్ల నిర్మాణం పూర్తైందని.. 2వ విడతలో 3,580 కిలోమీటర్ల మేర రోడ్లను నిర్మించినట్లు తెలిపారు. మొదటి విడతలో 22,514 గోకులాలు పూర్తిచేయగా.. రెండవ విడతలో15,303 గోకులాలు నిర్మించినట్లు వెల్లడించారు. పశువుల తాగునీటి అవసరాల కోసం 15,188 నీటి తొట్టెలు నిర్మించినట్లు తెలిపారు. మొదటి విడతలో 21 వేల ఫార్ పాండ్స్ పూర్తి చేస్తే.. రెండవ విడతలో 86 వేలు ఫార్మ్ పాండ్స్ కుంటలను తవ్వించినట్లు వెల్లడించారు.ఒంటరి పోరుపై పవన్ కళ్యాణ్ క్లారిటీగ్రామాల్లో మురుగునీటి సమస్య నివారణ కోసం పల్లె పండుగ 2.0 కింద ఇప్పటి వరకూ 32.30 కిలోమీటర్ల మేర మ్యాజిక్ డ్రెయిన్లు నిర్మించామని.. మ్యాజిక్ డ్రెయిన్స్ విధానాన్ని మరింత ఎక్కువ గ్రామాల్లో ప్రవేశపెట్టాలని పవన్ కళ్యాణ్ సూచించారు. కొండలు, గుట్టలతో కూడిన మారుమూల గిరిజన గ్రామాల్లో కూడా పరిశుభ్రతను పెంచేందుకు ఈ సరికొత్త డ్రైనేజీ వ్యవస్థను అందుబాటులోకి తీసుకురావాలని సూచిం చారు. గ్రామాల్లో నిర్మించే సీసీ రోడ్ల నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని.. నాణ్యత లోపిస్తే సహించేది లేదని పవన్ కళ్యాణ్ హెచ్చరించారు. రోడ్లకు జియో మానిటరింగ్ సిస్టమ్ తెచ్చామన్న పవన్ కళ్యాణ్.. రోడ్ల పర్యవేక్షణ, డూప్లికేషన్‌కు ఉపయోగించాలన్నారు.

# అనాథలైన కుటుంబానికి అండగా నిలిచిన సమ్మి గౌడ్ ఫౌండేషన్ మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం!



అందుబాటులో లేకపోయినా అండగా నిలిచిన సమ్మన్న – వార్డు సభ్యులు ప్రవీణ్, సంపత్ గౌడ్, సునీత. దళిత కుటుంబాలలో ఒక్కడు మా సమ్మన్న – రిపోర్టర్స్ – రవిచంద్ర,విక్రమ్ 75 కిలోల బియ్యం, నెలరోజుల నిత్యావసర సరుకులతో గద్దల ప్రభాకర్ కుటుంబానికి కొండంత అండ**నమస్తే భారత్ :-**కేసముద్రం మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం లోని ఉప్పరపల్లి గ్రామంలో చోటుచేసుకున్న ఓ విషాద ఘటన అదే సమయంలో మానవత్వానికి ప్రతీకగా నిలిచిన ఓ సేవా కార్యక్రమం ప్రస్తుతం గ్రామ ప్రజల హృదయాలను కదిలిస్తోంది. ఈ కాలంలో మనుషుల మధ్య ప్రేమ, ఆప్యాయతలు కనుమరుగైపోతున్నాయనే భావన నెలకొంటున్న వేళ... ఓ నిరుపేద దళిత కుటుంబం కష్టాన్ని తన కుటుంబ బాధగా భావించి ఆదుకోవడానికి ముందుకొచ్చిన సమ్మి గౌడ్ ఫౌండేషన్ మరోసారి తన సేవా తత్వాన్ని చాటుకుంది.ఉప్పరపల్లి గ్రామానికి చెందిన గద్దల ప్రభాకర్ రోజువారి కార్మికుడిగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించేవాడు. అయితే విధి వక్రించి గత వారం రోజుల కిందట వడదెబ్బతో ప్రభాకర్ అకాల మరణం చెందడంతో ఆ కుటుంబం ఒక్కసారిగా దిక్కుతోచని పరిస్థితిలో పడిపోయింది. ఇంటి పెద్దను కోల్పోయిన భార్య గద్దల సునీత ప్రస్తుతం గ్రామపంచాయతీలో సఫాయి పని చేస్తూ ముగ్గురు ఆడ పిల్లల తో కుటుంబాన్ని నెట్టుకొస్తున్నారు. గద్దల శిరీష, గద్దల అనూష లకు వివాహం జరగగా ఇంకా పెళ్లి కాని చిన్న కూతురు గద్దల హరీష భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. ఇప్పటికే పేదరికంతో సతమతమవుతున్న ఆ కుటుంబానికి ప్రభాకర్ మరణం గుండెలవిసే విషాదాన్ని మిగిల్చింది.ఇలాంటి సమయంలో చాలామంది వచ్చి పరామర్శించి వెళ్తారు ఓదార్పు మాటలు చెబుతారు కానీ ఆ తర్వాత ఆ కుటుంబం ఎలా బతుకుతుందో ఆలోచించే వారు చాలా అరుదు. సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత చిలువేరు సమ్మయ్య గౌడ్ మాత్రం పూర్తిగా భిన్నంగా స్పందించారు.చనిపోయిన రోజు జనం ఉంటారు పది రోజుల కార్యక్రమాలు పూర్తయ్యాకే అసలు బాధ మొదలవుతుంది.

ఆకలి, ఆర్థిక ఇబ్బందులు, పి ల్లల భవిష్యత్తు ఆ సమయంలోనే కుటుంబాన్ని వెంటాడతాయి. అలాంటి సమయంలో ఆదుకునే చేతులే నిజమైన బంధుత్వం అనే మానవీయ దృక్పథంతో ఆయన స్పందించిన తీరు ప్రతి ఒ క్కరినీ భావోద్వేగానికి గురిచేసింది.ప్రభాకర్ చనిపోయిన మరుసటి పరామర్శించిన సమ్మిగౌడ్ తాను ప్రస్తుతం గ్రామంలో లేకపోయినా.ఆ కు టుంబం ఆకలితో అలమటించకూడదనే ఆలోచనతో వెంటనే తన ఫౌండేషన్ సభ్యులను రంగం లోకి దించారు. ప్రభాకర్ కుటుంబానికి నెలరో జుల పాటు సరిపడే విధంగా 75 కిలోల నాణ్య మైన బియ్యంతో పాటు పప్పులు, నూనె, కూర గాయలు మరియు ఇతర నిత్యావసర సరుకుల ను పంపించి గ్రామ పెద్దల సమక్షంలో బాధిత కుటుంబానికి అందజేశారు.కేవలం సరుకులు పంపించడం వరకే ఆగిపోకుండ.మీ కుటుంబానికి నేను ఎల్లప్పుడూ అండగా ఉంటాన పిల్లల చదువులకు ఎలాంటి ఇబ్బంది రానివ్వం ధైర్యంగా ఉండండి" అంటూ సమ్మయ్య గౌడ్ ఫోన్ ద్వారా గద్దల సునీతకు, పిల్లలకు ఇచ్చిన భరోసా ఆ కుటుంబానికి కొత్త జీవన ధైర్యాన్ని ఇచ్చింది. ఆ మాటలు విన్న గ్రామస్తులు సైతం కంట తడి పెట్టారు.సామాజిక సేవ అంటే అవసరంలో ఉన్న వారి కన్నీరు తుడవడం, ఆకలితో ఉన్న కుటుంబానికి అన్నం పెట్టడం, అనాథలైన పిల్లలకు భవిష్యత్తుపై నమ్మకం కల్పించడం అనే విషయాన్ని సమ్మయ్య గౌడ్ మరోసారి తన సేవా కార్యక్రమాల ద్వారా నిరూపించారని గ్రామ పెద్దలు కొనియాడుతున్నారు.ప్రస్తుతం సమాజంలో చాలామంది ప్రచారాల కోసం సేవలు చేస్తున్న తరుణంల.ఎలాంటి ఆర్భాటం లేకుండా,గత 18 సంవత్సరాలు గా నిజమైన మానవత్వంతో పనిచేస్తున్న సమ్మి గౌడ్ ఫౌండేషన్" సేవలు ఆదర్శప్రాయమని దళిత సంఘాల నాయకులు, గ్రామ ప్రజలు ప్రశంసిస్తున్నారు. సమ్మయ్య గౌడ్ లాంటి వ్యక్తులు సమాజానికి ఎంతో అవసరం... ఇలాంటి మనుషుల వల్లే ఇంకా మానవత్వం బ్రతికే ఉంది" అంటూ గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు సభ్యులుమంద ప్రవీణ్,తండ సంపత్, పలుస సునీతా వెంకన్న,జర్నలిస్ట్ లు రవి చంద్ర, మంద విక్రమ్,నలుగుర్తి ఉప్పలయ్య, మంద విక్రమ్, పలుస రాకేష్, పోలేపాక ఉప్పలయ్య, మంద శ్రీనివాస్, మంద సాయిబాబు, అన్నపాక వెంకన్న, గద్దల విజేందర్, మంద ప్రవీణ్, పందుల నాగేంద్రబాబు, గద్దల హరీష్, అజిత్ కుమార్, శ్రావణ్, భరత్ తదితరులు పాల్గొని బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పారు.తమ కష్టసమయంలో దేవుడిలా స్పందించి నెలరోజుల సరుకులు పంపించిన చిలువేరు సమ్మయ్య గౌడ్‌కు, సమ్మి గౌడ్ ఫౌండేషన్ సభ్యులకు ప్రభాకర్ భార్య గద్దల సునీత కన్నీటి కళ్లతో కృతజ్ఞతలు తెలియజేశారు.ఉప్పరపల్లి గ్రామంలో చోటుచేసుకున్న ఈ మానవత్వపు ఘటన ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.

సాయం అంటే ఇదే సేవ అంటే ఇదే అంటూ గ్రామ ప్రజలు సమ్మయ్య గౌడ్ సేవా తత్వాన్ని హృదయపూర్వకంగా కొని యాడుతున్నారు.

## కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులుగా తిరుమల గంగాధర్ నియామకం...

# పార్టీ కోసం పని చేసిన వారికి పదవులు...

నియామక పత్రాన్ని అందజేసిన జిల్లా అధ్యక్షులు గాజంగి నందయ్య జువ్వాడి నర్సింగరావు కృష్ణారావులకు కృతజ్ఞతలు తెలియజేసిన తిరుమల గంగాధర్ కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా తిరుమల గంగాధర్ ని నియమించారు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ఏఐసీసీ పీసీసీ ఇచ్చిన ప్రతి పిలుపును విజయవంతం చేస్తూ పార్టీ అభివృద్ధి సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నందుకు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులుగా తిరుమల గంగాధర్‌ను తెలంగాణ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు జువ్వాడి శేఖర్ రావుల ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గాజంగి నందయ్య శనివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియామక పత్రాన్ని అందజేశారు స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావు ప్రియ శిష్యునిగా ఉంటూ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పిలుపు మేరకు పట్టణంలో ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేస్తూ తనదైన శైలిలో ముందుకు సాగుతున్న తిరుమల గంగాధర్‌కు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియామకం పట్ల పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు జువ్వాడి కుటుంబానికి నమ్మిన బంటులా ఉంటూ పార్టీ కష్ట కాలంలో కూడా ప్రజలతో మమేకమై పార్టీని ముందుకు తీసుకెళ్తున్నారు తిరుమల గంగాధర్ కు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నియామకం కావడం అదృష్టంగా భావిస్తున్నట్టు పట్టణ కాంగ్రెస్ పార్టీ నేతలు తెలిపారు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పార్టీలో కష్టపడ్డ వారికే పదవులు దక్కుతాయని గతంలో చాలాసార్లు పత్రిక ముఖంగా తెలియజేశారు దానిని కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియామకం కావడం పట్ల అది నిజమైనట్లు పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు వర్షం వ్యక్తం చేస్తున్నారు పార్టీలో కష్టపడ్డ వారికి తప్పకుండా సముచిత స్థానం లభిస్తుందని తెలపడానికి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ఒక ఉదాహరణగా చెప్పుకోవచ్చు అనంతరం తిరుమల గంగాధర్ మాట్లాడుతూ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా తనపై నమ్మకంతో తనను నియమించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీకి జిల్లా కాంగ్రెస్ పార్టీకి జువ్వాడి బ్రదర్స్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని కాంగ్రెస్ పార్టీ చేపట్టబోయే ప్రతి కార్యక్రమాన్ని పట్టణంలో విజయవంతం చేయడానికి తన వంతు తప్పకుండా కృషి చేస్తానని తెలిపారు.



# పెన్షన్ లబ్ధిదారుల ముఖచిత్ర ధ్రువీకరణ...



కోరుట్ల పట్టణ 13వ వార్డు లో మంగళవారం పెన్షన్ లబ్ధిదారుల కోసం ముఖ చిత్ర ధ్రువీకరణ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ ప్రారంభించారు అనంతరం చైర్పర్సన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మే 16 నుంచి జూన్ 15 వరకు నెల రోజులపాటు కొత్త ముఖచిత్ర ధృవీకరణ విధానాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు ఎండల తీవ్రత ఎక్కువగా ఉండటంతో పాటు కోరుట్ల మున్సిపాలిటీ కార్యాలయానికి వెళ్లేందుకు దూర ప్రయాణం రావాల్సి ఉండడంతో ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వార్డు ప్రజల సౌకర్యార్థం స్థానికంగానే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమం వారం రోజులపాటు కొనసాగుతుందని ఇట్టి కార్యక్రమం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు సాయంత్రం నాలుగు గంటల నుండి 6 గంటల వరకు ధ్రువీకరణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు కావున వార్డు ప్రజలు ఇట్టి సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్‌తో పాటు వార్డ్ ఆఫీసర్ ఆర్ పి పింఛన్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాచైతన్యానికి వేగుచుక్క సుందరయ్య



- కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చయ్య
- అబ్బాయిపాలెం లో సుందరయ్య 41వ వర్ధంతి

**నమస్తే భారత్ :-**మరిపెడ దక్షిణ భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట విప్లవ వీరుడు, గొప్ప పార్లమెంటు నేత కామ్రేడ్ సుందరయ్య జీవితం ప్రజా చైతన్యానికి వేగుచుక్క అని సామాజిక ఉద్యమకారులు, ప్రముఖ జర్నలిస్టు జిన్నా లచ్చయ్య అన్నారు. మరిపెడ మండలంలోని అబ్బాయిపాలెం గ్రామంలో ఆదర్శ కమ్యూనిస్టు యోధుడు పుచ్చలపల్లి సుందరయ్య 41వ వర్ధంతి సిఐటియు– సిపిఎం ఆధ్వర్యంలో మంగళవారం సిపిఎం వార్డు సభ్యురాలు నందిపాటి ఉప్పలమ్మ అధ్యక్షతన జరిగింది, సమావేశానికి కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుందరయ్య అంటే కేవలం ఉద్యమ నాయకుడు మాత్రమే కాదు గొప్ప ఆలోచనపరుడు విశాలాంధ్రలో ప్రజారాజ్యం, వీర తెలంగాణ విప్లవ పోరాటానికి నాంది.పలికిన.నాయకుడున్నారు. తెలంగాణ రైతంగ సాయుధ పోరాటం సుందరయ్య జీవితంలో అత్యంత చారిత్రాత్మక అధ్యయనం మన్నారు. నిజాం నిరంకుశ పాలనకు భూస్వాముల వ్యక్తి చాకిరి వ్యవస్థకు వ్యతిరేకంగా ఉండే వాడికి భూమి వినాదంతో కూలీ రైతులను సమీకరించి ఉద్యమాన్ని నడిపిన నాయకుడు అన్నారు.1946 నుంచి 1951 వరకు సాగించిన పోరాటంలో అజ్ఞాత జీవితాన్ని గడిపిన ఆయన ఆశయాలను మాత్రం విడిచిపెట్టలేదు. రజాకార్ల అరాచకాలకు ఎదురొడ్డి బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచారన్నారు. ఆనాటి ప్రభుత్వం వేలాది మంది కమ్యూనిస్టు కార్యకర్తల పొట్టన పెట్టుకుందని, వారి బలిదానం త్యాగాల ఫలితంగా 10 లక్షల ఎకరాల భూములను పేదలకు పంచారన్నారు. ఆలాటి గొప్ప నాయకున్ని కోల్పోవడం కమ్యూనిస్టు ఉద్యమానికి తీవ్రని నష్టంన్నారు. కానీ ఆయన ఆశయాలు మాత్రం దూరం చేయలేక పోయాయి, డబ్బు కులం మతం కార్పొరేట్ ప్రభావం రాజకీయాలను శాసిస్తున్న ఈ రోజుల్లో సుందరయ్య లాంటి నాయకున్ని ఆదర్శంగా తీసుకొని నేటి యువతరం ముందుకు సాగాలని కోరారు. సమసమాజ స్థాపన నిర్మాణం కోసం కృషి చేయడమే ఆయనకు నిజమైన నివాళి అని అన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కార్యదర్శి కొండ ఉప్పలయ్య, సీనియర్ నాయకులు నందిపాటి వెంకన్న, కామిండ్ల వెంకన్న, జిన్నా మాధవి, సిఐటియు నాయకులు జినక కృష్ణమూర్తి, సైదులు, చుక్క మల్లయ్య, జిన్నా ధనమ్మ, ఉపేంద్ర, గంగా, సావిత్ర, సుభద్ర, తదితరులు పాల్గొన్నారు.

## గుండెపుడి గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సుందరయ్య ఆశయాలు కొనసాగించాలి కా. పుచ్చలపల్లి సుందరయ్య 41వ వర్ధంతి ఘనంగా నిర్వహణ సీపీఎం ఆధ్వర్యలో రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు సిపిఎం పార్టీ గ్రామ కార్యదర్శిబోడపట్ల రాజశేఖర్



**నమస్తే భారత్:-**మరిపెడ మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం గుండెపుడి గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం అమర జీవి, కమ్యూనిస్టు గాంధీ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 41వ వర్ధంతి సందర్భంగా సిపిఎం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నివాళులర్పించారు.అనంతరంసీపీఎం ఆధ్వర్యలో రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు సిపిఎం పార్టీ గ్రామ కార్యదర్శిబోడపట్ల రాజశేఖర్ మాట్లాడుతూ, సుందరయ్య జీవితం, పోరాటాన్ని. వివరించారు.రాజకీయాలుకమ్యూనిస్టు ఉద్యమం సుందరయ్య 1930లో తన 17వ యేట ఉన్నత పాఠశాల రోజుల్లోనే స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్నారు. సైమన్ కమిషన్ వ్యతిరేక ప్రదర్శనలలోను, ఉప్పు సత్యాగ్రహంలోను, సహాయ నిరాకరణోద్యమంలోను పాల్గొని కారాగార శిక్ష అనుభవించారు. ఆయనను నిజామాబాద్, బోర్స్టల్ స్కూలులో ఉంచారు. ఆ సమయంలో ఆయనకు కమ్యూనిస్టులతో పరిచయం ఏర్పడింది.విడుదల అయినాక తన స్వగ్రామంలో వ్యవసాయ కార్మికులను సంఘటితం చేయడానికి కృషి చేశారు. అమీర్ హైదర్ ఖాన్ స్ఫూర్తితో సుందరయ్య భారతీయ కమ్యూనిస్టు పార్టీలో చేరారు. అప్పటికి ఆ పార్టీ నిషేధంలో ఉంది. 19 30 దశకంలో దినకర్ మెహతా, సజ్జద్ జహీర్, ఇ.ఎం.ఎస్.నంబూద్రిపాద్, సోలీ బాట్లివాలా వంటి ప్రముఖ కమ్యూనిస్టు నేతలు కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ జాతీయ కార్యనిర్వాహక వర్గం సభ్యులుగా ఉండేవారు. సుందరయ్య కూడా వీరితో చేరి, క్రమంగా కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ కార్యదర్శి అయ్యారు.అమీర్ హైదర్ ఖాన్ అరెస్టు తరువాత దక్షిణాదిలో కమ్యూనిస్టు ఉద్యమాన్ని నిర్మించే బాధ్యతను పార్టీ కేంద్ర కమిటీ సుందరయ్యకు అప్పగించింది. ఈ సమయంలోనే కేరళకు చెందిన నంబూద్రిపాద్, కృష్ణ పిళ్ళై వంటి నాయకులు కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ నుండి కమ్యూనిస్టు పార్టీలోకి మారారు. సుందరయ్య ఆంధ్ర ప్రాంతంలో కమ్యూనిస్టు శాఖను ప్రారంభించారు. ఇతర రాష్ట్రాలలో కమ్యూనిస్టు శాఖల ప్రారంభానికి కూడా స్ఫూర్తినిచ్చారు.1936లో అఖిల భారత కిసాన్ సభ ప్రారంభించిన వారిలో సుందరయ్య ఒకరు. ఆ సభకు సంయుక్త కార్యదర్శిగా కూడా ఎన్నికయ్యారు. రెండవ ప్రపంచ యుద్ధం సమయంలో బ్రిటీష్ ప్రభుత్వం కమ్యూనిస్టు పార్టీని నిషేధించినపుడు, 1939 నుండి 1942 వరకు, నాలుగేళ్ళు అజ్ఞాతంలో గడిపారు.1943లో కమ్యూనిస్టు పార్టీపై నిషేధం ఎత్తివేశారు. బొంబాయిలో మొదటి పార్టీ కాంగ్రెస్ జరిగింది. తరువాత రెండవ పార్టీ కాంగ్రెస్ కలకత్తాలో జరిగింది. రెండుసార్లు కేంద్ర కమిటీ సభ్యునిగా సుందరయ్య ఎన్నికయ్యారు. కలకత్తా సమావేశంలో పార్టీ సాయుధ పోరాటంను సమర్ధిస్తూ తీర్మానం చేసింది. దీనిని కలకత్తా థీసిస్ అంటారు. తత్ఫలితంగా త్రిపుర, తెలంగాణ, తిరువాన్కూరు ప్రాంతాలలో సాయుధ పోరాటాలు జరిగాయి. వీటిలో అత్యంత ప్రముఖమైనది తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం.భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరీ విముక్తి కోసం సుందరయ్య సాగించిన పోరాటం నేటి తరానికి ఆదర్శం. ఆయన ఎంపీ అయినప్పుడు సైకిల్‌పైనే పార్లమెంటుకు పోయి అందరినీ ఆశ్చర్యపరిచారు. అలాంటి నిరాడంబరత, నిజాయితీ నేటి రాజకీయ నాయకులకు అవసరం అని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ శాఖ కార్యదర్శులు షేక్ షరీఫ్, బయ్య సురేష్, కందుల రమేష్,గంధసిరి మహేష్, మారబోయిన రమేష్,సైకిమెంట్ సాహెబ్ అలీ శ్రీనివాసరెడ్డి, బయ్య నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## తేది:18.05.2026 రోజున మేడారం గుడి సమీపంలో అనారోగ్యం కారణంగా గుర్తు తెలియని యాచకుడి(65ఎతీం) మృతి, శవ పరీక్ష నిమిత్తం ములుగు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ఫ్రీజర్ నందు భద్ర పరిచిన నార్లపూర్ పోలీసులు




**ములుగు జిల్లా (ప్రతినిధి) నమస్తే భారత్** యాచకుడి రక్త బంధువుల గురించి ఎదురు చూస్తున్న పోలీసులు,72 గంటల లోపు వివరాలు తెలుసుకోవాలని లేని యెడల పోస్టు మార్టం నిర్వహించి మృతదేహాన్ని ఖననం చేసేందుకు ఏర్పాట్లు. కావున అట్టి యాచకుడి వివరాలు తెలిసిన యెడల నార్ల పూర్ పోలీసులకు సమాచారం అందించగలరని పోలీసుల విజ్ఞప్తి. వివరాలు తెలుసుకున్న పిదప 8712630132 నెం బర్‌కు సమాచారం అందించగలరు.

## రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజపాలన ప్రగతి ప్రణాళిక మే 22న నిర్వహించే జిల్లాస్థాయి సభలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు




**నమస్తే భారత్ షాద్ నగర్ మే19:**మంగళవారం జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్లు, సంబంధిత జిల్లా అధికారులతో జూమ్ మీటింగ్ ద్వారా సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా మే 22వ తేదీన జిల్లాస్థాయి సభలు సమర్ధవంతంగా నిర్వహించాలనే ప్రభుత్వ సూచనల మేరకు రంగారెడ్డి జిల్లాలో జిల్లాస్థాయి సభను నిర్వహించేందుకు అనువైన వేదికను ఏర్పాటు చేసి ఉదయం 10 గంటలకు జిల్లా స్థాయి సభను ప్రారంభించాలని సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లాస్థాయి సభలో ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని, గౌరవ మంత్రులకు, ఎంపీలు, ఎమ్మెల్సీలకు, ఎమ్మెల్యేలకు ముందస్తు సమాచారం అందించాలని తెలిపారు. జిల్లాస్థాయి సభను రాష్ట్ర గీతంతో ప్రారంభించాలని, గౌరవ ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించాలని, ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు చదివి వినిపించాలని సూచించారు. ప్రస్తుతం అమలులో ఉన్న సంక్షేమ అభివృద్ధి పథకాల పై చర్చించాలని, జిల్లాస్థాయి సభలో ఆర్డీఓలు, తహశీల్దార్, ఎంపిడిఓ, వార్డు సభ్యులు, సంబంధిత శాఖల అధికారులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, యువత, రైతులు, మహిళా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు ఉండేలా చూడాలని సూచించారు. మహిళలు వృద్ధులు కూర్చునేందుకు ప్రత్యేకమైన ఏర్పాట్లు చేయాలని, ప్రదర్శన కోసం స్క్రీన్ మరియు ప్రొజెక్టర్ ఏర్పాటు చేయాలని, వేసవి కాలం అయినందున త్రాగునీరు, నీడ కోసం ఏర్పాట్లు చేయాలని, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి సభ బ్యానర్ ప్రదర్శించాలని సూచించారు. అధికారులు అందరూ సమన్వయంతో పని చేసి జిల్లాస్థాయి సభలను విజయవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ జూమ్ మీటింగ్‌లో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)చంద్రా రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) కిరణ్మయి, డీఆర్ఓ శారద, జిల్లా పరిషత్ సీఈఓ కృష్ణ రెడ్డి, సిపిఓ సౌమ్య, డిపిఓ సురేశ్ మోహన్, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.జిల్లా పౌర సంబంధాల అధికారి రంగారెడ్డి జిల్లా .

# బ్రిక్స్ సమావేశానికి భారత్‌కు రానున్న పుతిన్



**న్యూఢిల్లీ, మే 19:**

ఈ ఏడాది సెప్టెంబర్ 12, 13 తేదీల్లో ఢిల్లీలో జరగబోయే బ్రిక్స్ సమావేశానికి రష్యా అధ్యక్షుడు పుతిన్ హాజరు కానున్నారు. రష్యా దౌత్య కార్యాలయం ఈ విషయాన్ని ప్రకటించింది.

పుతిన్ పాల్గొనే విషయాన్ని క్రెమ్లిన్ సహాయకుడు యూరీ ఉషాకోవ్ నిర్ధారిస్తూ ప్రపం చం లో ఉద్రిక్తతలు నెలకొని ఉన్న క్రమంలో ఇది కీ లక దౌత్య కలయికగా పేర్కొన్నారు.

దీని కారణంగా బ్రిక్స్ దేశాల మధ్య సహకారం మరింత విస్తరిస్తుందన్నారు ప్రపంచంలో అభివృద్ధి చెందుతున్న ఐదు దేశాల (బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, సౌత్ ఆఫ్రికా) సమూహాన్నే బ్రిక్స్‌గా వ్యవహరిస్తారు.

బుధవారం,
మే 20, 2026
నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY



# కష్టపడి పని చేసిన కార్యకర్తలకు బీఆర్ఎస్‌లో గుర్తింపు : మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి




వనపర్తి : బీఆర్ఎస్ సభ్యత్వ నమోదుతో సంస్థాగత నిర్మాణం పటిష్టం చేపట్టాలి నాయకులు, కార్యకర్తలు పార్టీకి అంకితమై సభ్యత్వ నమోదు చేయాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. సభ్యత్వ నమోదు సన్నాహక సమావేశం వనపర్తి జిల్లా మాజీ అధ్యక్షుడు గట్టు యాదవ్ అధ్యక్షతన జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో మన వనపర్తిలో 70వేల 500 సభ్యత్వం జరిగింది. సాకులు చెప్పి సభ్యత్వ నమోదులో అలసత్వం వహిస్తే సహించేది లేదన్నారు. పార్టీ పట్ల విధేయత, చిత్తశుద్ధి, అంకితభావం ఉన్న కార్యకర్తలకు పార్టీ పదవులలో సముచిత స్థానం కల్పిస్తామని స్పష్టం చేశారు.ప్రజా సమస్యల పట్ల స్పందించే నాయకులు నిత్యం ప్రజలలో ఉండే నాయకులే పార్టీ పదవులు వస్తాయని పేర్కొన్నారు. దుష్ప్రచారం వల్ల గత ఎన్నికలలో ఓడిపోయాం. కార్యకర్తల శిక్షణనే పార్టీకి శ్రీరామరక్ష.తెలంగాణ సోయి లేనివాళ్లు నీటి పాలకులుగా ఉండడం దురదృష్టకరమన్నారు. హామీలు విస్మరించిన నాయకులను గల్లా పట్టి నిలదీయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి మెట్టు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

# కోకాపేటలో 63 అంతస్తులతో 'స్కైవెన్'.. సౌత్ ఇండియాలోనే అత్యంత ఎత్తైన నివాస భవనం, ఫ్లాట్లు కావాలంటే కోట్లు పెట్టాల్సిందే..

హైదరాబాద్ :ప్రముఖ నిర్మాణ సంస్థలు ఈ-ఇన్ఫ్రా, పింగ్లే వెంచర్స్ అండ్ రియాల్టీ సంయుక్తంగా హైదరాబాద్‌లోని కోకాపేటలో ది స్కైవెన్ రెసిడెన్సెస్ పేరుతో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన హైరైజ్ ప్రాజెక్ట్‌ను ప్రారంభించాయి. 63 అంతస్తులతో సుమారు 755 అడుగుల ఎత్తుతో నిర్మితమవుతున్న ఈ టవర్.. దక్షిణ భారతదేశంలోనే అత్యంత ఎత్తైన నివాస కట్టడాలలో ఒకటిగా నిలవనుంది. దాదాపు రూ.700 కోట్ల ప్రాజెక్ట్ విలువతో నిర్మిస్తున్న ఈ అల్ట్రా లగ్జరీ నివాసాలు 2029 జూలై నాటికి పూర్తి కానున్నాయి.హైదరాబాద్ ప్రపంచ నగరాలతో పోటీ పడుతోంది. ఆకాశాన్ని తాకే ఎన్నో ఎత్తైన భవనాలు ఇప్పటికే నగరంలో నిర్మించగా..



నగర రియల్ ఎస్టేట్ మార్కెట్ ప్రపంచ స్థాయి ప్రమాణాల వైపు దూసుకుపోతోంది. నగరంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఐటీ, ఫైనాన్షియల్ హబ్ కోకాపేటలో సరికొత్త రియల్ ఎస్టేట్ అద్భుతానికి పునాది పడింది. ప్రముఖ మౌలిక సదుపాయాల మరియు రియాల్టీ సంస్థలు ఈ-ఇన్ఫ్రా, పింగ్లే వెంచర్స్ అండ్ రియాల్టీ భాగస్వామ్యంతో ది స్కైవెన్ రెసిడెన్సెస్ అనే ప్రీమియం అల్ట్రా-లగ్జరీ హైరైజ్ రెసిడెన్షియల్ ప్రాజెక్ట్‌ను మార్కెట్లోకి ప్రవేశపెట్టాయి. సుమారు 755 అడుగుల ఎత్తుతో.. 63 అంతస్తుల ఆకాశహర్మ్యంగా రూపుదిద్దుకోబోతున్న ఈ ఐకానిక్ టవర్ దక్షిణ భారతదేశంలోనే అత్యంత ఎత్తైన నివాస భవనాలలో ఒకటిగా సరికొత్త రికార్డు సృష్టించబోతోంది. ఈ ప్రాజెక్ట్ మొత్తం విలువ సుమారు రూ.700 కోట్లుగా అంచనా వేయగా.. నిర్మాణ పనులన్నింటినీ 2029 జూలై నాటికి పూర్తి చేసి కొనుగోలుదారులకు అందుబాటులోకి తీసుకురావాలని సంస్థలు లక్ష్యంగా పెట్టుకున్నాయి.ఈ మెగా ప్రాజెక్ట్‌లో కేవలం 210 అల్ట్రా-లగ్జరీ నివాసాలను మాత్రమే నిర్మిస్తున్నారు. ఇందులో అంతర్జాతీయ స్థాయి సౌకర్యాలతో కూడిన స్కై విల్లాలు, పెంట్‌హౌస్‌లు ఉండనున్నాయి. 4 దీఎఖ కాన్ఫిగరేషన్‌తో రూపొందుతున్న ఈ ఇళ్ల విస్తీర్ణం 5662 చదరపు అడుగుల నుంచి గరిష్ఠంగా 6,278 చదరపు అడుగుల వరకు ఉంటుంది. ఇక్కడి ప్రతి లగ్జరీ యూనిట్ ప్రారంభ ధర సుమారు రూ.6.5 కోట్లుగా నిర్ణయించారు. నివాసితుల గోప్యత, వ్యక్తిగత స్వేచ్ఛకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ ప్రతి అంతస్తుకు కేవలం నాలుగు ఫ్లాట్లను మాత్రమే కేటాయించారు. ఈ బిల్డింగ్‌లో 9 హై-స్పీడ్ ఎలివేటర్లను ఇందులో అమర్చుతున్నారు. ప్రతి ఫ్లాట్ నుంచి హైదరాబాద్ నగర అందాలు కనిపించేలా ఆకర్షణ.

# తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం.. 25 వేల ఎకరాల అసైన్డ్ భూముల స్వాధీనానికి రెడీ

హైదరాబాద్ :రాష్ట్రంలో అసైన్డ్ భూములను స్వాధీనం చేసుకోవాలని రేవంత్ రెడ్డి సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. సాగులో లేని సుమారు 25 వేల ఎకరాలను తిరిగి స్వాధీనం చేసుకు నేందుకు చర్యలు చేపడుతోంది. రాష్ట్ర ప్రజలు, పారిశ్రామిక అవసరాల కోసం ఈ అసైన్డ్ భూములను సేకరించనున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. ఇక దశల వారీగా ఈ అసైన్డ్ భూముల సేకరణ ప్రక్రియ చేపట్టనుండగా.. ఇప్పటికే చర్యలు చేపట్టారు.తెలంగాణ పారి శామిక, ప్రజా అవసరాల కోసం రాష్ట్రంలో సాగులో లేని సుమారు 25 వేల ఎకరాల అసైన్డ్ భూములను తిరిగి స్వాధీనం చేసుకునేందుకు రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధం అవుతోంది. మరీ ముఖ్యంగా రంగారెడ్డి జిల్లాలో ఉన్న ఈ అసైన్డ్ భూములను విడతల వారీగా స్వాధీనం చేసుకోనున్నట్లు సంబంధిత అధికారులు వెల్లడించారు. ఇప్పటికే సుమారు 5 వేల ఎకరాల అసైన్డ్ భూములను స్వాధీనం చేసుకునే ప్రక్రియను మొదలుపెట్టగా.. అందులో దాదాపు 3 వేల ఎకరాలను పారిశ్రామిక అభివృద్ధి కోసం తెలంగాణ స్టేట్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (టీజీఐఐసీ)కి అప్పగిం చారు .టీజీఐ ఐసీతో పాటు.. హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మె ంట్ అథారిటీ (హెచ్ఎండీఏ), రైల్వే శాఖ సహా పలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలకు మౌలిక వసతుల కోసం, ఇతర ప్రజా అవసరాల కోసం భూములు కేటాయించాలని రెవెన్యూ శాఖను ఆయా సంస్థలు కోరినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. హైదరాబాద్ చుట్టు పక్కల పారిశ్రామిక పార్కులను ఏర్పాటు చేసేందుకు టీజీఐఐసీ సంస్థ ఒక్కటే దాదాపు 10 వేల ఎకరాల భూమి కావాలని కోరుతున్నట్లు తెలుస్తోంది. ఎంకేపల్లిలో సుమారు 100 ఎకరాలను గోశాల కోసం కేటాయించగా.. పెద్దమంగళారం ప్రాంతంలో దాదాపు 300 ఎకరాలు.. సీతారాంపురం, దామరపల్లి, పెద్దవీడు ప్రాంతాల్లో




మరో 500 ఎకరాలను ఇప్పటికే స్వాధీనం చేసుకున్న అధికారులు టీజీఐఐసీకి అప్పగించారు.రంగారెడ్డి జిల్లా అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం.. భూమిలేని రైతులకు సుమారు 1.40 లక్షల ఎకరాల అసైన్డ్ భూ మ ులను కొన్ని దశాబ్దాల క్రితమే కేటాయి ంచారు. అయితే.. హైదరాబాద్ సమీప ప్రాంతాలు, పట్టణ పరిసరాల్లో ఉన్న దాదాపు 25 వేల ఎకరాల ఈ అసైన్డ్ భూములు .. వ్యవసాయ అవసరాలకు ఉపయోగించకుండా ప్రస్తుతం ఖాళీగా ఉన్నట్లు గుర్తించిన అధికారులు.. వాటిని తిరిగి తీసుకునే ప్రయత్నాలు చేస్తున్నారు.భూమి లేని పేద రైతులు వ్యవసాయం చేసుకునేందుకు.. అసైన్డ్ భూములను కేవలం సాగు కోసం మాత్రమే కేటాయించారు. అయితే.. కొందరు అసైన్డ్ పట్టాలు కలిగి ఉన్న వారు.. ఈ భూములను అక్రమంగా రియల్ ఎస్టేట్ వ్యాపారులు, బిల్డర్లకు విక్రయిస్తున్నట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చింది. అయితే అసైన్డ్ భూములను అమ్మడం, బదిలీ చేయడం చట్టపరంగా నిషేధం ఉంది. లబ్ధిదారుడు మరణిస్తే.. ఆ తర్వాతే అతని వారసులకు ఈ అసైన్డ్ భూములు బదిలీ అవుతాయి. తెలంగాణ అసైన్డ్ ల్యాండ్స్ (ప్రొహిబిషన్ ఆఫ్ ట్రాన్స్‌ఫర్స్) చట్టం-1977 ప్రకారం.. రూల్స్ అతిక్రమిస్తే.. ఆ భూమిని తిరిగి స్వాధీనం చేసుకునే అధికారం ప్రభుత్వానికి ఉంటుంది. ఇప్పటివరకు సుమారు 3 వేల ఎకరాల అసైన్డ్ భూములు ప్రైవేట్ వ్యక్తులకు విక్రయించినట్లు తెలుస్తోందని సీనియర్ రెవెన్యూ అధికారి ఒకరు తెలిపారు.అసైన్డ్ భూములకు సంబంధించి.. అక్రమ లావాదేవీలు అధికారులు తెలిపారు.

# సీఎం రేవంత్ రెడ్డి నకిలీ రైతుబిడ్డ : గండ్ర వెంకటరమణారెడ్డి

హైదరాబాద్ : రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యం అమ్ముకోలేక ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ముందుస్తు ప్రణాళిక లేకపోవడమే దీనికి కారణమని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆరోపించారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడారు. గన్నీ బ్యాగుల ఏర్పాటు చెయ్యడంలో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. 75 సార్లు ఢిల్లీ వెళ్ళేం దుకు రేవంత్ రెడ్డికి సమయం ఉందిగాని రైతుల సమస్యల గురించి పట్టించుకునేందుకు రేవంత్ రెడ్డికి సమయం లేదని మండి పడ్డారు.తెలంగాణ సమాచారంరైతు బిడ్డను అని పోజులు కొట్టే రేవంత్ రెడ్డి, నకిలీ రైతు బిడ్డ అని ఎద్దేవా చేశారు. వందల కిలోలు ధ్యాన్యానికి7 కిలోలకు పైగా తరుగు తీస్తున్నారు. మక్కలు పండించిన రైతుల పరిస్థితి



దారుణంగా ఉంది. భూపాలపల్లి నియోజ కవర్గంలో మక్కలు కొనే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రం మొత్తం ఇలాగే ఉందని మండిపడ్డారు. కేసీఆర్ రైతు బంధావుడు, రైతుల కోసం అనేక కార్యక్రమాలు చేపట్టారన్నారు.కరోనా లాంటి విపత్కరమైన పరిస్థితి వచ్చినప్పుడే కేసీఆర్ ధ్యానం కొనుగోలు చేశాడని గుర్తు చేశారు. ఎద్దు ఏడ్చిన వ్యవసాయం, రైతు ఏడ్చిన వ్యవసాయం మంచిది కాదని హితవు పలికారు.

# మార్చురీలో ఫ్రీజర్లు లేవని మృతదేహాలను ఆరుబయటే వదిలేసిన అధికారులు



హైదరాబాద్ : బీఆర్ఎస్ హయాంలో ఓ వెలుగు వెలిగిన ప్రభుత్వ దవాఖానలు నేడు కనీస వసతులు లేకపోవడంతో రోగులు ఇబ్బంది పడుతున్నారు. జనం సర్కార్ దవాఖానకు రావాలంటేనే జంకుతున్నారు. తాజాగా గద్వాలలోని గవర్నమెంట్ హాస్పిటల్‌లో సదుపాయాలు లేక రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మార్చురీలో ఫ్రీజర్లు పనిచేయకపోవడంతో అధికారులు మృతదేహాలను ఆరుబయటే వదిలేశారు.గద్వాల జిల్లా కేంద్రంలోని పిల్లిగుండ్ల కాలనీలో గుర్తుతెలియని వ్యక్తి(48) మృతదేహాన్ని గుర్తించి స్థానికులు పోలీసులకు సమాచారమిచ్చారు. దీంతో రాత్రి 8:40 గంటలకు పోలీసులు మృతదేహాన్ని జిల్లా దవాఖానకు తరలించగా, మార్చురీలో ఫ్రీజర్ పనిచేయడంలేదని, అధికారుల అనుమతి ఉంటేనే మార్చురీలోకి మృతదేహాన్ని తీసుకెళ్తామని దవాఖాన సిబ్బంది చెప్పారు. చేసేదేమీ లేక దాదాపు రెండు గంటల పాటు వేచి చూసి మృతదేహాన్ని పోలీసులు మార్చురీ బయటే వదిలేసి వెళ్లారు.అయితే మార్చురీలో గత కొద్ది రోజులుగా ఫ్రీజర్లు పనిచేయడంలేదని, బయట మార్కెట్ నుండి ఫ్రీజర్ తెప్పించి మృతదేహాని భద్రపరుస్తున్నామని హాస్పిటల్ సూపరింటెండెంట్ ఝాన్సీలక్ష్మి తెలిపారు. ప్రభుత్వ దవాకానలో కనీసం మృతదేహాలను భద్రపరిచే ఫ్రీజర్ కూడా పనిచేయకపోవడంపై స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

# రేషన్ కార్డు కోసం వచ్చి ప్రభుత్వ ఉద్యోగి హనీట్రాప్.. ఓయో రూమ్ స్లిప్పులతో బ్లాక్‌మెయిల్, ఈ లేడీ నిజంగా కిలాడీ

హైదరాబాద్ :హైదరాబాద్ పంజాగుట్ట పరిధిలో ఒక ప్రభుత్వ ఉద్యోగిని వలలో వేసుకుని హనీట్రాప్ ద్వారా సుమారు రూ.6 లక్షలు వసూలు చేసిన కిలాడీ లేడీని పోలీ సులు అరెస్ట్ చేశారు. రేషన్ కార్డు కోసం ఖైరతాబాద్ సివిల్ సప్లై ఆఫీసుకు వెళ్లిన సదరు మహిళ.. అక్కడ పనిచేసే ఎల్డీసీ ఉద్యోగితో పరిచయం పెంచుకుంది. ఆ తర్వాత ఓయో రూమ్ రసీదులు, ఫోటోలతో బ్లాక్‌మెయిలింగ్‌కు దిగింది. బాధితుడి తల్లి ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పంజాగుట్ట పోలీసులు నిందితురాలిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.హైదరాబాద్ పం జాగుట్ట పరిధిలో రేషన్ కార్డు కోసం వచ్చిన ఒక మహిళ.. ప్రభుత్వ కార్యాలయంలో పనిచేసే ఉద్యోగిని హనీట్రాప్ వేసి లక్షలాది రూపాయలు వసూలు చేసింది. ఖైరతాబాద్



సివిల్ సప్లయ్ ఆఫీసు వేదికగా సాగిన ఈ బ్లాక్‌మెయిలింగ్ వ్యవహారం బాధితుడి తల్లి ఫిర్యాదుతో వెలుగులోకి వచ్చింది. పంజాగుట్ట పోలీస్ ఇన్‌స్పెక్టర్ వెల్లడించిన వివరాల ప్రకారం.. రహమత్ నగర్ ప్రాంతానికి చెందిన మహిళ (40) తన భర్తతో విడాకులు తీసుకుని ఒంటరిగా ఉంటోంది. ఈ క్రమంలోనే 2022 జూన్ నెలలో కొత్త రేషన్ కార్డు కోసం ఆమె ఖైరతాబాద్‌లోని సివిల్ సప్లయ్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకుంది. కార్డు మంజూరు ప్రక్రియ కోసం తరచూ ఆఫీసు చుట్టూ తిరుగుతున్న క్రమంలో అక్కడ లోయర్ డివిజన్ క్లర్క్‌గా విధులు నిర్వహిస్తున్న ఓ ప్రభుత్వ ఉద్యోగితో ఆమెకు పరిచయం ఏర్పడింది.ఈ పరిచయం కాస్తా అక్రమ సంబంధానికి దారి తీసింది. వీరిద్దరి వ్యవహారం కాస్తా ముదరడంతో తరచూ ఓయో రూమ్‌లకు వెళ్లడం, అలాగే సదరు ప్రభుత్వ ఉద్యోగి ఆమె నివాసానికి రావడం వంటివి సాగాయి. అయితే ఇదంతా తనను లూటీ చేయడానికి మహిళ పన్నిన వ్యూహంలో భాగమేనని బాధితుడు ఊహించలేకపోయాడు. పెళ్లి చేసుకుంటానని నమ్మించి ఆమె సదరు ఉద్యోగి నుంచి విడతల వారీగా డబ్బులు డిమాండ్ చేయటం ప్రారంభించింది. మొదట్లో చిన్న మొత్తంలో రూ.5 వేలతో మొదలైన డిమాండ్లు.. ఆ తర్వాత లక్షల్లోకి చేరాయి. ఒకానొక దశలో బాధితుడిపై మధురానగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు కూడా చేసింది. తమ ఇద్దరి వ్యక్తిగత ఫోటోలను, వారు కలిసి వెళ్లిన ఓయో రూమ్ రసీదులను పోలీసులకు, ఉన్నతాధికారులకు చూపిస్తానంటూ ఆమె నిరంతరం బ్లాక్ మెయిలింగ్‌కు పాల్పడింది. అవమాన భారంతో సదరు ఉద్యోగి ఆమె అడిగినప్పుడల్లా డబ్బులు ఇచ్చుకుంటూ రాగా.. ఇప్పటి వరకు దాదాపు రూ.6 లక్షల వరకు కిలాడీ లేడి స్వాహా చేసింది.
ఇటీవల కాలంలో ప్రవర్తనలో మార్పు రావడం, ఆఫీస్ విషయాల్లో తీవ్ర ఆందోళన చెందడం, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొం టుండటాన్ని అతని తల్లి గమనించారు.

# నిరుద్యోగులకు తెలంగాణ సర్కార్ సూపర్ న్యూస్.. ప్రభుత్వ ఉద్యోగాలకు ఏజ్ లిమిట్ పెంపు

హైదరాబాద్ :తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు తీపి కబురు అందించింది. వివిధ ప్రభుత్వ శాఖల్లో నేరుగా భర్తీ చేసే ఉద్యోగాల గరిష్ఠ వయోపరిమితిని మరో 10 సంవత్సరాల పాటు పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది. దీనివల్ల ప్రస్తుతమున్న గరిష్ఠ వయోపరిమితి 34 ఏళ్ల నుంచి 44 ఏళ్లకు పెరిగింది. ఈ సడలింపు రాబోయే నోటిఫికేషన్లకు ఏడాది పాటు వర్తిస్తుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. అయితే పోలీసు, ఎక్సైజ్ వంటి యూనిఫాం సర్వీసులకు ఈ వయోపరిమితి పెంపు వర్తించదని ఉత్తర్వుల్లో పేర్కొంది.ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న లక్షలాది మంది నిరుద్యోగ యువతకు తెలంగాణ ప్రభుత్వం భారీ శుభవార్త అందించింది. వివిధ రిక్రూట్‌మెంట్ బోర్డుల ద్వారా భర్తీ చేయబోయే డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ఉద్యోగాలకు సంబంధించిన గరిష్ఠ వయోప రిమితిని ప్రభుత్వం మరో 10 సంవత్సరాల పాటు పెంచుతూ అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రత్యేక ప్ర ధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు జీవో విడు దల చేశారు. ఈ తాజా నిర్ణయంతో రాష్ట్రంలో సాధారణ ఉద్యోగాల దరఖాస్తుకు ఇప్పటివరకు ఉన్న గరిష్ఠ వయోపరిమితి 34 ఏళ్ల నుంచి 44 ఏళ్లకు పెరిగింది. మరింత మంది నిరుద్యోగ యువతకు పోటీ పడే అవకాశం కల్పించాలనే ఉద్దేశంతోనే ఈ వయోపరిమితిని సడలించినట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది.అయితే, శారీరక సామర్థ్యం, ప్రత్యేక రక్షణ నిబంధనలు ఉండే పోలీసు, ఎక్సైజ్, ఫైర్, జైళ్లు, అటవీ శాఖల వంటి యూనిఫాం సర్వీసులకు ఈ



వయోపరిమితి పెంపు వర్తించదని జీవోలో స్పష్టంగా పేర్కొ న్నారు. ఈ వయోపరిమితి సడలింపు కోసం కొన్నాళ్లుగా నిరుద్యోగుల నిరసనలు దిగారు. గతంలో ప్రభుత్వం ఫిబ్రవరి 8, 2024న జీవో నంబర్ 30ని జారీ చేస్తూ అప్పట్లో ఉన్న వయో పరిమితిని మరో రెండేళ్లు పొడిగించి గరిష్ఠ వయోపరిమితిని 46 ఏళ్లకు చేర్చింది. కానీ, ఆ జీవో గడువు ఫిబ్రవరి 2026తో ముగిసిపోవడంతో రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగాల ప్రాథమిక గరిష్ఠ వయోపరిమితి తిరిగి యథావిధిగా 34 ఏళ్లకు పడిపోయింది.ఈ క్రమంలోనే వయోపరిమితిని పెంచాలంటూ రాష్ట్రంలోని లక్షలాది మంది నిరుద్యోగుల నుంచి ప్రభుత్వానికి పెద్ద ఎత్తున వినతులు వచ్చాయి. దీనిపై ప్రతిపక్షాలు కూడా ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీశాయి. ఇటీవల పొల్యూషన్ కంట్రోల్ బోర్డులో 20 అసిస్టెంట్ సైంటిస్ట్ పోస్టుల భర్తీకి పబ్లిక్ సర్వీస్ కమిషన్ జారీ చేసిన నోటిఫికేషన్‌లో వయోపరిమితిని 18-34 ఏళ్లుగా పేర్కొనడంపై నిరుద్యోగులు, ప్రతిపక్ష నేతలు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆ నోటిఫికేషన్‌ను వెంటనే రద్దు చేయాలని, లేనిపక్షంలో నిరుద్యోగులతో కలిసి భారీ ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.ఎన్నికల మేనిఫెస్టోలో రెండు ఆరోపించారు.

# గద్వాల ప్రభుత్వాస్పత్రిలో దయనీయ పరిస్థితులు.. ఫ్రీజర్లు పనిచేయకపోవడంతో మార్చురీ బయటే




గద్వాల జిల్లా: ప్రభుత్వాస్పత్రిలో దయనీయ పరిస్థితులు వెలుగులోకి వచ్చాయి. మార్చురీలో ఫ్రీజర్లు పనిచేయకపోవడంతో మృతదేహాన్ని ఆరుబయటే వదిలేయాల్సిన దుస్థితి ఏర్పడింది. ఈ ఘటన వైరల్ కావడంతో ప్రభుత్వ తీరుపై స్థానికులు మండిపడుతున్నారు.గద్వాల జిల్లా కేంద్రంలోని పిల్లిగుండ్ల కాలనీలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో ఘటనాస్థలిని పరిశీలించిన పోలీసులు మృతదేహాన్ని రాత్రి 8.40 గంటలకు జిల్లా ఆస్పత్రికి తరలించారు. అయితే ఆస్పత్రి మార్చురీలో ఫ్రీజర్లు పనిచేయకపోవడంతో మృతదేహాన్ని లోపల ఉంచేందుకు సిబ్బంది నిరాకరించారు. అధికారుల అనుమతి ఉంటేనే మార్చురీలోకి మృతదేహాన్ని తీసుకెళ్తామని చెప్పారు. దీంతో చేసేదేమీ లేక దాదాపు రెండు గంటల పాటు వేచి చూసిన పోలీసులు.. ఆ తర్వాత మృతదేహాన్ని మార్చురీ బయటే వదిలేసి వెళ్లారు.
ఆస్పత్రి బయట మృతదేహం ఉన్న ఘటన వైరల్ కావడంతో స్థానికులు మండిపడుతున్నారు. ప్రభుత్వ ఆస్పత్రిలో కనీసం మృతదేహాలను భద్రపరిచే ఫ్రీజర్లు కూడా పనిచయకపోవడంపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. కాగా, ఈ ఘటనపై ఆస్పత్రి సూపరింటెండెంట్ ఝాన్సీ లక్ష్మీ స్పందించారు. గత కొద్దిరోజులగా ఫ్రీజర్లు పనిచేయడం లేదని, బయట మార్కెట్ నుంచి ఫ్రీజర్లను తెప్పించి మృతదేహాలను భద్రపరుస్తున్నామని వెల్లడించారు.

# పెద్దపల్లి జిల్లాలో విషాదం..వ్యవసాయ బావి దరి కూలి ఇద్దరు మృతి, మరొకరికి తీవ్ర గాయాలు


పాలకుర్తి: పెద్దపల్లి జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. పాలకుర్తి మండలం జయ్యారం గ్రామానికి చెందిన మామిడాల రాజయ్యకు చెందిన వ్యవసాయ బావిలో సిమెంట్ గాజులు వేస్తూండగా బావి దరి కూలి ఇద్దరు కూలీలు మృతి చెందగా, మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. పెద్దపల్లి కి చెందిన రేషావేణి రాజయ్య, జయ్యారం గ్రామానికి చెందిన మామిడాల రాజయ్యకు చెందిన బావి గాజులు పోసేందుకు కాంట్రాక్టు తీసుకుని పని చేస్తున్నారు. మంగళవారం ఉదయం కాంట్రాక్టర్ రేషవేణి రాజయ్య, జూలపల్లి మండలం వడ్కాపూర్ కు చెందిన కూలీ భీమోజు అంజయ్య, మరోకులీ సాగర్ లు బావిలో సిమెంట్ గాజులు పొసే పనిలో ఉన్నారు.ఒక్కసారిగా గాజులకు




సపోర్టుగా పోసిన మట్టి దరి బావిలో కూలింది. దీంతో రేషనవేణి రాజయ్య, భీమోజు అంజయ్య అక్కడికక్కడే మృతి చెందారు. సాగర్ కు తీవ్ర గాయలు కాగా పెద్దపల్లికి తరలించారు. పోలీసులు సంఘటస్థలానికి చేరుకొని మృతదేహాన్ని వెలికితీసేందుకు బావిలో మోటర్లతో నీటిని ఎత్తి పోస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఏసీబీ వలకు జలమడలి అవినీతి తిమిగల.. కుపలుగా నోట కటలు, బగార.. రూ.100 కోటకు పైగానే..

హైదరాబాద్ :ఏసీబీ వలకు మరో భారీ అవినీతి తిమిగల చికిది. ఆదాయానికి మిచిన ఆసులు కలిగి ఉనారనే సమాచారతో హైదరాబాద్ జలమడలి జనరల్ మేనేజర్ కుమార్ నివాసాలు, ఆఫీ సులపై ఏసీబీ అధికారులు ఇవాళ తెల వారుజాము నుచి మెరుపు దాడులు నిర హిచారు. ఈ సోదాలో ఇపటివరకు సుమారు రూ.100 కోట విలువైన అకమాసులతో పాటు భారీగా నగదు, బగారాని అధికారులు గురి చారు.తెలగాణ పభుత కారాలయాలో వేళూనుకుపోయిన అవినీతిని అతమొదిచటమే లక్షగా అకమారుల



గుడెలో ఏసీబీ నిరతర వణుకు పుటిసోది. గతకొని రోజులుగా అవినీతి అధికారులపై ఉకుపాద మోపుతూ.. వరుసగా రైడ్ నిరహిసోది. పలువురు అవినీతి అధికారులను రెడ్ హాడెడ్‌గా పటుకొని జైలుకు పపిచారు. తాజాగా హైదరాబాద్ జలమడలి జనరల్ మేనేజర్ కుమార్‌ను లక్షగా చేసుకుని ఏసీబీ అధికారులు ఇవాళ తెలవారుజాము నుచే సోదాలు చేపటారు. ఆయన తన అధికారిక హోదాను దురినియోగ చేసూ భారీగా ఆదాయానికి మిచిన ఆసులు కూడ బెటారన బలమైన ఆరోపణలు, ఫిరాదుల నేపథలో ఏసీబీ అధికారులు మెరుపు దాడులు నిరహిచారు.మలాపూర్ పరిధిలో ఉన జలమడలి జీఎ కుమార్ నివాసలో ఏసీబీ అధికారులు ఏకకాలలో తనిఖీలు నిరహిచారు. తెలవారుజామున 6 గటలకే జీఎ నివాసానికి చేరుకున పతేక బదాలు.. ఎవరూ బయటికి వెళకుడా, లోపలికి రాకుడా ముదసుగా కఠిన చరలు తీసుకునాయి. జీఎ కుమార్ సొత నివాసలోనే కాకుడా, ఆయనకు సబధిచిన కీలకమైన వాపార, వకిగత నెట్‌వర్‌పై అధికారులు పూరిగా దషి పెటారు. ఇదులో భాగగానే ఆయన సనిహితులు, బధువులు, బినామీల ఇళలో.. మొత 8 పధాన పాతాలలో పతేక బదాలు ఏకకాలలో సోదాలు నిరహిచి రికారులను పరిశీలిచారు.ఉదయ నుచి అతత గోపగా జరుగుతున ఈ సోదాలో.. ఇపటి వరకూ ఏసీబీ గమనార.

# ఆకివీడు రామాలయం: 'సుప్రీంకోర్టు తీర్పుతో వచ్చిన ఇబ్బందేమీ లేదు'.. రఘురామకృష్ణరాజు



**అమరావతి, మే 19 :**ఆకివీడులో రామాలయ పునర్నిర్మాణం అం శంపై స్టేటస్ కో విధిస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు స్పందించారు. ఈ అంశంపై విలేకర్ల సమావేశం నిర్వహించిన ఆయన.. పిటిషన్ విచారణ సందర్భంగా సుప్రీంకోర్టులో జడ శ్రవణ్ కుమార్ అన్ని అబద్ధాలు చెప్పారని ఆరోపించారు. రామాలయాన్ని కృష్ణ శిలతో నిర్మిస్తున్నామని.. శిలల నిర్మాణం మైనింగ్ దగ్గరే జరుగుతుందని కనుక.. సుప్రీంకోర్టు ఆదేశాలతో వచ్చిన ఇబ్బందేమీ లేదన్నారు. సీనియర్ న్యాయవాదులను నియమించి.. ఈ అంశంపై సుప్రీంకోర్టు నుంచి అనుమతులు తెస్తామని వెల్లడించారు. ఆకివీడు రామాలయ పునర్నిర్మాణం నిలిపివేయాలని సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా జడ శ్రవణ్ కుమార్ అన్ని అబద్ధాలు చెప్పారని ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు ఆరోపించారు. ఆకివీడులో ఉన్నది రామాలయమేనని, అన్ని ప్రభుత్వ రికార్డులలో ఇదే ఉందని సంగతి కోర్టు చెప్పిన సంగతిని దాచి, పచ్చి అబద్ధాలతో సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారని రఘు రామ ఆరోపించారు. సుప్రీంకోర్టు ఆదేశాలపై సీనియర్ న్యాయవాదులను నియమించి.. అను మతులు తీసుకువచ్చే ప్రయత్నం చేస్తామని తెలిపారు. నల్లరాతి కృష్ణ శిలతో రామాలయ నిర్మాణం జరుగుతోందని రఘురామకృష్ణరాజు .. మైన్ దగ్గరే శిలల నిర్మాణం జరుగుతుందని.. సుప్రీంకోర్టు తీర్పు వలన రామాలయ పునర్నిర్మాణానికి వచ్చి ఇబ్బందేమీ లేదన్నారు. అనుమతులు లేకుండా చాలా చర్చిల నిర్మాణం జరిగిందన్న రఘురామకృష్ణరాజు.. పబ్లిక్ స్థలాలలో కట్టిన చర్చి నిర్మాణాలపై తాము పోరాటం చేస్తామన్నారు. ఇక చంపేస్తామంటూ కొంతమంది తనను బెదిరిస్తున్నారని రఘురామకృష్ణరాజు ఆరోపించారు. దీనిపై పోలీసులకు సమాచారం ఇచ్చానన్న.. వారే ఈ విషయాన్ని చూసుకుంటారన్నారు. తన ప్రాణాలకు ఏ భయమని, బాధపడేదేమీ లేదన్నారు. ఓ హిందువుగా.. తనతో హిందూ దళిత సోదరులకు దక్కాల్సిన లబ్ధి.. రాజ్యాంగం ప్రకారం అర్హత లేనివారికి అం దకూడదనే విషయాన్నే తను చెప్పాన న్నారు రఘు రామ.సుప్రీంకోర్టు చెప్పిందే తాను చెప్పానని.. అదే నేరమన్నట్టుగా కొంతమంది మాట్లాడు తున్నారని విమర్శించారు. క్రైస్తవుల ఓట్లు అక్కర్లేదా అని ప్రశ్నిస్తూ, తన మీద చర్యలు తీసుకోవాలని చంద్రబాబు, నారా లోకేష్‌లను కొంతమంది సూచిస్తున్నారన్న ఆయన.. హిందువులు కేవలం మతం చూసే ఓటు వేయరని అన్నారు. ఇక వచ్చేసారి తాను ఎక్కడ పోటీచేస్తానో.. ఎమ్మెల్యేగా పోటీ చేస్తానో, ఎంపీగా పోటీ చేస్తానో తెలియద న్నారు. ఆకివీడు రామాలయం నిర్మాణంపై సుప్రీం కోర్టు స్టేటస్ కో.. ఏపీ ప్రభుత్వానికి నోటీసులు మంత్రి పదవి కోసమే ఇదంతా.. జడ శ్రవణ్ కుమార్ మరోవైపు తనకు మంత్రిపదవి ఇవ్వలేదనే ఆక్రోశంతోనే రఘురామకృష్ణరాజు ఇలా చేస్తున్నారని జైభీమ్ పార్టీ అధ్యక్షుడు జడ శ్రవణ్ కుమార్ ఆరోపించారు. ఆ ఆక్రోశ తోనే మతాల మధ్య గొడవలు పెడుతున్నారని ఆరోపించారు. ఆకివీడులోని వివాదాస్పద స్థలంలో యథాతథస్థితిని కొనసాగించాలని భారత సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఆదేశించిన నేపథ్యంలో.. జడ శ్రవణ్ కుమార్ మంగళవారం ఢిల్లీలో విలేకర్లతో మాట్లాడారు.

# గ్రామకంఠం ఇళ్లు, స్థలాలు రిజిస్ట్రేషన్లకు అనుమతి.. రికార్డులు, పత్రాలు అవసరం లేదు



**అమరావతి, మే 19 :**ఏపీలో గ్రామ కంఠంలోని స్థలాలు, ఇళ్లకు రిజిస్ట్రేషన్‌కు గ్రీన్‌సిగ్నల్ వచ్చింది. ముఖ్యంగా వారసత్వంగా వచ్చిన స్థలాలకూ చేయాల్సిందే.. రికార్డులు, పత్రాల కోసం ఒత్తిడి చేయొద్దని ఆదేశించారు. ఆ కార ణంగా రిజిస్ట్రేషన్లను ఆపొద్దని.. ఒకవేళ ఎవరికైనా సరైన పత్రాలు లేనివారి నుంచి స్వీయ ధ్రువీకరణ తీసుకోవాలని సూచించారు. నిషేధ జాబితాలో ఉన్నవాటికే మినహాయింపు లభించింది. ఈ మేరకు మార్గదర్శకాలు కూడా జారీ చేశారు అధికారులు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గ్రామకంఠం భూముల రిజిస్ట్రేషన్లకు సంబంధించి లైన్ క్లియర్ చేసింది. గ్రామ కంఠాల్లోని ఇళ్లు, వారసత్వంగా వచ్చిన స్థలాలు, ఇతర భూముల రిజిస్ట్రేషన్లు చేయాలని నిర్ణయం తీసుకుంది. ఒకవేళ గ్రామ కంఠంలోని భూములు నిషేధ జాబితాలో ఉన్నా సరే.. ప్రజలకు ఇళ్లు, నివాస స్థలాలు ఉంటే అవసరమైన డాక్యుమెంట్లు పరిశీలించి మినహాయింపు కల్పించాలని ఉత్తర్వులు జారీ చేసింది. ఇంటిపన్ను, ఖాళీస్థలం పన్ను రశీదుల్ని పరిశీలించి రిజిస్ట్రేషన్ చేయాలని ఆదేశించారు. గ్రామకంఠం భూములు, ఇళ్ల రిజిస్ట్రేషన్‌కు సంబంధించి మార్గదర్శకాలను జారీ చేశారు. గ్రామంలోని నివాస ప్రాంతాలను గ్రామకంఠం భూములు అంటారు. 2015లో గ్రామకంఠం భూముల్ని 22ఏ నిషేధిత ఆస్తుల జాబితా నుంచి తొలగించిన సంగతి తెలిసిందే. ప్రభుత్వ, సామాజిక అవసరాలకు కేటాయించిన భూములకు మాత్రం మినహాయింపు లేదు. గ్రామకంఠంగా నమోదైనవి (సర్వే నంబర్లు) కూడా 22ఏలో ప్రభుత్వ భూమిగా కనిపిస్తోంది. గ్రామకంఠం భూములకు సంబంధించి పాత నివాస ప్రాంతాలకు సంబంధించిన ఆస్తుల వివరాలు రెవెన్యూ రికార్డుల్లో కూడా లేవు. కొంతమందికి పాత వచ్చాయి.. పోయాయి.

# ఉచిత బస్సు పథకం తీసేస్తారా .. ఓహో అసలు సంగతి అదా..?

**అమరావతి, మే 19 :**ఏపీలో ఉచిత బస్సు పథకాన్ని రద్దు చేస్తా రంటూ సోషల్ మీడియాలో వస్తున్న ఊహా గానాలపై ఏపీ ప్రభుత్వ ఫ్యాక్ట్ చెక్ విభాగం స్పందించింది. అవన్నీ కేవలం అపోహలు మాత్రమేనని.. వాటిని నమ్మాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. ఏపీ ప్రభుత్వం డీజిల్ బస్సుల స్థానంలో ఎలక్ట్రిక్ బస్సులు తీసు కొస్తోందని.. ఇదే జరిగితే పథకాన్ని తీసేస్తా రంటూ సోషల్ మీడియాలో పోస్టులు పెడు తున్నారు. అయితే ప్రయాణికుల సౌకర్యం కోసమే ఎలక్ట్రిక్ బస్సులు తెస్తున్నట్లు ఏపీ ప్రభుత్వ ఫ్యాక్ట్ చెక్ టీమ్ తెలిపింది. మహి ళలకు ఉచిత బస్సు ప్రయాణం.. సౌతి ఒడియాలో సూపర్ హిట్ అయిన ఎన్నికల హామీ. ఎన్నికల సమయంలో ఇదే హామీ ఇచ్చి న టీడీపీ కూటమి.. అధికారంలోకి వచ్చిన తర్వాత స్త్రీశక్తి పేరుతో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తోంది. ఏపీలో ప్రస్తుతం ఈ పథకం విజయవంతంగా అమ లవుతుండగా.. ఉచిత బస్సు పథకానికి మం గళం పాడే ప్రయత్నాలు జరుగు తున్నా యంటూ సోమవారం నుంచి సోషల్ మీడి యాలో ప్రచారం జరుగుతోంది. ఏపీలో ఉచిత బస్సు పథకం "స్త్రీ శక్తి"ని పూర్తిగా కనుమరుగు చేసేందుకు ప్రభుత్వం ప్రయత్ని స్తోందంటూ నెట్టింట ప్రచారం జరుగు తోంది.ప్రభుత్వం ఉచిత బస్సు పథకాన్ని ఇప్పటికే కొన్ని బస్సులకు మాత్రమే పరిమితం చేసిందని.. ఇప్పుడు మొత్తంగా పథకానికే మంగళం పాడే కుట్ర జరుగుతోందంటూ పోస్టులు వైరల్ అవుతున్నాయి. రాష్ట్రంలో డీజిల్ బస్సులను తగ్గించి.. వాటి స్థానంలో ఎలక్ట్రిక్ బస్సులు తీసుకువచ్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని.. అదే జరిగితే పథకం పూర్తిగా కనుమరుగు అవుతుందంటూ వార్తలు వస్తున్నాయి.



ఈ నేపథ్యంలో ఈ ప్రచారంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం క్లారిటీ ఇచ్చింది. ఈ వైరల్ వార్తలు పూర్తిగా అవాస్తవాలని ఏపీ ప్రభుత్వ ఫ్యాక్ట్ చెక్ విభాగం వెల్లడించింది. ఏపీ ప్రభుత్వం 'స్త్రీ శక్తి' పథకాన్ని రద్దు చేస్తోందని, డీజిల్ బస్సుల స్థానంలో కొత్తగా తెస్తున్న ఈ-బస్సుల వల్ల ఈ పథకం కనుమరుగవుతుందంటూ మీడియాలో, సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం పూర్తిగా తప్పు అని ఫ్యాక్ట్ చెక్ విభాగం వెల్లడించింది. ప్రభుత్వం 'స్త్రీ శక్తి' పథకాన్ని రద్దు చేయడం లేదని క్లారిటీ ఇచ్చింది.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఈ పథకం వలన గత 9 నెలల్లో మహిళలు 67 కోట్ల ఉచిత ప్రయాణాలు చేశారని.. దీనికి సంబంధించిన రూ. 2,350 కోట్ల సబ్సిడీని ప్రభుత్వమే భరించిందని వెల్లడించింది. ఇందులో ఇప్పటికే రూ. 720 కోట్లను ఆర్టీసీకి తిరిగి చెల్లించినట్లు తెలిపింది. ఈ పథకం వల్ల ఆర్టీసీ ఆక్యుపెన్సీ 60 శాతం నుంచి 92 శాతానికి పెరిగి సంస్థ ఆదాయం కూడా మెరుగైందని వెల్లడించింది. ఇందులో పురుషుల సంఖ్య కూడా 40 శాతంగా ఉన్నట్లు తెలిపింది.ఆర్టీసీ బస్సులలో ప్రయాణాల ద్వారా రోడ్డు ప్రమాదాల్లో మహిళల మరణాల సంఖ్య 39 శాతం తగ్గినట్లు పోలీసుల లెక్కలు చెప్తున్నాయని.. ప్రయాణికులకు మరిన్ని బస్సులు అందుబాటులోకి తేవటం కోసం కేంద్ర సహకారంతో ఇచ్చింది.

# బోరు బావికి, వాటర్ ప్లాంట్‌కు అనుమతి తప్పనిసరి.. ఏపీ హైకోర్టు కీలక ఆదేశాలు



**అమరావతి, మే 19 :**బోర్లు, ఆర్వో ప్లాంట్లకు అనుమతులు తప్పనిసరి అంటోంది ఏపీ హైకోర్టు. సురక్షిత తాగునీరు పొందడం జీవించే హక్కులో భాగమని.. అందు బాటులో ఉంచాల్సిన బాధ్యత ప్రభుత్వాలదేనని వ్యాఖ్యానించింది. ఆర్వో ప్లాంట్‌పై పిటిషనర్ దరఖాస్తు చేసుకుంటే చట్టప్రకారం నిర్ణయం తీసుకోవాలని సూచించింది. అలాగే పిటిషనర్ అధికారులు ఇచ్చిన నోటీసుకు వివరణ కూడా ఇవ్వాలని కూడా ఏపీ హైకోర్టు ఆదేశించింది.ఆంధ్రప్రదేశ్‌లో బోర్ల తవ్వకాలు, వాటర్ ప్లాంట్లకు సంబంధించి కీలక ఆదేశాలు జారీ చేసింది. ఇకపై బోర్ల తవ్వకాలకు, వాటర్ ప్లాంట్‌లు ఏర్పాటు చేసేందుకు వాల్టా చట్టం ప్రకారం అనుమతి తప్పనిసరి అని స్పష్టం చేసింది. ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టంలోని సెక్షన్ 120 ప్రకారం వాటర్ ప్లాంటు నిర్వహించాలంటే పంచాయతీ అనుమతి తీసుకోవాలని తెలిపింది. రాజ్యాంగ అధికరణ 21 ప్రకారం తాగునీరు లగ్జరీ అంశం కాదని.. జీవించే హక్కుల భాగమని హైకోర్టు చెప్పింది. ప్రభుత్వాలు, అధికార యంత్రాంగంపై ప్రజలకు సురక్షిత తాగునీరు అందించే బాధ్యత ఉంటుందని తెలిపింది.ప్రకాశం జిల్లా పొన్నలూరు మండలం విప్పగుంటలో శ్రీను అనే వ్యక్తి ఆర్వో ప్లాంట్ నిర్వహి స్తుండగా.. పొన్నలూరు తహసీల్దార్ 2025లో జులైలో నోటీసులు ఇచ్చారు.

# ఏపీలో ఆ భూములపై ఊరట.. ఈ డాక్యుమెంట్లు సమర్పిస్తే రైతు పేరు నమోదు చేస్తారు



**అమరావతి, మే 19 :**హక్కుపత్రాలు చూపిస్తే 'ఇతరులు' స్థానంలో రైతు పేరు నమోదు చేస్తామని రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. దీని కోసం రైతులు కొన్ని డాక్యుమెంట్లను సమర్పి ంచాలని సూచించారు. డాక్యుమెంట్లతో పా టుగా పొరుగున ఉండే రైతుల వాంగ్మూలాలను కూడా పరిశీలించి నిర్ణయం తీసుకుంటారు. ఈ మేరకు రైతులు దరఖాస్తు చేసుకోవాలని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. ఇప్పటికే గ్రామాల్లో దండోరా ద్వారా సమాచారం ఇచ్చామన్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భూములకు సంబంధించి సంస్కరణలు తీసుకొచ్చింది.. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న భూములకు సంబంధించిన సమస్యల్ని పరిష్కరిస్తోంది. తాజాగా భూమికి సంబం ధించిన హక్కుప త్రాలు చూపిస్తే 'ఇతరులు' స్థానంలో రైతు పేరు నమోదు చేస్తామని రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. ఈ మేరకు రైతులు ఆర్ఓఆర్ (భూమిపై హక్కును నిరూపించే రికార్డ్ ఆఫ్ రైట్స్), రిజిస్టర్డ్ దస్తావేజులు, నీటితీరువా చెల్లింపులకు సంబంధించిన రసీదుల్ని సమర్పించాలన్నారు. ఈ డాకు ్యమెంట్లతో పాటుగా పొరుగున ఉండే రైతుల వాంగ్మూలాల్ని అధికారులు పరిశీలిస్తారన్నారు అన్ని వివరాలు పరిశీలించిన తర్వాత 'ఇతరులు' స్థానంలో రైతు పేరు నమోదు చేస్తామని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. స్వర్ణగ్రామ/స్వర్ణవార్డు సూచించారు.

# రైళ్ల కోసం కొత్తగా బైపాస్ లైన్.. విజయవాడ వెళ్లే పని లేకుండా, రైల్వే బోర్డుకు డీపీఆర్

**విజయవాడ:** విజయవాడకు సమీపంలో రైళ్ల రాకపోకల కోసం కొత్తగా బైపాస్ లైన్ ప్లాన్ చేశారు. విశాఖట్నం టు చెన్నై మధ్య గూడ్స్ రైళ్ల కోసం బైపాస్ లైన్ ప్రతిపాదించారు. ఇందుపల్లి నుంచి దుగ్గిరాల మధ్య 37 కిలోమీటర్ల మేర నిర్మా ణానికి రైల్వే బోర్డుకు డీపీఆర్ పంపి ంచారు. గుడివాడ మీదుగా విశాఖపట్నం-చెన్నై వచ్చిపోయే గూడ్స్ రైళ్లకు వెసులుబాటు కల్పించారు. ఈ బైపాస్ లైన్ ద్వారా రైళ్లు విజ యవాడకు రాకుండానే రాకపోకలు కొన సాగించేలా ప్లాన్ చేశారు.ఆంధ్రప్రదేశ్‌లో కొత్త రైల్వే ప్రాజెక్టులతో పాటుగా అవసరమైన చోట్ల రెండు రైల్వే లైన్లను మూడు, నాలుగు లైన్లుగా విస్తరిస్తున్నారు. అలాగే రద్దీగా ఉండే రైల్వే స్టేషన్ల దగ్గర అదనంగా రైల్వే లైన్లు ఏర్పాటు చేసి రైళ్లను మళ్లించేలా ప్లాన్ చేస్న్తున్నారు. ఏపీలో విజయవాడ రైల్వే స్టేషన్ ప్రయాణికుల రైళ్లతో చాలా రద్దీగా ఉంటుంది.. అలాంటి సమయంలో గూడ్సు రైళ్లు స్టేషన్ మీదుగా వెళ్లడం ఇబ్బందిగా మారుతోంది. హౌరా,



విశాఖపట్నం వైపు నుంచి వచ్చే గూడ్సు రైళ్లు చెన్నై మార్గంలో రాకపోకలు కొనసాగించాలంటే విజయవాడ స్టేషన్‌ను దాటి వెళ్లాల్సిందే. ప్రయాణికుల రైళ్లు రాని సమయంలో గూడ్స్ రైళ్లకు సిగ్నల్ ఇచ్చి పంపిస్తున్నారు. అప్పటి వరకు దగ్గరలోని రైల్వే స్టేషన్‌లలో గూడ్సు రైళు ఆగాల్సిన పరిస్థితులు ఎదురవుతున్నాయి.. ఈ సమస్య చాలాకాలంగా వెంటాడుతూనే ఉంది. విజయవాడ రైల్వే స్టేషన్ మీదుగా గూడ్సు రైళ్ల రాకపోకలకు ఇబ్బందుల్ని గమనించిన రైల్వే అది కారులు.. విశాఖపట్నం వైపు నుంచి చెన్నై వైపు రాకపోకలు సాగించే గూడ్స్ రైళ్ల కోసం కొత్తగా బైపాస్ లైన్ నిర్మించాలని ప్లాన్ చేశారు. గుడివాడ టు విజయవాడ రైల్వే లైన్‌ను.. విజయవాడ- చెన్నై లైన్‌లో లింక్ చేయ నున్నారు. దీని కోసం కొత్తగా కృష్ణా జిల్లా ఉంగ ుటూరు మండలం ఇందుపల్లి నుంచి గుంటూరు జిల్లా దుగ్గిరాల వరకు 37 కిలోమీటర్ల పొడవున బైపాస్ లైన్ రాబోతోంది. ఈ కొత్త లైన్‌కు సంబంధించి డీపీఆర్‌ను రైల్వే బోర్డుకు పంపించారు.. త్వరలోనే గ్రీన్‌సిగ్నల్ వస్తుందని భావిస్తున్నారు. ఈ బైపాస్ లైన్ అందుబాటులోకి వస్తే.. విశాఖపట్నం వైపు నుంచి చెన్నై వైపు వెళ్లే గూడ్సు రైళ్లు విజయవాడ రైల్వే స్టేషన్‌కు వెళ్లకుండా.. గుడివాడ మార్గ ంలో పంపిస్తారు. బైపాస్ లైన్‌తో విజయవాడ రైల్వే స్టేషన్‌పై ఒత్తిడి కూడా తగ్గుతుందని రైల్వే అధికారులు భావిస్తున్నారు.విశాఖపట్నం వైపు నుంచి చెన్నై వైపు రాకపోకలు సాగించే గూడ్సు రైళ్లు రాజమహేంద్రవరం, నిడదవోలు, తాడేపల్లిగూడెం, ఏలూరు మీదగా విజయవాడ వస్తున్నాయి.. ఆ తర్వాత తెనాలి మీదుగా చెన్నై వెళుతున్నాయి.. చెన్నై వైపు నుంచి విశాఖపట్నం వైపు వెళ్లే రైళ్లు కూడా ఈ రూట్‌లోనే వెళతాయి. కొన్ని రైళ్లు మాత్రం నిడదవోలు నుంచి భీమవరం, గుడివాడ మీదుగా విజయవాడ వెళ్లి.. అక్కడి నుంచి తెనాలి మీదుగా చెన్నై వెళుతుంటాయి. అయినా సరే విజయవాడ రైల్వే స్టేషన్‌కు రావాల్సిందే. తాజాగా నిర్మించాలని ప్రతిపాదించిన బైపాస్ లైన్ ఇందుపల్లి దగ్గర ప్రారంభమవుతుంది.. దుగ్గిరాల దగ్గర ముగుస్తుంది. అప్పుడు విశాఖపట్నం వైపు నుంచి గుడివాడ మీదుగా వచ్చే రైళ్లు విజయవాడ రైల్వే స్టేషన్‌కు వెళ్లక్కర్లేదు.. తెనాలివైపు వెళ్లొచ్చు. ఈ ప్రాజెక్టులో డబుల్ లైన్ కావాలని డీపీఆర్‌ల అధికారులు ప్రతిపాదించారు. కృష్ణానదిపై బ్రిడ్జి నిర్మించాల్సి ఉంటుంది కాబట్టి సింగిల్ లైన్‌కు పరిమితం చేస్తారా... డబుల్ లైన్‌కు ఓకే అంటారో చూడాలి.

# సైకిల్, ఈవీలపై కలెక్టర్లు.. బస్సులో జాయింట్ కలెక్టర్.. శెభాష్



**అమరావతి, మే 19 :**ప్రధాని మోదీ ఇచ్చిన ఇంధన పొదుపు పిలుపునకు ఏపీలో మంచి స్పందన లభిస్తోంది. మోదీ పిలుపుతో ఇప్పటికే ఏపీలో సీఎం, మంత్రులు పొదుపుబాట పట్టారు. అటు ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపుతో ఏపీలోని ఉన్నతాధికారులు కూడా ఈ బాటలోనే పయ నిస్తున్నారు. సోమవారం జరిగిన ప్రజాసమస్యల పరిష్కార వేదికకు శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ ఈవీ మీద రాగా.. జేసీ బస్సులో వచ్చారు. ఇక పార్వతీపురం మన్యం కలెక్టర్ మరో అడుగు ముందుకేసి సైకిల్ మీద కలెక్టరేట్ చేరుకు న్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇంధన పొదుపు పిలుపుపై ఏపీలో మంచి స్పందన వస్తోంది. ఇప్పటికే రాజకీయ నేతలు ప్రధాని మోదీ పిలుపునకు స్పందించి పొదుపు చర్యలు ప్రారంభించారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ తమ కాన్వాయ్ పరిమాణం తగ్గించుకున్నారు. మరికొంతమంది ఎమ్మెల్యేలు, మంత్రులు కూడా వారి బాటలోనే పయనిస్తూ పెట్రోల్, డీజిల్ వాహనాలకు దూరంగా ఉంటూ ఈవీ వాహనాలను ఉపయోగిస్తున్నారు. ఇక సీఎం చంద్రబాబు సూచన మేరకు ఏపీలోని అధికారులు కూడా ఇంధన పొదుపు చర్యలు చేపడుతున్నారు. నో వెహికల్ డే పాటిస్తూ తమ వంతుగా ఇంధన పొదుపునకు కృషి చేస్తున్నారు.ఈ క్రమంలోనే శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యామ్ ఎలక్ట్రిక్ బైక్ మీద వచ్చారు.

# మహిళలు ఉచిత బస్సు పథకాన్ని గట్టిగా వాడేస్తున్నారు.. నెలకు ఎంత డబ్బు ఆదా చేస్తున్నారో తెలుసా


**అమరావతి, మే 19 :**ఏపీలో మహిళల కోసం ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించేందుకు స్త్రీశక్తి పథకాన్ని తీసుకొచ్చిన సంగతి తెలి ందే.. మొత్తం 67 కోట్ల ఉచిత ప్రయాణాలు చేశారు. మొత్తం రూ.2,350 కోట్ల రాయితీని ఏపీ ప్రభుత్వం భరించింది. ఇటు దివ్యాంగ శక్తి పథకంతో 25 లక్షల మంది దివ్యాంగులకు సైతం లబ్ధిపొ ందారు. బస్సుల్లో ఆక్యుపెన్సీ 68, 69 నుంచి ఏకంగా 92శాతానికి పెరిగింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా ఇచ్చిన హామీలను నెరవేర్చింది. గతేడాది ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించే సౌకర్యం కల్పిస్తూ స్త్రీశక్తి పథకాన్ని ప్రారంభించిన సంగతి తెలిసిందే. మహిళలు గత తొమ్మిది నెలల్లో ఉచిత బస్సు పథకాన్ని గట్టిగానే వాడేశారు. స్త్రీశక్తి పథకం కింద 67 కోట్ల ప్రయాణాలు చేసినట్లు తేలింది. వీరిక జీరో ఫేర్ టికెట్లు జారీ



చేయగా.. ఏపీ ప్రభుత్వం రూ.2వేల 350 కోట్ల రాయితీని భరించింది. స్త్రీశక్తి పథకం ద్వారా ప్రతి కుటుంబానికి నెలకు రూ.2వేలనుంచి రూ.2,500 వరకు ఆదా అవుతోందని చెబు తున్నారు. అదే సంవత్సరానికి రూ.25 వేల వరకు ఆదా చేస్తున్నట్లు అంచనా వేస్తున్నార ు.ఆర్టీసీ బస్సుల్లో గతంలో ఆక్యుపెన్సీ 68 నుంచి 69 వరకు ఉంటోంది.. ప్రస్తుతానికి 92 శాతానికి చేరుకుందంటున్నారు. స్త్రీశక్తి పథకం ద్వారా మహిళలు ఉచితంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే అవకాశం దక్కింది. గతంలో ప్రైవేట్ వాహనాల్లో వెళ్లేవారు ఉచిత బస్సు పథకం ప్రారంభమైన దగ్గర నుంచి ఆర్టీసీ బస్సులు ఎక్కుతున్నారు. ఈ కారణంగా రోడ్డు ప్రమాదాల్లో మహిళల మరణాల సంఖ్య కూడా 39శాతం తగ్గింది అంటున్నారు. ఏపీ ప్రభుత్వం దివ్యాంగులకు కూడా ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించే అవకాశం కల్పిస్తోంది. ఈ ఏడాది మార్చి నెలలో దివ్యాంగ శక్తి పథకాన్ని ప్రారంభించగా.. ఇప్పటి వరకు 25 లక్షల మంది లబ్ధిదారులు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకున్నారు.ఏపీ ప్రభుత్వం కూడా ఆర్టీసీలో కాలం చెల్లిన బస్సుల స్థానంలో కొత్త బస్సులను ప్రవేశపెట్టబోతోంది. కేంద్రం సహకారంతో 1,450 విద్యుత్తు బస్సులను అందుబాటులోకి తీసుకొస్తోంది. కొత్త బస్సుల రాకతో ఆర్టీసీకి కొత్త హంగులు రాబోతున్నాయి. ఈ కొత్త విద్యుత్ బస్సుల కోసం మొత్తం 338 బస్ స్టేషన్లలో మౌలిక సదుపాయాలు కల్పించనున్నారు. ఈ మేరకు రూ.38 కోట్లు కేటాయించిన సంగతి తెలిసిందే. ముఖ్యమంత్రి చేస్తూ పర్యవేక్షి స్తున్నారు.

# తమిళనాడు సీఎంను కలిసిన టీడీపీ ఎంపీ.. మేనల్లుడ్ని వెంటపెట్టుకుని మరీ వెళ్లారుగా

**అమరావతి, మే 19 :**తమిళనాడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన విజయ్‌ను పలువరు ప్రముఖులు కలుస్తున్నారు. తాజాగా టీడీపీ ఎంపీ మా గుంట శ్రీనివాసులురెడ్డి సీఎం విజయ్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. తన మేన ల్లుడు రామిరెడ్డితో కలిసి విజయ్‌ను సత్కరి ంచారు. తమిళనాడు సీఎంను మర్యాద పూర్వ కంగా కలిసినట్లు ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి తెలిపారు. చెన్నైలో జరిగిన ఈ భేటీకి ఎలాంటి రాజకీయ ప్రాధాన్యం లేదు అని చెబుతున్నారు.తమిళనాడులో కొత్త ప్రభు త్వం కొలువుదీరింది.. ముఖ్యమంత్రి విజయ్, మంత్రులు పాలనాపరమైన అంశాల్లో బిజీ అయ్యారు. సీఎం విజయ్ అధికారులతో సమీక్షలు చేస్తూ కీలక నిర్ణయాలు తీసుకుం టున్నారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన విజయ్‌కు రాజకీయ, సినీ, వ్యాపారరంగ ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు. విజయ్ కూడా పార్టీలకు అతీతంగా తమిళనాడుకు చెంది రాజకీయ నేతలందర్ని స్వయంగా కలిసి సరికొత్త సంప్రదాయాన్ని ప్రారంభించారు. అలాగే విజయ్‌ను పలువురు రాజకీయ నేతలు స్వయంగా కలిసి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించినందుకు విషెస్ చెబుతున్నారు. తాజాగా టీడీపీ ఎంపీ కూడా తమిళనాడు సీఎం విజయ్‌ను కలిశారు.ఇటీవల తమిళనాడు ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన సీ జోసెఫ్ విజయ్‌ను మర్యాదపూర్వకంగా కలిసినట్లు ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. తన మేనల్లుడు, ప్రముఖ



పారిశ్రామికవేత్త ఎస్ రామి రెడ్డితో కలిసి వెళ్లి.. విజయ్‌ను శాలువాతో సత్కరించారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టినందుకు విజయ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. టీడీపీ ఎంపీ విజయ్‌ను కలవడం ఆసక్తికరంగా మారగా.. మర్యాదపూర్వకంగానే కలిశారని ఎలా ంటి రాజకీయ ప్రాధాన్యత లేదంటు న్నారు. మాగుంట శ్రీనివాసులురెడ్డి చెన్నై కేంద్రం వ్యాపారాలు కూడా చేశారు.. తమిళనాడుకు చెందిన నేతలతో పరిచయాలు ఉన్నాయి. ఈ క్రమంలోనే తమిళనాడు కొత్త సీఎంను కలిసినట్లు చెబుతున్నారు.తమిళనాడు ఎన్నికల్లో విజయ్ టీవీకే పార్టీ సింగిల్ లార్జెస్ట్ పార్టీగా నిలిచింది.. ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి అవసరమైన బలం లేకపోవడంతో కొన్ని ఇబ్బందులు ఎదురయ్యాయి. నాలుగైదు రోజుల పాటూ హైడ్రామా నడిచిన తర్వాత.. కాంగ్రెస్, వీసీకే, ఐయూఎంఎల్ పార్టీల మద్దతుతో విజయ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. గవర్నర్ అసెంబ్లీలో బలం నిరూపించుకోవాలని సూచించారు.. ఈ క్రమంలో ఈ నెల 13న అసెంబ్లీలో విజయ్ తన బలాన్ని నిరూపించుకున్నారు. అసెంబ్లీలో స్పీకర్ ప్రతి ఎమ్మెల్యే పేరును పిలుస్తూ ఓటింగ్ ప్రక్రియను నిర్వహించారు.

# ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం.. ఆస్పత్రులకు భారీగా నిధుల విడుదల



**అమరావతి, మే 19 :** ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్టు అనుబంధ ఆస్పత్రులకు రూ.919.13 కోట్లను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసింది. ఈ సందర్భంగా ఏపీ వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఓ ప్రకటన విడుదల చేశారు. బకాయిల చెల్లింపుల హామీని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుందని స్పష్టం చేశారు. ట్రై-పార్టీ బిల్ డిస్కౌంటింగ్ విధానంలో నిధులు విడుదల చేసినట్లు వివరి ంచారు. 785 ప్రైవేట్ ఆస్పత్రులు బిల్ డిస్కౌంటింగ్‌కు దరఖాస్తు చేసినట్లు తెలిపారు. ఆస్పత్రుల ఖాతాలకు ఇప్పటికే రూ.919.13 కోట్ల జమ చేశామని మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. ఈ మేరకు ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్టు సీఈఓ చక్రధరబాబు.. మంత్రికి నివేదిక అందజేశారు. ఆస్పత్రుల విజ్ఞప్తి మేరకు వేగంగా బకాయిలు చెల్లించామని అన్నారు. ఏపీ సెంటర్ ఫర్ ఫైనాన్షియల్ సిస్టమ్స్ వెబ్ పోర్టల్ ద్వారా దరఖాస్తులు చేశారని తెలిపారు. ట్రస్టు - ఆస్పత్రులు - పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ మధ్య ఒప్పందాలు జరిగాయని ప్రస్తావించారు.

# ఉత్తరాఖండ్ మాజీ ముఖ్యమంత్రి బీసీ ఖండూరి కన్నుమూత.. 91 ఏళ్ల వయసులో అనారోగ్యంతో..!



ఉత్తరాఖండ్ :మాజీ ముఖ్యమంత్రి భువన్ చంద్ర ఖండూరి.. 91 ఏళ్ల వయసులో ప్రాణాలు కోల్పోయారు. సుదీర్ఘ అనారోగ్యంతో పోరాడిన ఆయన.. ఈరోజు డెహ్రాడూన్‌లోని ఆ ఆస్ప్ర తిలో చికిత్సపొందుతూ మృతి చెందారు. ముఖ్యమంత్రిగా రెండు పర్యాయాలు బాధ్యతలు చేపట్టి అభివృద్ధి, అవినీతి పాలనే లక్ష్యంగా పని చేసిన ఆయన మృతి.. దేశ రాజకీయాలకే తీరని లోటని ఆ రాష్ట్ర ప్రస్తుత సీఎం పుష్కర్ సింగ్ ధామి తెలిపారు. అలాగే ప్రధాని మోదీ సైతం ఖండూరి మృతి పట్లం సంతాపం వ్యక్తం చేశారు. ఉత్తరాఖండ్ మాజీ ముఖ్యమంత్రి, సీనియర్ బీజేపీ నేత, రిటైర్డ్ మేజర్ జనరల్ భువన్ చంద్ర ఖండూరి (91) మంగళవారం కన్నుమూశారు. గత కొంతకాలంగా వృద్ధాప్య సమస్యలు, దీర్ఘకాలిక అనారోగ్యంతో బాధ పడుతున్న ఆయన.. డెహ్రాడూన్‌లోని మ్యాక్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఆయన మరణవార్తతో ఉత్తరాఖండ్‌తో పాటు దేశవ్యాప్తంగా ఉన్న రాజకీయ, సైనిక వర్గాల్లో తీవ్ర విషాద ఛాయలు అలముకున్నాయి. ఈక్రమంలోనే ప్రధాని మోదీ సహా అనేక మంది ఆయన మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తున్నారు.

భారత సైన్యంలో మేజర్ జనరల్‌గా దేశానికి విశేష సేవలు అందించిన బి.సి. ఖండూరి.. ఆ తర్వాత క్రియాశీల రాజకీయాల్లోకి ప్రవేశించారు. ఆర్మీలో ఆయన అలవర్చుకున్న క్రమశిక్షణ, నిబద్ధతలను రాజకీయాల్లోనూ కొనసాగించి.. మిస్టర్ క్లీన్‌గా పేరు తెచ్చుకున్నారు. ఉత్తరాఖండ్ రాష్ట్రానికి ఆయన రెండు పర్యాయాలు ముఖ్యమంత్రిగా సేవలు అందించారు. మొదటిసారి 2007 నుంచి 2009 వరకు, ఆ తర్వాత రెండోసారి 2011 నుంచి 2012 వరకు ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించి రాష్ట్ర పరిపాలనా రంగాన్ని విజయవంతంగా ముందుకు నడిపించారు. తన హయాంలో అవినీతిపై ఉక్కుపాదం మోపిన ఖండూరి.. పారదర్శకమైన, క్రమశిక్షణతో కూడిన పరిపాలనకు బలమైన పునాది వేశారు. కేంద్ర మంత్రిగానూ ఆయన జాతీయ స్థాయిలో తన ముద్ర వేశారు. ఖండూరి మృతి.. తీరని లోటు అన్న సీఎంజనరల్ ఖండూరి మృతిపై ఉత్తరాఖండ్ ప్రస్తుత ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మరణం రాష్ట్రానికే కాకుండా జాతీయ రాజకీయ రంగానికి తీరని లోటని పేర్కొన్నారు. "గౌరవనీయులు.. మాజీ ముఖ్యమంత్రి మేజర్ జనరల్ భువన్ చంద్ర ఖండూరి గారి మరణవార్త నన్ను తీవ్రంగా కలచి వేసింది. భారత సైన్యంలో పని చేసిన కాలంలో ఆయన దేశ సేవకు, క్రమశిక్షణకు, అంకితభావానికి ఒక అసమానమైన ఉదాహరణగా నిలిచారు. మిలిటరీ కెరీర్ నుంచి ప్రజా జీవితం వరకు ఆయన కొనియాడారు.

# 'స్థలం లేకపోతే షిఫ్టుల్లో నమాజ్ చేసుకోండి.. రోడ్లపై చేస్తే ఊరుకోం': యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్



న్యూఢిల్లీ :సంచలన నిర్ణయాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచే ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్.. రాష్ట్రంలో శాంతి భద్రతలను కాపాడేందుకు మరో షాకింగ్ నిర్ణయం తీసుకున్నారు. లఖ్‌న వూలో జరిగిన ఒక కీలక సదస్సులో ఆయన మాట్లాడుతూ.. ప్రజా రవాణాకు అంతరాయం కలిగిస్తూ వీధుల్లో నమాజ్ లేదా ఇతర మతపరమైన కార్యక్రమాలు నిర్వహించడాన్ని తమ ప్రభుత్వం ఎంతమాత్రం సహించబోదని తేల్చి చెప్పారు. 'రోడ్లు ప్రయాణాలకే కానీ తమా షాలకి కాదు' అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. ప్రజా రవాణాకు అంతరాయం కలిగిస్తూ రోడ్లపై నమాజ్ లేదా ఇతర మతపరమైన కార్యక్రమాలను నిర్వహించడం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ స్పష్టం చేశారు. సోమవారం ఓ పత్రిక నిర్వహించిన ప్రత్యేక సదస్సులో ఆయన మాట్లాడుతూ.. రహదారులపై అడ్డంకులు సృష్టించే హక్కు ఎవరికీ లేదని, మతపరమైన ఆచారాలను కేవలం ప్రార్థనా స్థలాలకే పరిమితం చేయాలని కుండబద్దలు కొట్టారు. నిబంధనలను ఉల్లంఘిస్తే తమ ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని.. వీధుల్లో క్రమశిక్షణను కాపాడటానికి ఎలాంటి చర్యలకైనా వెనకాడబోమని హెచ్చరించారు. యూపీలో రోడ్లపై నమాజ్ జరగడం లేదనేది వాస్తవమని.. ఎవరైనా వెళ్లి స్వయంగా చూసుకోవచ్చని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. "రహదారులు అనేవి ప్రజల నిత్య జీవిత రాకపోకల కోసం ఉద్దేశించినవి. అంతేకానీ ఎవరైనా వచ్చి చౌరస్తాల వద్ద తమాషాలు చేస్తూ.. ట్రాఫిక్‌ను స్తంభింపజేస్తామంటే కుదరదు. సాధారణ ప్రజల స్వేచ్ఛను హరించే హక్కు ఎవరికీ లేదు. ఈ సామాజిక వ్యవస్థలో భాగస్వాములుగా కలిసి జీవించాలనుకున్నప్పుడు ఇక్కడి చట్టాలను, నియమాలను గౌరవించడం అందరి బాధ్యత" అని యోగి ఆదిత్యనాథ్ వ్యాఖ్యానించారు .సమస్యల పరిష్కారానికి తాము ఎల్లప్పుడూ చర్చలు, సయోధ్య మార్గాలనే ఎంచుకుంటామని చెబుతూనే.. "మీకు నమాజ్ చదవడం అంత ముఖ్యమైతే ప్రార్థనలను నిలిపి వేయమని మేం చెప్పడం లేదు. కానీ దాన్ని వీధుల్లో కాకుండా షిఫ్టుల పద్ధతిలో ప్రార్థనా మందిరాల్లోనే చేసుకోండి. ముందుగా ప్రేమతోనే చెప్తాం. వినకపోతే మాత్రం చట్టాన్ని అమలు చేయడానికి ఇతర పద్ధతులను అవలంబించాల్సి వస్తుంది" అని సీఎం హెచ్చరించారు. ఇదీ చూడండి: 'ఇల్లు అద్దెకివ్వాలన్నా, పని వాళ్లను పెట్టుకోవాలన్నా.. ఆ పని చేయాల్సిందే': సీఎం యోగి ఆది త్యనాథ్‌జనాభా నియంత్రణపై ఘాటు వ్యాఖ్యలు సదస్సులో కొందరు ముస్లిం ప్రతినిధులు స్పందిస్తూ.. తమ జనాభా ఎక్కువగా ఉన్నందున ప్రార్థనా సీఎం దృష్టికి తీసుకు వచ్చారు.

# 'రోడ్లపై కుక్కలు ఉండటానికి వీల్లేదు': వీధి కుక్కల బెడదపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు



దేశవ్యాప్తంగా కలకలం రేపుతున్న వీధి కుక్కల దాడుల వ్యవహారంలో.. జంతు సంరక్షణ కంటే పౌరుల ప్రాణాల రక్షణే పరమావధి అని చాటిచెబుతూ భారత సుప్రీంకోర్టు అత్యంత కీలక నిర్ణయం తీసుకుంది. 'కుక్కల దాడుల భయం నీడలో బతకడానికి వీల్లేదు.. పౌరులకు స్వేచ్ఛగా జీవించే హక్కు ఉంది' అని స్పష్టం చేసింది. రోడ్లపై నుంచి వీధి కుక్కలను తొలగించాలన్న తన పాత ఉత్తర్వులను మార్చడానికి కోర్టు నిరాకరించింది. జంతు ప్రేమికుల పిటిషన్లను పూర్తిగా కొట్టివేస్తూ.. చిన్నారులు, వృద్ధుల రక్షణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. దేశవ్యాప్తంగా పౌరులను వణికిస్తున్న వీధి కుక్కల దాడుల ఉదంతంపై భారత సర్వోన్నత న్యాయస్థానం అత్యంత కీలక తీర్పును వెలువరించింది. వీధి కుక్కలను రోడ్లు, బహిరంగ ప్రదేశాల నుంచి పూర్తిగా తొలగించాలంటూ 2025 నవంబర్‌లో తాము ఇచ్చిన ఆదేశాలను ఉపసంహరించుకోవడానికి సుప్రీం కోర్టు స్పష్టంగా నిరాకరించింది. కుక్కల దాడుల భయం లేకుండా ప్రశాంతంగా జీవించే హక్కు దేశ పౌరులకు ఉందని స్పష్టం చేసిన న్యాయస్థానం.. ఈ విషయంలో ప్రభుత్వాలు కేవలం మూగ ప్రేక్షకులుగా మిగిలిపోలేవని చెప్పింది. అలాగే రేబిస్ సోకిన కుక్కల కారుణ్య మరణానికి కూడా అనుమతి ఇచ్చింది. ఆ పూర్తి వివరాలు మీకోసం.పునరావాస ప్రాంతంలోనే ఉంచాలి.. వెనక్కి పంపొద్దు!

జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతా, జస్టిస్ ఎన్.వి. అంజారియాలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం ఈ కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ముఖ్యంగా వీధి కుక్కలకు సంతానోత్పత్తి నియంత్రణ శస్త్రచికిత్సలు చేసిన తర్వాత వాటిని తిరిగి పాత ప్రాంతాల్లోనే వదిలేయాలన్న జంతు హక్కుల కార్యకర్తల వాదనను కోర్టు తోసిపుచ్చింది. కుక్కలను వేరే ప్రాంతాలకు తరలిస్తే అవి అయోమయానికి గురై మరింత హింసాత్మకంగా మారతాయని ఎన్‌జీఓలు వాదించాయి. అయితే ఈ వాదనలతో విభేదించిన ధర్మాసనం.. "క్షేత్రస్థాయిలో ఉన్న కఠిన వాస్తవాలను కోర్టు విస్మరించలేదు. దేశంలో చిన్నారులు, వృద్ధులు, అంతర్జాతీయ పర్యాటకులు నిత్యం కుక్క కాట్లకు గురవుతున్నారు. చిన్న పిల్లలు, వృద్ధులు కేవలం తమ శారీరక బలం మీదో లేదా కుక్కల దయ మీదో ఆధారపడి బతకాలని మన రాజ్యాంగం ఎక్కడా చెప్పలేదు" అని పదునైన వ్యాఖ్యలు చేసింది. బహిరంగ ప్రదేశాల్లో కుక్కల సంచారం ఆందోళనకరంగా మారిందని పేర్కొంటూ.. ఆయా జంతువులను షెల్టర్ హోమ్‌లకే పరిమితం చేయాలని స్పష్టం చేసింది.

# మమతా బెనర్జీకి భారీ షాక్... ఫాల్తాలో పోటీ నుంచి తప్పుకున్న టీఎంసీ అభ్యర్థి జహంగీర్ ఖాన్



బెంగాల్:పశ్చిమ్ బెంగాల్ ఎన్నికల్లో ఓటమితో అధికారం కోల్పోయారు మమతా బెనర్జీ. బీజేపీ ఘన విజయం సాధించడంతో 15 ఏళ్ల టీఎంసీ పాలన ముగిసింది. అయితే, ఫలితాల అనంతరం మమతా బెనర్జీకి వరుస షాక్‌లు తగులుతున్నాయి. రీ-పోలింగ్ జరగనున్న ఫాల్తా నియోజకవర్గంలో ఆ పార్టీ తరఫున పోటీచేసిన 'పుష్ప' తప్పుకోవడం సంచలనంగా మారింది. బెంగాల్ రాజకీయాల్లో ఇది తీవ్ర చర్చనీయాంశంగా మారింది. సువేందు అధికారి హామీతో పోటీ నుంచి తప్పుకున్నట్టు జహంగీర్ ఖాన్ ప్రకటించారు.ఫాల్తా నియోజకవర్గంలో రెండు రోజుల్లో రీ-పోలింగ్ జరగనుండగా.. పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో ఊహించని పరిణామం చోటుచేసుకుంది. ఫాల్తా బరిలో నిలిచిన తృణమూల్ కాంగ్రెస్ అభ్యర్థి, మమతా బెనర్జీకి నమ్మినబంటు జహంగీర్ ఖాన్ తన నామినేషన్ ఉపసంహరించుకుంటున్నట్టు మంగళవారం సంచలన ప్రకటన చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమితో డీలాపడ్డ మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీకి అనూహ్య పరిణామం రాజకీయంగా ఎదురుదెబ్బగా మారింది. బెంగాల్ ఎన్నికల సమయంలో ఎన్నికల పరిశీలకుడిగా వెళ్లిన యూపీ ఐపీఎస్ అధికారి, జహంగీర్ ఖాన్ మధ్య సవాళ్లు, ప్రతి సవాళ్లు పతాక శీర్షికలకు ఎక్కిన సంగతి తెలిసిందే.పోటీ నుంచి తప్పుకున్న అనంతరం జహంగీర్ ఖాన్ మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన తానేమీ ఎవరి ఒత్తిడికీ తలవంచలేదని, నియోజకవర్గంలోని తన సొంత ప్రజల ప్రయోజనాల కోసమే నిర్ణయం తీసుకున్నట్టు స్పష్టం చేశారు. తాను ఫాల్తా బిడ్డనని.. ఎప్పుడూ ఇక్కడ శాంతిభద్రతలు వర్ధిల్లి, ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నట్టు ప్రకటించారు. ముఖ్యమంత్రి సువేందు అధికారి ఫాల్తా అభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించారని, అందుకే తాను పోటీ నుంచి తప్పుకోవాలని నిర్ణయించుకున్నానని ఖాన్ చేసిన ప్రకటన బెంగాల్ రాజకీయాల్లో అగ్గి రాజేసింది. మమతా బెనర్జీ మేనల్లుడు, ఎంపీ అభిషేక్ బెనర్జీ కంచుకోట డైమండ్ హార్బర్ లోక్‌సభ పరిధిలోకి వచ్చే ఫాల్తాలో ఈ పరిణామం జరగడం గమనార్హం. టీఎంసీ అభ్యర్థి జహంగీర్ ఖాన్ తప్పుకోవడంతో.. బీజేపీ నుంచి పోటీచేసిన దేబాంగ్షు పాండా, కాంగ్రెస్ నేత అబ్దుర్ రజాక్ మొల్లా, సీపీఐ నేత శంభు నాథ్ కుర్మిల మధ్యే ప్రధాన పోటీ ఉండనుంది. మొత్తం 285 బూత్‌లలో మే 21న రీ-పోలింగ్ జరగనుంది. ఏప్రిల్ 29న రెండో దశ పోలింగ్ సమయంలో ఫాల్తాలో ఓటింగ్ జరిగింది. అయితే, ఈ నియోజకవర్గంలో పోలింగ్ హింసాత్మకంగా మారింది. పలుచోట్ల ఈవీఎంలలోని బీజేపీ గుర్తుపై టేప్ వేసి ఓటర్లను అడ్డుకున్నారని బీజేపీతో పాటు పలువురు ఆరోపణలు చేశారు.

# 'విజయ్ ప్రభుత్వం ఎప్పుడైనా కూలిపోవచ్చు..ఎన్నికలకు సిద్ధంగా ఉండండి': ఎంకే స్టాలిన్ సంచలన కామెంట్లు



తమిళనాడు:తమిళనాడు రాజకీయాల్లో 59 ఏళ్ల ద్రవిడ పార్టీల ఏకఛత్రాధిపత్యాన్ని బద్దలు కొడుతూ నటుడు విజయ్ టీవీకే పార్టీ అధికార పీఠాన్ని దక్కించుకున్న విషయం అందరికీ తెలిసిందే. అయితే ప్రభుత్వం ఏర్పడి నెల రోజులు కూడా గడవకముందే.. విజయ్ ప్రభుత్వం ఎప్పుడైనా కూలిపోవచ్చంటూ మాజీ ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఒకవైపు డీఎంకే పరాజయానికి పూర్తి నైతిక బాధ్యత వహిస్తూనే.. మరోవైపు 2029 పార్లమెంట్ ఎన్ని కలతో పాటే రాష్ట్రానికి ముందస్తు ఎన్నికలు రావడం ఖాయమని చెప్పారు. ఆ పూర్తి వివ రాలు మీకోసం.తమిళనాడులో దశాబ్దాల కాల ంగా సాగుతున్న ద్రవిడ పార్టీల ఆధిప త్యానికి బ్రేక్ వేస్తూ.. నటుడు విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కజగం (టీవీకే) అధికారంలోకి వచ్చిన సంగతి అందరికీ తెలిసిందే. అయితే ఈ కొత్త ప్రభుత్వం ఎక్కువ కాలం నిలబడదని, రాష్ట్రంలో ఎప్పుడైనా ముందస్తు ఎన్నికలు వచ్చే అవకాశం ఉందంటూ మాజీ ముఖ్యమంత్రి, డీఎంకే అధినేత ఎం.కె. స్టాలిన్ సంచలన కామెంట్లు చేశారు. అలాగే ప్రస్తుతం విజయ్ ప్రభుత్వం అత్యంత బలహీనమైన పునాదులపై నడుస్తో ందని.. డీఎంకే శ్రేణులంతా ఎప్పుడైనా రాబో యే అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఎంకే స్టాలిన్ చేసిన ఈ కామెంట్లు దేశ వ్యాప్తంగా సంచలన రేపుతున్నాయి. తమిళనాడు అసెంబ్లీలో టీవీకే పార్టీకి సొంతంగా 107 స్థానాలు ఉండగా.. మిత్రపక్షమైన కాంగ్రెస్‌కు చెందిన ఐదుగురు ఎమ్మెల్యేల మద్దతు ఉంది. దీనికి తోడు రెండు సీట్లున్న వీసీకే, రెండు స్థానాలున్న సీపీఐ, మరో రెండు సీట్లు కల్గిన సీపీఎం, ఇంకో రెండు సీట్లున్న ఐయూఎంఎల్ పార్టీలు కూడా విజయ్‌కే మద్దతు ఇస్తుండటంతో టీవీకే ప్రభుత్వం మెజారిటీని నిలబెట్టుకుంది. వీటితో పాటు గత వారం జరిగిన విశ్వాస పరీక్షలో జోసెఫ్ విజయ్ ప్రభుత్వానికి అనుకూలంగా ఓటు వేసిన 25 మంది అన్నాడీఎంకే (ఏఐఏడీఎంకే) తిరుగుబాటు ఎమ్మెల్యేల మద్దతు కూడా తోడైంది. అయితే ఈ రాజకీయ సమీకరణాలు ఎంతో కాలం సాగవని డీఎంకే వర్గాలు భావిస్తున్నాయి. ఒకవేళ బయట నుంచి మద్దతు ఇస్తున్న వీసీకే, సీపీఐ, సీపీఎం, ఐయూఎంఎల్ వంటి పార్టీలు తమ మద్దతును ఉపసంహరించుకున్నా.. లేదా విపక్ష పార్టీకి చెందిన 25 మంది తిరుగుబాటు ఎమ్మెల్యేలపై స్పీకర్ లేదా కోర్టులు అనర్హత వేటు వేసినా విజయ్ ప్రభుత్వం కూలిపోవడం ఖాయమని స్టాలిన్ లెక్కగడుతున్నారు. "ప్రస్తుత పాలన ఎప్పుడైనా పడిపోవచ్చు. బహుశా 2029 లోక్‌సభ ఎన్నికలతో పాటే తమిళనాడు అసెంబ్లీకి కూడా మళ్లీ ఎన్నికలు వచ్చే అవకాశాలు ఉన్నాయి. కాబట్టి పార్టీ శ్రేణులు ఇప్పుడే రంగంలోకి దిగాలి. అన్ని రకాలుగా సిద్ధంగా ఉండాలి" అని జిల్లా కార్యదర్శుల సమావేశంలో స్టాలిన్ దిశానిర్దేశం చేశారు. సోషల్ మీడియాపై ఫోకస్..!గత ఎన్నికల్లో డీఎంకే ఘోర పరాజయాన్ని చవిచూడటమే కాకుండా స్వయంగా స్టాలిన్ కూడా తన కొలత్తూరు పార్టీని కోలుకోలేని దెబ్బతీసింది.

# చికెన్స్ నెక్‌పై బెంగాల్ ప్రభుత్వం సంచలన నిర్ణయం.. కేంద్రానికి ఆ కారిడార్‌పై మరింత పట్టు




బెంగాల్ :బెంగాల్‌లోని చికెన్స్ నెక్ అత్యంత కీలకమైంది. ఇది లేకుంటే ఈశాన్య రాష్ట్రాలతో భారత్‌లో మిగిలి ప్రాంతాలకు భౌతికంగా సంబంధాలు తెగిపోతాయి. ఈ కారిడార్ రవాణా, వాణిజ్యం, సైన్యం తరలింపునకు కీలక మార్గంగా ఉంది. రహదారులు, రైల్వేలు, ఎయిర్‌పోర్టులు కూడా ఈ ప్రాంతం గుండా వెళ్తాయి. ఈ మౌలిక సౌకర్యాలు ఈశాన్య ప్రాంత అభివృద్ధికి జీవనాడి. ఈ నేపథ్యంలో కేంద్రానికి ఈ ప్రాంతంలోని 120 ఎకరాల భూమిని బెంగాల్ ప్రభుత్వం బదిలీ చేసింది. పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం చికెన్స్ నెక్ (సిలిగురి కారిడార్)లోని 120 ఎకరాల భూమిని కేంద్రానికి బదిలీ చేయాలని నిర్ణయించింది. దేశంలోని మిగిలిన ప్రాంతాలను ఈశాన్య భారత్‌తో కలిపే ఏకైక భూ మార్గం సిలిగురి కారిడార్. సంఘర్షణ లేదా సంక్షోభ సమయాల్లో భారతదేశానికి కాకుండా బంగ్లాదేశ్‌కు ఇది మద్దతుగా నిలుస్తుంది. ఈ నేపథ్యంలో సీఎం సువేంద్ అధికారి నేతృత్వంలోని బెంగాల్ ప్రభుత్వం.. ఏడు జాతీయ రహదారులను నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా నేషనల్ హైవేస్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్‌కు అప్పగించాలని నిర్ణయించింది. క్యాబినెట్ సూత్రప్రాయంగా ఆమోదం తెలపడంతో పలు జాతీయ రహదారి ప్రాజెక్టులపై దీర్ఘకాలంగా నెలకొన్న ప్రతిష్టంభన తొలగిపోయింది. చీఎ-31, చీఎ-33, చీఎ-312తో సహా కీలక రహదారుల బాధ్యత ఇకపై పరిధిలోకి వెళ్తాయి. సేవక్--కరోనేషన్ బ్రిడ్జ్ మార్గం, హసిమారా--జైగావ్ మార్గం, చాంగ్రాబంధా కారిడార్ వంటి ప్రాజెక్టులను పర్యవేక్షిస్తుంది. ఈ ప్రాజెక్టులు దాదాపు ఏడాదిగా రాష్ట్ర ప్రభుత్వ ఆమోదం కోసం ఎదురుచూస్తున్నాయని సమాచారం. ఇప్పుడు అనుమతి లభించడంతో కేంద్ర సంస్థలు రహదారి అభివృద్ధి పనులను వేగవంతం చేయగలవు. ఇది ఉత్తర బెంగాల్‌తో అనుసంధానాన్ని బలోపేతం చేస్తుందని, బంగ్లాదేశ్, భూటాన్ సరిహద్దులతో సంబంధాలను మెరుగుపరుస్తుందని భావిస్తున్నారు. డార్జిలింగ్ కొండలు, డూయార్స్, ఇతర సరిహద్దు ప్రాంతాలలో రవాణా మౌలిక సదుపాయాలను గణనీయంగా మెరుగుపరుస్తుందని రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. పశ్చిమ్ బెంగాల్‌లోని ప్రత్యేక భౌగోళిక ప్రాంతమైన చికెన్స్ నెక్ ను సిలిగురి కారిడార్ అని కూడా పిలుస్తారు. దాదాపు 22 కి.మీ. వెడల్పు, 200 కి.మీ. పొడవుతో ఇది ఉంటుంది. ఈశాన్య రాష్ట్రాలు అసోం, అరుణాచల్ ప్రదేశ్, నాగాలాండ్, మిజోరాం, మణిపూర్, త్రిపుర, మేఘాలయలను భారత్‌లోని మిగతా ప్రాంతాలతో కలిపే ఏకైక భూభాగం. కోడి మెడ ఆకారంలా ఉండటంతో దీనికి చికెన్స్ నెక్ అనే పేరు వచ్చింది. ఉత్తరాన భూటాన్.. తూర్పున బంగ్లాదేశ్.. పశ్చిమాన నేపాల్‌తో ఇది సరిహద్దులను పంచుకుంటుంది. అందుకే ఈ కారిడార్ భారత్‌కు వ్యూహా త్మకంగా, రాజకీయంగా అత్యంత కీలకం. చికెన్స్ నెక్ (సిలిగురి కారిడార్) సమీపంలో కేంద్ర ప్రభుత్వానికి మరింత భూమిని అప్పగించడం అంటే దేశంలోని అత్యంత సున్నితమైన భౌగోళిక లాజిస్టిక్స్, వెనుక ప్రాథమిక ఉద్దేశం.

# "భారత్‌ను తప్పుగా అర్థం చేసుకున్నారు": నార్వే జర్నలిస్ట్‌కు భారత విదేశాంగ శాఖ ఘాటు కౌంటర్



న్యూఢిల్లీ :అంతర్జాతీయ వేదికలపై భారత్‌ను తక్కువ చేసి చూపేలా విదేశీ మీడియా, ఎన్‌జీఓలు రచిస్తున్న వ్యూహాలకు భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ గట్టి చెక్ పెట్టింది. న్యూఢిల్లీలో జరిగిన ఒక పత్రికా సమావేశంలో.. పత్రికా స్వేచ్ఛ, మానవ హక్కుల ఉల్లంఘన జరుగుతోందంటూ ఓ నార్వే జర్నలిస్ట్ అడిగిన ప్రశ్నకు విదేశాంగ శాఖ సెక్రటరీ సిబి జార్జ్ తనదైన శైలిలో సమాధనం ఇచ్చారు. క్షేత్రస్థాయి వాస్తవాలు తెలియ కుండా.. ఎక్కడో కూర్చుని కొన్ని పక్షపాత ఎన్‌జీ ఓలు ఇచ్చే తప్పుడు నివేదికల ఆధారంగా ప్రశ్నలు అడగడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. : భారతదేశంలో పత్రికా స్వేచ్ఛ, మానవ హక్కుల ఉల్లంఘన జరుగుతోందంటూ కొన్ని అంతర్జాతీయ మీడియా సంస్థలు చేస్తున్న ఆరోపణలను భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ తిప్పికొట్టింది. సోమవారం జరిగిన ఒక అధికారిక పత్రికా సమావేశంలో విదేశాంగ శాఖ సెక్రటరీ సిబి జార్జ్ మాట్లాడుతూ.. ఒక నార్వే దేశ పౌర జర్నలిస్ట్ అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇస్తూ భారత ప్రజాస్వామ్య వ్యవస్థను, ఇక్కడి మీడియా స్వేచ్ఛను బలంగా సమర్థించారు. విదేశాల్లో కూర్చుని భారత్‌పై తప్పుడు కథనాలు అల్లే వారికి దేశ వైవిధ్యం, ఇక్కడి వాస్తవ పరిస్థితులపై కనీస అవగాహన లేదని ఆయన మండిపడ్డారు. భారతదేశ విస్తృతి మీకు తెలియదు..!సదస్సులో ఒక నార్వే పాత్రికేయుడు భారత్‌లో మానవ హక్కులు, మీడియా స్వేచ్ఛపై ప్రశ్నించడంతో వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. ఈ క్రమంలో సిబి జార్జ్ స్పందిస్తూ.. "భారతదేశం ఎంతటి విస్తృతమైనదో, ఇక్కడి భిన్నత్వం ఎలాంటిదో విదేశాల్లోని చాలా మందికి అస్సలు అర్థం కావడం లేదు. కేవలం ఢిల్లీ నగరంలోనే ఇంగ్లీష్, హిందీతో పాటు వివిధ ప్రాంతీయ భాషలకు చెందిన కనీసం 200 పైగా టీవీ ఛానళ్లు ఉన్నాయి. ప్రతిరోజూ సాయంత్రం ఎన్ని వందల బ్రేకింగ్ న్యూస్ కథనాలు వస్తాయో తెలుసా? ఇంతటి భారీ మీడియా నెట్‌వర్క్ ఉన్న దేశం గురించి తెలియని వారు.. ఎవరో మూడో పక్షం ఇచ్చే నివేదికలపై ఆధార పడుతున్నారు" అని విమర్శించారు. కొన్ని అంతర్జాతీయ స్వచ్ఛంద సంస్థలు ఇచ్చే పక్షపాత నివేదికల ఆధా రంగా అంతర్జాతీయంగా భారత్‌పై తప్పుడు అభిప్రాయాలను సృష్టిస్తున్నారని ఆయన ఆరోపించారు. "ఎక్కడో ఉన్న, దేనికీ పనికిరాని అజ్ఞానపు ఎన్‌జీఓలు ప్రచురించే ఒకటి రెండు నివేదికలను చదివి.. భారతదేశం గురించి ఏమీ తెలియకుండా ఇక్కడికి వచ్చి ప్రశ్నలు అడుగుతుంటారు" అంటూ జార్జ్ తన అసంతృప్తిని వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగమే మాకు రక్ష..దేశంలో ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు, చట్టపరమైన రక్షణలు కల్పించడంలో భారత రాజ్యాంగబద్ధమైన వ్యవస్థ అత్యంత పటిష్టంగా అధికారి గుర్తు చేశారు.

# రేప్ నిందితుడు విడుదల.. పూల దండలు వేసి, భుజాలపై మోసుకెళ్లి భారీ కాన్వాయ్‌తో ఊరేగింపు



న్యూఢిల్లీ :అతడు ఓ లా స్టూడెంట్‌పై అత్యాచారానికి పాల్పడ్డారనే ఆరోపణలతో అరెస్టయ్యాడు. 9 నెలల తర్వాత బెయిల్ రావడంతో జైలు నుంచి విడు దలయ్యాడు. ఈ కేసులో అతడు బెయ ఎల్‌పై వస్తే.. నిర్దోషిగా వచ్చాడన్నంత హడావుడి చేశారు అనుచరులు. భారీగా ఎత్తున స్వాగతం పలికి అతడి మెడలో దండులు వేసి ఊరేగి ంచారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. ఇది వివాదం కావడంతో పోలీసులు దర్యాప్తు చేపట్టారు .బెయిల్‌పై జైలు నుంచి విడుదలైన అత్యాచార నిందితుడికి అతడి అనుచరులు ఘన స్వాగతం పలికారు. అతడికి పూల దండులు వేసి, మేళతాళాలతో భుజాలపై మో సుకుని ఊరేగించారు. కొందరైతే ఏకంగా నిందితుడి పాదాలను తాకి ఆశీర్వాదం తీసు కున్నారు. రేప్ కేసులో నిందితుడు బెయిల్‌పై విడుదలైతే.. దేశం కోసం జైలుకెళ్లినట్టు అతడికి ఘనంగా స్వాగతం పలికి రోడ్ షో నిర్వహి ంచిన ఘటన ఉత్తర్ ప్రదేశ్ లోని ఘాజి యాబాద్‌లో చోటుచేసుకుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. దీనిపై యూపీలో తీవ్ర దుమారం రేగుతోంది. వివరాల్లోకి వెళ్తే.. లా విద్యార్థినిపై అత్యాచారం ఆరోపణలతో హిందూ వాహిని మాజీ సభ్యుడు సుశీల్ ప్రజాపతిని తొమ్మిది నెలల కిందట అరెస్ట్ చేశారు. ఈ కేసులో అత డికి బెయిల్ రావడంతో.. సోమవారం జైలు నుంచి విడుదలయ్యాడు. దీంతో అతడి అను చరులు హంగామా చేశారు. మెడలో దండలు వేసి స్వాగతం పలికి.. ఊరేగింపుగా తీసు కెళ్లారు. భారీ కాన్వాయ్‌తో విజయోత్సవ ర్యాలీ మాదిరిగా కరచాలనాలు చేస్తూ.. విక్టరీ సింబల్ చూపిస్తూ ముందుకు సాగాడు. ఈ సందర్భంగా పలువురు అతడి కాళ్లు మొక్కే ప్రయత్నం చేయడం గమనార్హం. ఈ తంతగాన్ని పలువురు తమ మొబైల్ ఫోన్‌లలో రికార్డు చేయడానికి ప్రయత్నించారు. తనకు తెలిసిన లాయర్‌ను పరిచయం చేస్తానని నమ్మించి, లా విద్యార్థినిని సుశీల్ ప్రజాపతి ఓ ఫ్లాట్‌కు తీసుకెళ్లి ఆమెపై అత్యాచారం చేశాడనేది ఆరోపణ. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసు కేసు నమోదుచేసి, అతడ్ని అరెస్ట్ చేశారు. చివరకు 9 నెలల తర్వాత కోర్టు బెయిల్ ఇవ్వడంతో విడుదలయ్యాడు. కానీ, ఈ సమయంలో అతడి అనుచరులు చేసిన అతిపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో పోలీసులు స్పందించారు. మద్దతుదారులు నిందితుడిపై పూలు కురిపిస్తూ, వాహనాల కాన్వాయ్‌లో పాల్గొంటున్నట్లు చూపిస్తున్న వైరల్ వీడియోలపై తాము దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు. కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అయితే, గతంలో ఇటువంటి ఉన్నాయి.

బుధవారం,
మే 20, 2026
నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY



# మహిళా రూపంలో దర్శనమిచ్చే హనుమ - ప్రపంచంలోనే ఏకైక క్షేత్రం- గిరిజాబంధ్ మందిర్ విశేషాలివే!







సాధారణంగా హనుమంతుడు అన్ని ఆలయాల్లో ఒంటరిగానే దర్శమిస్తాడు. వేద విద్యాభ్యాసం కోసం సువర్చలను వివాహం చేసుకున్నప్పటికీ హనుమ ఎక్కడ సతీ సమేతంగా కూడా దర్శనమివ్వడు. హనుమ ప్రతిచోటా బ్రహ్మచారి గా, పురుష రూపంలోనే పూజలందుకుంటాడు. కానీ, ఒక చోట మాత్రం హనుమంతుడు మహిళా రూపంలో భక్తులకు దర్శనమిస్తాడు.

**'మాతా హనుమాన్' మందిర్**

ఆజన్మ బ్రహ్మచారి అయిన హనుమను మహిళా రూపంలో అలంకరించి 'మాతా హనుమాన్'గా పూజించే ఆలయమే 'గిరిజాబంధ్ హనుమాన్' క్షేత్రం. ప్రపంచంలో హనుమ మహిళా రూపంలో దర్శనమిచ్చే ఏకైక క్షేత్రంగా ప్రసిద్ధి చెందిన ఈ ఆలయం ఛత్తీస్‌గఢ్‌లోని రతన్‌పూర్‌లో ఉంది. ఈ ఆలయంలో హనుమంతుడు మహిళా రూపంలో భక్తులకు దర్శనమిస్తాడు. సుమారు 10,000 సంవత్సరాల ప్రాచీన చరిత్ర కలిగిన ఈ ఆలయ స్థల పురాణం గురించి తెలుసుకుందాం.

**ఆసక్తి కలిగించే హనుమ స్వరూపం**

హనుమంతుడు అనగానే మనకు గుర్తొచ్చే పరాక్రమ రూపానికి భిన్నంగా, మాతృత్వంతో కూడిన మహిళా రూపంలో స్వామి దర్శనమివ్వడం నిజంగా విశేషం. ఛత్తీస్‌గఢ్‌లోని రతన్ పూర్ మహా మాయా దేవి క్షేత్రంగా ప్రసిద్ధి చెందింది. అటువంటి శక్తి పీఠం ఉన్న చోట హనుమంతుడు కూడా మహిళా రూపంలో ఉండవెనుక చరిత్ర ఉంది. అదేమిటో చూద్దాం.

**స్థల పురాణం**

పూర్వం ఈ ప్రాంతాన్ని పరిపాలించే పృథ్వీదేవ జు అనే రాజుకు కర్మ వశాత్తు కుష్ఠ వ్యాధి సోకింది. అప్పుడు ఆ రాజు కుష్ఠ వ్యాధి నుంచి విముక్తి కోసం హనుమంతుని ప్రార్థిస్తాడు. కొన్ని రోజుల తర్వాత హనుమంతుడు రాజుకు స్వప్నంలో కనిపించి, తన విగ్రహం ఉన్న ఉనికిని తెలుపుతాడు. హనుమ తన విగ్రహాన్ని వెతికి తీసుకు వచ్చి ఆలయాన్ని నిర్మించమని రాజును ఆదేశించాడంట. హనుమ చెప్పిన ప్రకారం పృథ్వీ రాజు సైన్యాన్ని పంపించి వెతికించగా హనుమ చెప్పిన ప్రదేశంలో మహిళా రూపంలో ఉన్న విగ్రహం లభించిందంట!

**విగ్రహ ప్రతిష్ఠ చేసి ఆలయం నిర్మించిన పృథ్వీరాజు**

సైన్యం తెచ్చిన విగ్రహాన్ని చూసి పృథ్వీరాజు ముందు కొంత ఆశ్చర్యపోయినా, హనుమంతుని లీలావిశేషాలపై ఉన్న నమ్మకంతో గొప్ప ఆలయాన్ని నిర్మించి మహిళా రూపంలో వానరవీరుని విగ్రహాన్ని ప్రతిష్ఠించాడంట! ఆనాటి నుంచి ఈనాటి వరకు హనుమ ఈ గిరిజాబంధ్ ఆలయంలో మహిళా రూపంలోనే పూజలందుకుంటున్నాడు.

**ఆలయ విశేషాలు**

గిరిజాబంధ్ హనుమాన్ ఆలయంలో మహిళా రూపంలో ఉన్న ఆంజనేయ స్వామి భుజాల మీద రామలక్ష్మణులు ఉంటారు. ఆలయంలో హనుమ మూలమూర్తి మహిళ ధరించే కుంకుమ, ముక్కుపుడక, కొంగు తదితర అలంకరణలతో శక్తిస్వరూపిణిగా దర్శనమివ్వడం విశేషం. స్వామి పాదాల కింద అహిరావణుడు, అణచి వేయబడి ఉంటారు.

**పూజోత్సవాలు**

గిరిజాబంధ్ హనుమాన్ ఆలయంలో ప్రతి రోజూ ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం త్రికాల పూజలు జరుగుతాయి. మంగళవారం, శనివారం స్వామికి ప్రత్యేక అభిషేకాలు, హారతులు నిర్వహిస్తారు. ఇక శ్రీరామనవమి, హనుమజ్జయంతి వంటి పర్వదినాలు ఇక్కడ పెద్ద ఎత్తున నిర్వహిస్తారు.

**దర్శన ఫలం**

హనుమంతుడు మహిళా రూపంలో దర్శనమిచ్చే ఈ ఆలయంలో స్వామికి సింధూర పూజ జరిపించుకోవడం వల్ల సకల శుభాలు చేకూరుతాయని విశ్వాసం. అలాగే ఆంజనేయ స్వామికి ప్రీతికరమైన తమలపాకు పూజ చేయించడం వల్ల కార్యసిద్ధి, శత్రుజయం కలుగుతాయని అంటారు. సంతానం లేని వారు, మొండి వ్యాధులతో బాధపడేవారు గిరిజాబంధ్ హనుమాన్ ఆలయంలో మహిళా రూపంలో ఉన్న ఆంజనేయ స్వామిని దర్శించుకుంటే సత్వర ఫలితం ఉంటుందని భక్తుల నమ్మకం.

**ఎలా చేరుకోవాలి?**

ఛత్తీస్‌గఢ్‌లోని రతన్‌పూర్?లో కొలువైన గిరిజాబంధ్ హనుమాన్ ఆలయానికి చేరుకోవడానికి రాష్ట్రం నలుమూలల నుంచి మెరుగైన రవాణా సదుపాయాలున్నాయి.
మనం కూడా గిరిజాబంధ్ హనుమాన్ ఆలయాన్ని దర్శించి ఆరోగ్య ఐశ్వర్యాలు పొందుదాం. జై శ్రీరామ్!
ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం

# కాకతీయుల కళా వైభవానికి అద్దం 'కూసుమంచి గణపేశ్వర' క్షేత్రం- ఒక్క దర్శనంతో కొండంత ఆపదలు దూరం!







మహాదేవుడు వెలసిన ఆలయాలు తెలుగు రాష్ట్రాల్లో కోకొల్లలుగా ఉన్నప్పటికీ కొన్ని ఆలయాల చారిత్రక నేపథ్యం కారణంగా అవి ఎంతో ప్రసిద్ధి చెందాయి. పిలిస్తే పలికే దైవం శివుడు. కాసిని నీళ్లతో అభిషేకం చేస్తే చాలు వరాలిచ్చే దైవం భోళాశంకరుడు. తన భక్తులను ఆపదల నుంచి గట్టెక్కించే ఈశ్వరునికి ఎందరో రాజులు ఆలయాలు నిర్మించి తమ భక్తిని చాటుకున్నారు. అలంటి ఓ చారిత్రక ప్రసిద్ధి చెందిన ఓ ఆలయం గురించి ఈ కథనంలో తెలుసుకుందాం.శివ భక్తులు ఈ రాజులుకాకతీయుల కాలంలో శివాలయాల నిర్మాణం విస్తృతంగా జరిగింది. కాకతీయ రాజులు శివ భక్తులు కావడంతో, అనేక ప్రాంతాల్లో శివాలయాలను నిర్మించి ఆ ఈశ్వరునిపై తమ భక్తి శ్రద్ధలను చాటుకున్నారు. కాకతీయులు శివాలయాలను, ఆ ఆలయాల్లో ప్రతిష్ఠించిన శివలిం గాలను తమ దైన శైలిలో రూపొందించారు. అందువలన ఆ ఆలయాలను చూడగానే అవి కాకతీయుల కాలం నాటివని చెప్పవచ్చు. ఆ విధంగా కాకతీయుల నిర్మాణశైలిలో ఆకట్టుకునే శివాలయమే కూసుమంచి శివాలయం. అలనాటి కాకతీయుల వైభవాన్ని చాటే ఈ ఆలయ విశేషాలు చూద్దాం. కూసుమంచి శివాలయం ఎక్కడుంది? కాకతీయులు నిర్మించిన ఆలయాలు ఆధ్యాత్మిక కేంద్రాలుగా ఈనాటికీ విరాజిల్లుతున్నాయి. అలాంటి క్షేత్రాలలో తెలంగాణ రాష్ట్రంలో ఖమ్మం జిల్లాలో వెలసిన 'కూసుమంచి' శివాలయం కూడా ఒకటి. ఈ ఆలయాన్ని గణపతిదేవుడు నిర్మించినట్టు ఆలయంలో లభించే శాసనాల ఆధారంగా తెలుస్తోంది.విజయాలకు కృతజ్ఞతగాకూసుమంచి రామలి ంగేశ్వర స్వామి ఆలయాన్ని 11-12వ శతాబ్దంలో కాకతీయ రాజులు నిర్మించారు. కాకతీయుల రాజైన గణపతి దేవునికి శివుడంటే అపారమైన భక్తి. యుద్ధాలలో తనకి అనేక విజయాలను కట్టబెట్టిన స్వామి వారి పట్ల కృతజ్ఞతతో ఆయన ఈ ఆలయాన్ని నిర్మించినట్టు చెబుతారు. గణపతిదేవుడు కాలంలో కూసుమంచి రామలింగేశ్వరస్వామిగా పూజలందుకున్న శివుడు, గణపతిదేవుని తరువాతి కాలంలో ఆయన పేరును కలుపుకుని 'గణపేశ్వర స్వామి'గా ప్రసిద్ధిచెందాడు.ఆలయ నిర్మాణ శైలిగణపేశ్వరాలయం కూసుమంచి బస్ స్టాండ్ నుండి 1.7 కి.మీ దూరంలో ఉంది. కాకతీయులు రాజ్య అవసరాల కోసం, ఆధ్యాత్మిక ప్రశాంతత కోసం నిర్మించిన ఆలయాలలో ఒకానొక పురాతన చారిత్రక ఆధారమే ఈ కూసుమంచి గణపేశ్వరాలయం. ఈ ఆలయంలో ప్రకటితమయ్యే కాకతీయుల శిల్పరీతి అతి ప్రాచీనమైనదే కాకుండా అత్యంత విశిష్టమైనది కూడా! ఈ ఆలయ నిర్మాణంలో సిమ్మెంటు సున్నం వంటి పదార్థాలు వాడకుండా కేవలం రాళ్లను అనుసంధానం అంటే ఇంటర్ లాకింగ్ విధానంలో నిర్మించడం విశేషం. పెద్ద పెద్ద రాళ్లకు గాడులూ, కూసాలు పద్ధతిలో బిగింపు చేయడం ద్వారా ఆలయాన్ని మొత్తం నిర్మించారు.ఆలయ విశేషాలుగణపేశ్వర ఆలయం అలనాటి కాకతీయుల వైభవానికి ప్రతీకగా నిలుస్తుంది. రాతి పలకల వేదికను ఒకదానిపై ఒకటి వరుసలుగా పేరుస్తూ ఆలయాన్ని నిర్మించడం విశేషం. ఆలయంలోని స్తంభాలను కూడా అదే తరహాలో ఒక దానిపై ఒకటి నిలుపుతూ వారు చేసిన నిర్మాణం అద్భుతం. ఎటువంటి ఆధునిక నిర్మాణ పరికరాలు లేని ఆ రోజుల్లో ఇంతటి గొప్ప నిర్మాణం చేసిన ఖ్యాతి కాకతీయులకు దక్కుతుంది. గర్భాలయంలోని ప్రతిష్ఠించిన అందమైన శివలింగం కాకతీయుల శిల్పకళా వైభావానికి అద్దం పడుతున్నాయి.ఇతర ఉపాలయాలుగర్భాలయంలో గణపేశ్వర స్వామిని దర్శించిన అనంతరం ఆలయ ప్రాంగణంలో కొలువైన ఇతర ఉపాలయాలు కూడా భక్తులు దర్శించుకుంటారు. ప్రసిద్ధి చెందిన ఈ ఆలయ ప్రాంగణంలో పార్వతీదేవి, గణపతి, సుబ్రహ్మణ్య స్వామి వారికి కూడా ఉపాలయాలున్నాయి. ఇక క్షేత్ర పాలకుడైన హనుమంతుని ఆలయం కూడా ఆలయ ప్రాంగణంలోనే ఉంది. ఆధ్యాత్మిక ఆనందంచుట్టూ కొండలు, ప్రకృతి సౌందర్యం మధ్య నెలకొని ఉండే ఈ ఆలయం ఆధ్యాత్మిక అనుభూతితో పాటు ఆహ్లాదాన్ని కూడా పంచుతుంది. అందుకే ఈ ఆలయం ఆధ్యాత్మికంగానే కాకుండా చారిత్రక పర్యాటక చెందింది.పూజోత్సవాలుశివుడికి సోమవారం అంటే ఇష్టం కనుక ఇక్కడ ఈ రోజున ప్రత్యేక పూజలు జరుగుతాయి. భక్తుల రద్దీ కూడా సోమవారం రోజు ఎక్కువగా వుంటుంది. ఇక గణపేశ్వరం క్షేత్రంలో ప్రధాన పండుగ మహాశివరాత్రి. 'మహాశివరాత్రి' సందర్భంగా ఇక్కడ విశేష పూజలు ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తుంటారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రాంతం నుంచే కాకుండా ఆంధ్రప్రాంతం నుంచి కూడా భక్తులు విశేషంగా తరలి వస్తారు. ఇక కార్తిక మాసం నెల రోజుల పాటు ఆలయంలో దీపోత్సవాలు జరుగుతాయి.ఎలా చేరుకోవాలి?తెలంగాణలోని ఖమ్మం పట్టణానికి దేశంలోని అన్ని ప్రాంతాల నుంచి రైలు, బస్సు సౌకర్యాలున్నాయి. ఖమ్మం నుంచి గణపేశ్వరం చేరుకోవడానికి బస్సులు, ప్రైవేట్ వాహనాలు అందుబాటులో ఉంటాయి.
ఒక్క దర్శనంతో కొండంత ఆపదలను కూడా తొలగించే దేవునిగా గణపేశ్వరుడు భక్తుల పాలిట కొంగుబంగారమై విరాజిల్లుతున్నాడు. గణపేశ్వర స్వామిని ఒక్కసారి దర్శించి పూజిస్తే కోరిన కోర్కెలు తీరుతాయని భక్తుల విశ్వాసం.మనం కూడా గణపేశ్వర స్వామిని దర్శించి అభీష్ట సిద్ధిని పొందుదాం. ఓం నమః శివాయముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది గా మీ వ్యక్తిగత విషయం.

# చిన్న వయసులోనే "చర్మం ముడతలు" పడుతోందా? - కారణాలు ఇవే కావచ్చట!



కొంతమందికి చిన్నవయసులో ముఖం ముడతలు పడుతుంది. దీనివల్ల వారు వయసు మళ్లిన వారిలా కనిపిస్తుంటారు. ముఖంపై ముడతలు రావడానికి కాలుష్యం, ఒత్తిడి, పోషకాహార లోపం ఇలా ఏదైనా కారణం కావచ్చంటున్నారు నిపుణులు. వీటికి తోడు మనం రోజు చేసే కొన్ని చిన్న చిన్న పొరపాట్లు కూడా ముడతలకు కారణమవుతాయని చెబుతున్నారు. మరి, అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం !మోతాదుకు మించి వద్దు : షుగర్ ఎక్కువగా తీసుకోవడం వల్ల కొంతమ ందిలో చర్మం ముడతలు పడుతుందని చెబుతు న్నారు. మోతాదుకు మించి షుగర్ తీసుకోవడం వల్ల చర్మం మృదుత్వాన్ని కోల్పోయి ముడతలు పడడం మొదలవుతుందని వివరిస్తున్నారు. శరీరంలోని అన్ని చక్కెర స్థాయిలు పెరిగినప్పుడు ఈ ప్రక్రియ వేగవంతమవుతుం దని పేర్కొంది.'అపరాధ భావం'తో బాధ పడుతున్నారా? - అతిగా ఆలోచించొద్దంటున్న నిపుణులు!వాటిని పూర్తిగా దూరం పెట్టద్దు : చర్మం అందంగా, మృదువుగా కనిపించడానికి తగిన పరిమాణంలో ఆరోగ్యకరమైన కొవ్వులు కూడా అవసరమని నిపుణులు చెబుతున్నారు. అయితే, చాలా మంది బరువు పెరుగుతామన్న భయంతో కొవ్వు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉంటారని.. ఫలితంగా, వీటి ద్వారా లభించే ఒమేగా -3 ఫ్యాటీ యాసిడ్స్ శరీరానికి అందవని పేర్కొంటున్నారు. ఈ యాసిడ్స్ చర్మం యవ్వనంగా ఉండేందుకు, మెదడు చురుగ్గా పని చేయడానికి, గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయని సూచిస్తున్నారు. అందుకే, ఆరోగ్యకరమైన కొవ్వు పదార్థాలనూ అవసరమైన మేరకు ఆహారంలో చేర్చుకోవాలని సలహా ఇస్తున్నారు. ముఖ్యంగా ఒమేగా-3, ఒమేగా-6 పాలీ అన్‌శాచురేటెడ్ ఫ్యాటీ యాసిడ్లు.. చర్మంలోని వాపును తగ్గించి దృఢమైన, యవ్వనమైన ఛాయను ఇస్తాయని పేర్కొంది.ఒక పక్కకే నిద్రపోతున్నారా?: ఒక్కోసారి నిద్రపోయే విధానం కూడా చర్మం ముడతలు పడడానికి కారణం కావచ్చని నిపుణులు చెబుతున్నారు. చాలా మందికి ఒక పక్కకే తిరిగి పడుకునే అలవాటు ఉంటుంది. ఇలా రోజూ ఒకే దిశలో నిద్రపోవడం వల్ల ఆ వైపు ఉన్న చర్మం మృదుత్వాన్ని కోల్పోతుందని పేర్కొంటున్నారు. కొంతమంది చెంపలను దిండుకు ఆనించి పడుకుంటారు. అలాకాకుండా తలను ఆన్చి నిద్రపోవాలని సూచిస్తున్నారు. ఎందుకంటే, తలగడ వల్ల ముఖ చర్మం ఒత్తిడికి గురై ముడతలు పడే ఉంటుందని తెలియజేస్తున్నారు.బ్రాండ్ ఒక్కటే సరిపోదు : మనలో చాలా మంది సబ్బును కొనేటప్పుడు బ్రాండ్?ని బట్టి ఉపయోగిస్తుంటారు. అంతే కానీ, ఆ సబ్బు చర్మానికి సరిపడుతుందా లేదా అని మాత్రం ఆలోచించరు. ఇలా చేయడం వల్ల కూడా ఒక్కోసారి చర్మం ముడతలు పడే అవకాశం ఉంటుందంటున్నారు నిపుణులు. అందుకే, శరీరతత్వానికి సరిపోయే సబ్బును ఎంచుకోవాలని సూచిస్తున్నారు. ఈ విషయంలో అవసరమైతే సౌందర్య నిపుణులను సంప్రదించచర్మదుత్వాన్ని కోల్పోతుందని పేర్కొంటున్నారు. కొంతమంది చెంపలను దిండుకు ఆనించి పడుకుంటారు. అలాకాకుండా తలను ఆన్చి నిద్రపోవాలని సూచిస్తున్నారు. ఎందుకంటే, తలగడ వల్ల ముఖ చర్మం ఒత్తిడికి గురై ముడతలు పడే ఉంటుందని తెలియజేస్తున్నారు.బ్రాండ్ ఒక్కటే సరిపోదు : మనలో చాలా మంది సబ్బును కొనేటప్పుడు బ్రాండ్?ని బట్టి ఉపయోగిస్తుం మేలని సలహా ఇస్తున్నారు.: ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# "ఫిజియోథెరపీ" కోర్సుల్లో ప్రవేశాలకు నోటిఫికేషన్ - దరఖాస్తుకు చివరి తేదీ ఎప్పుడంటే?



అన్ని జబ్బులూ మందులతోనే నయం కావు. కొన్నింటికి మెడిసిన్స్?తో పాటు థెరపీ తప్పనిసరి. వివిధ సమస్యలతో సతమతమయ్యే వారు, నొప్పులతో ఇబ్బందులు పడుతున్నవారు త్వరగా ఉపశమనానికి ఫిజియోథెరపీని ఆశ్రయిస్తున్నారు. ఇప్పుడీ నైపుణ్యం ఉన్నవారికి డిమాండ్ పెరుగుతోంది. ఈ ఫిజియోథెరపీ కోర్సులను జాతీయ స్థాయిలో పలు సంస్థలు అందిస్తున్నాయి. ఇవన్నీ కామన్ ఎంట్రెన్స్ ద్వారా అడ్మిషన్లు కల్పిస్తున్నాయి. ఇటీవలే ఇందుకోసం నోటిఫికేషన్? వెలువడింది. మరి ఆ వివరాలేంటో ఈ స్టోరీలో తెలుసుకుందామా?కేంద్ర ప్రభుత్వంలోని మినిస్ట్రీ ఆఫ్ సోషల్ జస్టిస్ అండ్ ఎంపవర్‌మెంట్ ఆధ్వర్యంలో ఈ సంస్థలు నడుస్తున్నాయి. అందువల్ల మేటి బోధనతోపాటు మెరుగైన వసతులను ఆశించవచ్చు. అంతేకాక కోర్సు చివరిలో క్యాంపస్ రిక్రూట్?మెంట్ ద్వారా కొలువులు పొందొచ్చు. ఇంటర్? అర్హతతోనే వీటికి అప్లై చేసుకోవచ్చు. ఇందుకోసం నిర్వహించే ప్రవేశ పరీక్షను పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పర్సన్స్ విత్ ఫిజికల్ డిజెబిలిటీస్, న్యూదిల్లీ నిర్వహిస్తోంది.
కోర్సులవివరాలు :బ్యాచిలర్ ఆఫ్ ఆక్యుపేషనల్ థెరపీ (బీవోటీ)బ్యాచిలర్ ఆఫ్ ఫిజియోథెరపీ (బీపీటీ)బ్యాచిలర్ ఇన్ ఆడియాలజీ అండ్ స్పీచ్ లాంగ్వేజ్ పాథాలజీ (బీఏఎస్ఎల్‌పీ)
బ్యాచిలర్ ఇన్ ప్రోస్థటిక్స్ అండ్ ఆర్థోటిక్స్ (బీపీవో)బీఏఎస్ఎల్‌పీ కోర్సు ఇంటర్న్‌షిప్?తో కలిపి నాలుగు సంవత్సరాలు. మిగతా కోర్సుల వ్యవధీ నాలుగేళ్లే. బీపీవో కోర్సుకు మాత్రం అదనంగా 6 నెలల ఇంటర్న్‌షిప్ చేయాల్సి ఉంటుంది. బీవోటీ, బీపీటీ కోర్సులకు మాత్రం కాల వ్యవధి సంవత్సరం. ఈ సమయంలో స్టైపెండ్ చెల్లిస్తారు.కోర్సులను అందించే సంస్థలు :నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ లోకోమోటివ్ డిజెబిలిటీస్, కోల్‌కతా
నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఎంపవర్‌మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ మల్టిపుల్ డిజటటబిలిటీస్, చెన్నై
పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పర్సన్స్ విత్ ఫిజికల్ డిజెబిలిటీస్, న్యూదిల్లీస్వామీ వివేకానంద నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రిహాబిలిటేషన్ ట్రెయినింగ్ అండ్ రిసెర్చ్, కటక్
అలీ యవర్ జంగ్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్పీచ్ అండ్ హియరింగ్ డిజెబిలిటీస్, కోల్‌కతాఅలీ యవర్ జంగ్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్పీచ్ అండ్ హియరింగ్ డిజెబిలిటీస్, సికింద్రాబాద్అలీ యవర్ జంగ్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్పీచ్ అండ్ హియరింగ్ డిజెబిలిటీస్, ముంబయిసీఆర్‌సీ, పట్నాసీఆర్‌సీఎస్ఆర్ఈ, గువాహటి
పరీక్ష విధానం :ఎగ్జామ్ 100 మార్కులకు ఉంటుంది. వ్యవధి ఒక గంట. ప్రతి ప్రశ్నకు ఒక మార్కు. మొత్తం వంద ఆబ్జెక్టివ్ ప్రశ్నలు వస్తాయి. ప్రశ్నాపత్రంలో నాలుగు విభాగాలు ఉంటాయి. ప్రశ్నలన్నీ ఇంటర్? సిలబస్ నుంచే వస్తాయి. నెగిటివ్ మార్కు లేవు.ముఖ్య వివరాలు :అర్హతలు :బైపీసీ పూర్తి చేసినవారు అన్ని కోర్సులకు అర్హులు. కానీ కొన్ని సంస్థలు మాత్రం ఎంపీసీ పూర్తిచేసిన విద్యార్థులకు అవకాశం కల్పిస్తున్నాయి. బీఏఎస్ఎల్‌పీ కోర్సుకు మాత్రం ఎంపీసీ, బైపీసీ పూర్తి చేసినవారూ దరఖాస్తు చేయవచ్చు. ఏ సంస్థకైనా, ఏ కోర్సుకైనా ఓబీసీ, జనరల్ విభాగాలకు చెందినవారికి కనీసం యాభై శాతం మార్కులు సాధించాలి. దివ్యాంగులు, ఎస్సీ, ఎస్టీలకు మాత్రం మార్కుల శాతంలో రిలాక్సేషన్ ఉంటుంది. డిసెంబర్ 31, 2026 నాటికి 17 సంవత్సరాలు పూర్తి కావాలి. గరిష్ఠ వయసు నిబంధన లేదు.ర్సన్స్ విత్ మల్టిపుల్ డిజటటబిలిటీస్, చెన్నై
పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పర్సన్స్ విత్ ఫిజికల్ డిజెబిలిటీస్, న్యూదిల్లీస్వామీ వివేకానంద నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రిహాబిలిటేషన్ ట్రెయినింగ్ అండ్ రిసెర్చ్, కటక్
అలీ యవర్ జంగ్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్పీచ్ అండ్ హియరింగ్ డిజెబిలిటీస్, కోల్‌కతాఅలీ యవర్ జంగ్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్పీచ్ అండ్ హియరింగ్ డిజెబిలిటీస్, సికింద్రాబాద్అలీ యవర్ జంగ్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్పీచ్ అండ్ హియరింగ్ డిజెబిలిటీస్, ముంబయిసీఆర్‌సీ,
పరీక్ష విధానం :ఎగ్జామ్ 100 మార్కులకు ఉంటుంది. వ్యవధి ఒక గంట. ప్రతి ప్రశ్నకు ఒక మార్కు. మొత్తం వంద ఆబ్జెక్టివ్ ప్రశ్నలు వస్తాయి. ప్రశ్నాపత్రంలో నాలుగు విభాగాలు ఉంటాయి. ప్రశ్నలన్నీ ఇంటర్? సిలబస్ నుంచే వస్తాయి. నెగిటివ్ మార్కు లేవు.ముఖ్య వివరాలు :అర్హతలు :బైపీసీ పూర్తి చేసినవారు అన్ని కోర్సులకు అర్హులు. కానీ కొన్ని సంస్థలు మాత్రం ఎంపీసీ పూర్తిచేసిన విద్యార్థులకు అవకాశం కల్పిస్తున్నాయి. బీఏఎస్ఎల్‌పీ కోర్సుకు మాత్రం ఎంపీసీ, బైపీసీ పూర్తి చేసినవారూ దరఖాస్తు చేయవచ్చు. ఏ సంస్థకైనా, ఏ కోర్సుకైనా ఓబీసీ, జనరల్ విభాగాలకు చెందినవారికి కనీసం యాభై శాతం మార్కులు సాధించాలి. దివ్యాంగులు, ఎస్సీ, ఎస్టీలకు మాత్రం మార్కుల శాతంలో రిలాక్సేషన్ ఉంటుంది. డిసెంబర్ 31, 2026 నాటికి 17 సంవత్సరాలు పూర్తి కావాలి. గరిష్ఠ

# అఫ్ఘాన్‌తో టెస్ట్, వన్డే సిరీస్‌కు భారత జట్టు ప్రకటన.. రాహుల్‌కు ప్రమోషన్.. పంత్‌కు షాక్..!

ఐపీఎల్ 2026 ముగిసిన వెంటనే జూన్ 6 నుంచి భారత్ వేదికగా అఫ్ఘానిస్థాన్‌తో జరగబోయే ఏకైక టెస్టు, మూడు వన్డేల సిరీస్ కోసం భారత సెలక్టర్లు టీమ్‌ను ప్రకటించారు. రెండు ఫార్మాట్లలోనూ టీమిండియా సారథిగా శుభ్‌మన్ గిల్‌ను ఎంపిక చేశారు. స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రాకు పూర్తి విశ్రాంతి ఇవ్వగా, సీనియర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, హార్దిక్ పాండ్యాలు వన్డే జట్టులోకి రీఎంట్రీ ఇచ్చారు. సీనియర్ పేసర్ మహమ్మద్ షమీని ఈసారి కూడా పరిగణనలోకి తీసుకోలేదు.ఐపీఎల్ 2026 పూర్తయిన తర్వాత టీమిండియా ఆటగాళ్లు మళ్లీ అంతర్జాతీయ మ్యాచ్‌లలో బిజీ కానున్నారు. ఐపీఎల్ 2026 ఫైనల్ మే 31న జరగనుంది. ఇది జరిగిన వారంలోపే టీమిండియా.. అఫ్ఘానిస్థాన్‌తో టెస్ట్, వన్డే సిరీస్ ఆడనుంది. జూన్ 6 నుంచి భారత్ వేదికగా ఈమ్యాచ్‌లు జరుగుతాయి. ఈ మేరకు ఇందుకు సంబంధించి భారత సీనియర్ పురుషుల సెలక్షన్ కమిటీ.. జట్లను ఎంపిక చేసింది. వన్డే, టెస్ట్ సిరీస్‌లో శుభ్‌మన్ గిల్ సారథ్యంలో భారత్ బరిలోకి దిగనుంది.గత కొన్ని నెలలుగా విరామం లేకుండా క్రికెట్ ఆడుతున్న భారత స్టార్ పేసర్



జస్‌ప్రీత్ బుమ్రాకు.. ఈ సిరీస్‌ల నుంచి విశ్రాంతి ఇచ్చారు. భారత్ తరఫున కేవలం వన్డేలు మాత్రమే ఆడుతున్న రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వన్డే సిరీస్‌కు ఎంపికయ్యారు. హార్దిక్ కూడా వన్డే సిరీస్‌కు ఎంపియ్యాడు. అయితే రోహిత్‌తో పాటు హార్దిక్ పాండ్యా ఫిట్‌నెస్ నిరూపించుకోవాల్సి ఉంటుంది. మహమ్మద్ షమీని మరోసారి సెలక్టర్లు పరిగణలోకి తీసుకోలేదు. ఇక హర్ష్ దూబె, గుర్నూర్ బ్రార్, ప్రిన్స్ యాదవ్, మానవ్ సుతార్ తొలిసారిగా భారత జట్టులో చోటు దక్కించుకున్నారు. టెస్ట్ వైస్ కెప్టెన్‌గా కేఎల్ రాహుల్‌కు ప్రమోషన్ వచ్చింది. రిషభ్ పంత్ టెస్ట్ జట్టులో చోటు దక్కించుకున్నా.. వైస్ కెప్టెన్సీ మాత్రం కోల్పోయాడు.భారత్– అఫ్ఘానిస్థాన్ సిరీస్ షెడ్యూల్ ఏకైక టెస్టు : జూన్ 6–10 (చండీగఢ్, ముల్లాన్‌పూర్) తొలి వన్డే : జూన్ 14 (ధర్మశాల)రెండో వన్డే : జూన్ 17 (లఖ్‌నవూ) మూడో వన్డే : జూన్ 20 (చెన్నై) టెస్ట్ సిరీస్ కోసం భారత జట్టు ఇదే..

శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), యశస్వి జైశ్వాల్, కేఎల్ రాహుల్ (వైస్ కెప్టెన్), సాయి సుదర్శన్, రిషభ్ పంత్, దేవ్‌దత్ పడిక్కల్, వాషింగ్టన్ సుందర్, మహమ్మద్ సిరాజ్, కుల్‌దీప్ యాదవ్, నితీశ్ కుమార్ రెడ్డి, మానవ్ సుతార్, ప్రసిద్ధ్ కృష్ణ, గుర్నూర్ బ్రార్, ధ్రువ్ జురెల్, హర్ష్ దూబె.

వన్డే సిరీస్ కోసం టీమిండియా జట్టు..శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్, అర్ష్‌దీప్ సింగ్, ఇషాన్ కిషన్, హార్దిక్ పాండ్యా, నితీశ్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, కుల్‌దీప్ యాదవ్, ప్రసిద్ధ్ కృష్ణ, ప్రిన్స్ యాదవ్, గుర్నూర్ బ్రార్, హర్ష్ దూబె.

## ఇంకా ప్లే ఆఫ్స్ ఛాన్స్‌లు.. కానీ, ఆ ఒక్కటే మార్గం.. అలా జరగడం సాధ్యమే అంటారా..



ఐపీఎల్ 2026లో చెన్నై సూపర్ కింగ్స్ ప్లే ఆఫ్స్ ఛాన్స్‌లు దాదాపూ లేనట్టే అని చెప్పొచ్చు. కానీ.. ఏదైనా అద్భుతం జరిగితే సీఎస్కే ప్లే ఆఫ్స్‌లోకి వెళ్తుంది. సీఎస్కేకి ఈ సీజన్‌లో మిగిలింది కేవలం ఒకే ఒక్క మ్యాచ్ మాత్రమే. ఈ ఒక్క మ్యాచ్‌లో సీఎస్కే గెలిచినా 14 పాయింట్లే వస్తాయి. అలాంటి సందర్భంలో చెన్నై సూపర్ కింగ్స్ ప్లే ఆఫ్స్‌కు వెళ్లే అవకాశాలు మిగతా జట్ల చేతుల్లో ఉన్నాయి.సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై ఓటమి తర్వాత చెన్నై సూపర్ కింగ్స్ ప్లే ఆఫ్స్ ఛాన్స్‌లు దాదాపు లేనట్టే. కానీ, ఎక్కడో ఒక చిన్న ఆశ. ఆఖరి మ్యాచ్‌లో విజయం సాధించిన సీఎస్కేకు వచ్చేది 14 పాయింట్లే. ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించాలంటే 16 పాయింట్లు కావాలి. మరి సీఎస్కేకు 14 పాయింట్లు వచ్చినా ప్లే ఆఫ్స్‌కు వెళ్లే అవకాశం ఉంది. కాకపోతే అలా జరగాలంటే ఏదైనా మిరాకిల్ జరగాల్సిందే.చెన్నై సూపర్ కింగ్స్ ప్లే ఆఫ్స్‌కు చేరుకోవాలంటే గుజరాత్ టైటాన్స్‌తో జరిగే ఆఖరి మ్యాచ్‌లో ఘన విజయం సాధించాలి. ప్రస్తుతం 13 మ్యాచ్‌లలో 6 గెలిచిన చెన్నై సూపర్ కింగ్స్ 12 పాయింట్లతో ఆరో స్థానంలో కొనసాగుతోంది. మే 21న జరిగే తన ఆఖరి మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్‌ను చిత్తు చిత్తుగా ఓడించి 14 పాయింట్లు తెచ్చుకోవడమే కాకుండా నెట్ రన్‌రేట్‌ను మెరుగుపరుచుకోవాలి.

అదే సమయంలో పంజాబ్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్, ఢిల్లీ క్యాపిటల్స్, కోల్‌కతా నైట్ రైడర్స్ జట్లు తమ మిగిలిన మ్యాచ్‌లలో ఓడిపోవాలి. ఈ సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్, కోల్‌కతా నైట్ రైడర్స్ జట్లు 12 మ్యాచ్‌లే ఆడగా.. మిగతా అన్నీ 13 మ్యాచ్‌లు పూర్తి చేసుకున్నాయి. అంటే రాజస్థాన్, కేకేఆర్ తన చివరి రెండు మ్యాచ్‌లలో.. ఢిల్లీ, పంజాబ్ తమ చివరి మ్యాచ్‌లో ఓడిపోవాలి.

## మ్యాచ్‌లో హీటెడ్ మూమెంట్.. సంజూ శాంసన్ – క్లాసెన్ మధ్య మాటల యుద్ధం



సాఫీగా సాగుతున్న చెన్నై సూపర్ కింగ్స్ – సన్‌రైజర్స్ హైదరాబాద్ మ్యాచ్‌లో ఓ హీటెడ్ మూమెంట్ నెలకొంది. హెన్రిచ్ క్లాసెన్ అవుటైన తర్వాత గ్రౌండ్‌లోనే సంజూ శాంసన్‌తో మాటల యుద్ధానికి దిగాడు. నూర్ అహ్మద్ బౌలింగ్‌లో షాట్‌కి ప్రయత్నించిన హెన్రిచ్ క్లాసెన్‌ను సంజూ శాంసన్ అద్భుత స్టంప్ అవుట్‌తో పెవిలియన్‌కు పంపాడు. థర్డ్ అంపైర్ అవుట్ ఇచ్చిన తర్వాత సెలబ్రేషన్స్ చేసుకుంటున్న సంజూ శాంసన్ దగ్గరకు వెళ్లి మరీ క్లాసెన్ గొడవకు దిగాడు.

నువ్వా నేనా అన్నట్టు సాగిన చెన్నై సూపర్ కింగ్స్ – సన్‌రైజర్స్ హైదరాబాద్ మ్యాచ్‌లో ఓ చిన్న హీటెడ్ మూమెంట్ నెలకొంది. ఎప్పుడూ కూల్‌గా ఉండే సంజూ శాంసన్ .. గొడవలకు దూరంగా ఉండే హెన్రిచ్ క్లాసెన్ టెంపర్ కోల్పోయారు. డూ ఆర్ డై మ్యాచ్ కావడంతో ఈ ఇద్దరూ మధ్య ఓ హీటెడ్ ఆర్గ్యుమెంట్ నెలకొంది.చెపాక్ స్లో పిచ్‌పై మొదట బ్యాటింగ్ తీసుకున్న చెన్నై సూపర్ కింగ్స్ తాము అనుకున్నట్టే 175 పరుగులను క్రాస్ చేసి 180/7తో నిలిచారు. డ్యూ ప్రభావం లేని చెపాక్ పిచ్‌పై 181 పరుగులను ఛేదించడం సాహసం కూడిన పనే అని చెప్పొచ్చు. ఎప్పుడూ బ్యాట్‌తో చెలరేగే సన్‌రైజర్స్ బ్యాటర్లు తొలిసారి నిదానంగా ఆడుతూ సహనం కోల్పోకుండా పరుగులు చేస్తూ ముందుకు సాగారు.హెన్రిచ్ క్లాసెన్ క్రీజులోకి వచ్చిన తర్వాత మొత్తం సినారియోనే మారిపోయింది. అప్పటి వరకు స్పిన్‌ను ఎదుర్కోవడంలో అభిషేక్, ఇషాన్ కిషన్ ఇబ్బంది పడగా.. హెన్రిచ్ క్లాసెన్ అసాధ్యమైన షాట్లతో స్పిన్నర్లను దీటుగా ఎదుర్కొన్నాడు.

## ఓటమికి అసలు కారణం చెప్పిన అశ్విన్.. సన్‌రైజర్స్ ప్లేయర్లకు సెల్యూట్!



చెపాక్ స్టేడియం వేదికగా జరిగిన కీలక మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్ ఓడిపోయింది. అయితే, ఈ మ్యాచ్‌లో సీఎస్కే ఓటమికి ప్రధాన కారణం బౌలింగ్ లోపమేనని అశ్విన్ చెప్పాడు. తాను ముందుగా ఇచ్చిన పిచ్ రిపోర్ట్ ప్రకారం టాస్ గెలిచిన జట్టు బ్యాటింగే ఎంచుకుందని. కానీ.. పాత రోజులను గుర్తు చేసిన చెపాక్ పిచ్‌లో సీఎస్కే బౌలర్లు విఫలం కావడంతోనే మ్యాచ్ ఓడిపోయారని అశ్విన్ చెప్పాడు. అదే సమయంలో సన్‌రైజర్స్ పిచ్ పరిస్థితులను సరిగ్గా అర్థం చేసుకుందని అభినందించాడు.

చెన్నై సూపర్ కింగ్స్ – సన్‌రైజర్స్ హైదరాబాద్ మ్యాచ్‌లో ఇప్పుడు అందరూ మాట్లాడుతుంది చెపాక్ పిచ్‌పై. స్లో పిచ్‌పై సన్‌రైజర్స్ హైదరాబాద్ కమ్ బ్యాక్ ఇస్తే.. సీఎస్కే బౌలర్లు ఎందుకు కట్టడి చేయలేకపోయారు అనే వాదన వినిపిస్తోంది. అసలు నిజంగానే స్లో పిచ్ తయారు చేశారా? లేక పిచ్‌లో ఏమైనా మార్పులు వచ్చాయా? అన్న అనుమానాలు మొదలయ్యాయి. వీటన్నింటికీ సీఎస్కే మాజీ ప్లేయర్ రవిచంద్రన్ అశ్విన్ ప్రూఫ్‌లతో సహా క్లారిటీ ఇచ్చేశాడు. మ్యాచ్ ప్రారంభానికి ముందు పిచ్ రిపోర్ట్ గురించి అశ్విన్ మాట్లాడుతూ టాస్ గెలిచిన జట్టు బ్యాటింగ్ ఎంచుకోవాలని తాను చెప్పిన విషయాన్ని సమర్థించుకున్నాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో మ్యాచ్‌కి అది సరైన పిచ్ అని, కాకపోతే సన్‌రైజర్స్ బ్యాటర్లు పరిస్థితులను సరిగ్గా అర్థం చేసుకొని, గెలవాలనే పట్టుదలతో ఆడారంటూ.. ఆరెంజ్ ఆర్మీ ప్లేయర్లను అభినందించాడు.అయితే చెన్నై సూపర్ కింగ్స్ మ్యాచ్ ఎక్కడ ఓడిపోయిందో కూడా స్టాటిస్టిక్స్‌తో సహా అశ్విన్ వివరించాడు. సీఎస్కే – ఎస్ఆర్‌హెచ్ మ్యాచ్‌కు పిచ్ నెంబర్ 5ను ఈ సీజన్‌లో మూడోసారి ఉపయోగించారని చెప్పాడు. ఆ పిచ్‌పై బాల్ ఎంత స్లోగా వెళ్తుందంటే పాత చెపాక్ పిచ్‌ను ఇది గుర్తు చేస్తోందనే రిపోర్ట్‌ను తన పోస్ట్ కింద లింక్ చేశాడు. డ్వేన్ బ్రావో తన స్లోయర్ బాల్స్‌తో చెలరేగిన రోజులను తలపించేలా ఈ పిచ్ ఉంది.

అయితే.. ఈ మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్, చెన్నై సూపర్ కింగ్స్ కంటే పరిస్థితులను బాగా అర్థం చేసుకుని ఆడింది. ఈఎస్‌పీఎన్ గణాంకాల ప్రకారం.. సన్‌రైజర్స్ పేసర్లు వేసిన 102 బంతుల్లో 39 స్లోయర్లు.. అంటే దాదాపు 40 శాతం స్లో బాల్స్ వేశారు. ఆ స్లోయర్ డెలివరీలతో వారు నాలుగు వికెట్లు తీసుకోవడమే కాకుండా కేవలం 49 పరుగులే ఇచ్చారు. మరోవైపు సీఎస్కే పేసర్లు 72 బంతులు వేస్తే అందులో కేవలం 12 బంతులే స్లోయర్లు. అంటే 17 శాతం మాత్రమే.. పైగా వారు ఒక్క వికెట్ కూడా తీసుకోలేకపోయారు. ఆ బంతుల్లో 23 పరుగులు ఇచ్చారు.

మ్యాచ్ ఓడిపోవడానికి ఇదే ప్రధాన కారణమని అశ్విన్ రిపోర్ట్ చెబుతోంది.

## ఇషాన్ కిషన్ విజిల్ పోడు సెలబ్రేషన్స్.. ఇక ఇంటికెళ్లండంటూ సీఎస్కే ఫ్యాన్స్‌కు ఇచ్చిపడేశాడుగా!

చెపాక్ స్టేడియంలో ఇషాన్ కిషన్ అద్భుతంగా ఆడాడు. స్లో పిచ్‌లో నిదానంగా ఆడుతూ స్కోర్ బోర్డును ముందుకు తీసుకెళ్లిన ఇషాన్ కిషన్.. సరైన సమయంలో బౌండరీలు బాది సన్‌రైజర్స్ విజయాన్ని ఖాయం చేశాడు. విజయానికి ఆరు పరుగుల దూరంలో అవుటైన ఇషాన్ కిషన్ మ్యాచ్ అనంతరం విజిల్స్ కొడుతూ గ్రౌండ్‌లో సెలబ్రేట్ చేసుకున్నాడు. సీఎస్కే ఫ్యాన్స్ వైపు చూస్తూ విజిల్స్ కొట్టడమే కాకుండా.. ఇక ఇంటికెళ్లండి పోండి అంటూ చేతులు చూయించాడు.సన్‌రైజర్స్ హైదరాబాద్ పాకెట్ డైనమైట్ ఇషాన్ కిషన్ చెపాక్ స్టేడియంలో భారీగానే పేలాడు. స్లో పిచ్‌పై సన్‌రైజర్స్ చేతులెత్తేస్తోంది అన్నవాళ్లకి గట్టిగానే ఇచ్చిపడేశాడు. పిచ్ ఎలా ఉన్నా తమ జట్టు ఆడుతుందని ఇషాన్ కిషన్ మరోసారి నిరూపించాడు. చెపాక్‌లో చెన్నై సూపర్ కింగ్స్‌పై విన్నింగ్ నాక్ ఆడిన ఇషాన్ కిషన్.. మ్యాచ్ అనంతరం విజిల్ పోడు సెలబ్రేషన్స్‌తో విజయాన్ని ఎంజాయ్ చేశాడు.ఈ మ్యాచ్‌లో మూడో ఓవర్‌లో క్రీజులోకి వచ్చిన ఇషాన్ కిషన్ 19వ ఓవర్ వరకూ ఆడుతూనే ఉన్నాడు. ఇక విజయానికి ఆరు పరుగుల దూరంలో ఉన్నప్పుడు సిక్సర్‌కి ప్రయత్నించి బౌండరీ లైన్ దగ్గర దొరికిపోయాడు. 47 బంతులు ఆడిన ఇషాన్ కిషన్ ఏడు ఫోర్లు, మూడు సిక్సర్లతో 70 పరుగులు చేశాడు. చెపాక్ పిచ్‌లో, సన్‌రైజర్స్



హైదరాబాద్ ఒత్తిడిలో ఉన్న సమయంలోనూ ఇషాన్ కిషన్ అద్భుతంగా ఆడి మ్యాచ్‌ని గెలిపించాడు.అదే 19వ ఓవర్‌లో స్మరన్ రవిచంద్రన్ ఆఖరి బంతికి బౌండరీ బాదడంతో సన్‌రైజర్స్ హైదరాబాద్ విజయం సాధించింది. మ్యాచ్ గెలిచిన వెంటనే ఇషాన్ కిషన్ వెంటనే గ్రౌండ్‌లోకి పరిగెత్తుకుంటూ వచ్చి సెలబ్రేషన్స్ మొదలుపెట్టాడు. కాళ్లకున్న ప్యాడ్స్ కూడా తీయకుండానే గ్రౌండ్‌లోకి వచ్చిన ఇషాన్ కిషన్.. విజిల్స్ కొడుతూ సెలబ్రేషన్స్ చేసుకున్నాడు. స్టేడియంలో కూర్చున్న చెన్నై సూపర్ కింగ్స్ ఫ్యాన్స్ టార్గెట్‌గా విజిల్స్ కొడుతూనే ఉన్నాడు. మధ్యలో హోం సింబల్ పెట్టి విజిల్స్ కొట్టాడు. ఆ తర్వాత చేతులతో ఇక ఇంటికెళ్లండంటూ ఒకటికి పదిసార్లు చెబుతూనే సెలబ్రేషన్స్ చేసుకున్నాడు. ఇషాన్ కిషన్ అలా చేస్తుండటంతో సన్‌రైజర్స్ ప్లేయర్లు కూడా షాక్ అయ్యి నవ్వుతూ ఉన్నారు.ఈ మ్యాచ్ ఓటమితో చెన్నై సూపర్ దూరమైనట్టే అని చెప్పొచ్చు.

## హనుమ విహారిని మళ్లీ టార్గెట్ చేసిన ఫ్యాన్స్, పాపం ఈసారి తెలుగు కామెంటేటర్ కూడా గట్టిగా తగులుకున్నాడుగా!

సన్‌రైజర్స్ హైదరాబాద్ ఫ్యాన్స్ వర్సెస్ హనుమ విహారీ గొడవ రోజురోజుకూ ముదురుతోంది. ఫ్యాన్స్ హనుమ విహారీని టార్గెట్ చేస్తూ సోషల్ మీడియాలో ట్రోల్స్ చేస్తుంటే.. హనుమ విహారీ కూడా అదే రేంజ్‌లో లాక్ డౌన్ కిడ్స్ అంటూ ఫ్యాన్స్‌పై కౌంటర్లు వేస్తున్నాడు. తాజాగా సన్‌రైజర్స్ హైదరాబాద్ చెపాక్ లాంటి స్లో పిచ్‌లో సీఎస్కేను ఓడించి ప్లే ఆఫ్స్‌కి క్వాలిఫై అయింది. గతంలో హనుమ విహారీ చేసిన స్లో పిచ్‌పై సన్‌రైజర్స్ బ్యాటర్లు రాణించలేరు అన్న కామెంట్స్‌కి కౌంటర్ అటాక్ ఇస్తూ తిరుమలశెట్టి సుమన్ చేసిన వీడియో ఇప్పుడు వైరల్ అవుతోంది.హనుమ విహారీ వర్సెస్ సన్‌రైజర్స్ హైదరాబాద్ ఫ్యాన్స్ ఈ సిరీస్ చాలా రోజులుగా కొనసాగుతూ వస్తోంది. సన్‌రైజర్స్ హైదరాబాద్‌ను అభిమానించే కొంతమంది ఫ్యాన్స్‌ను టార్గెట్ చేస్తూ లాక్ డౌన్ కిడ్స్ అంటూ హనుమ విహారీ సోషల్ మీడియా వేదికగా కామెంట్స్ చేశాడు. తనను కావాలనే టార్గెట్ చేస్తున్నారని, ట్రోల్స్ కూడా చేస్తున్నారంటూ గతంలో వీడియోలు కూడా పెట్టాడు. అయితే, తాజాగా సన్‌రైజర్స్ హైదరాబాద్ ప్లే ఆఫ్స్‌కి చేరుకోవడంతో మరోసారి హనుమ విహారీని ఆరెంజ్ ఆర్మీ తగులుకుంది.ఐపీఎల్ 2026 సగం సీజన్ ముగిసిన తర్వాత సన్‌రైజర్స్ వరుస విజయాలు సాధిస్తున్న సమయంలో హనుమ విహారీ తన ప్లే ఆఫ్స్ టీమ్స్‌ను ప్రకటించాడు. అందులో సన్‌రైజర్స్ పేరే లేదు. పంజాబ్, ఆర్సీబీ, సీఎస్కే, గుజరాత్ టైటాన్స్ ప్లే ఆఫ్స్‌కు చేరుకుంటాయని విహారీ చెప్పాడు. హనుమ విహారీ చెప్పిన తర్వాత నుంచి పంజాబ్ ఇప్పటి వరకు ఒక్క మ్యాచ్ కూడా గెలవలేదు. చెన్నై సూపర్ కింగ్స్ పడుతూ లేస్తూ వస్తూ సన్‌రైజర్స్‌పై ఓటమితో మొత్తానికి ప్లే ఆఫ్స్ అవకాశాలు కోల్పోయింది.గుజరాత్ టైటాన్స్‌పై సన్‌రైజర్స్ హైదరాబాద్ ఓడిపోయిన తర్వాత హనుమ విహారి మరింత ఘాటు కామెంట్స్ చేశాడు. సన్‌రైజర్స్ జట్టు ఫ్లాట్ పిచ్‌ల మీదే ఆడుతుందని, స్లో పిచ్‌లపై రాణించలేదంటూ చెప్పుకొచ్చాడు. అందుకే అహ్మదాబాద్ పిచ్‌పై వందలోపే ఆలౌట్ అయిందంటూ కామెంట్స్ చేశాడు. ఈ కామెంట్స్‌పై తెలుగు కామెంటేటర్, మాజీ క్రికెటర్ తిరుమలశెట్టి సుమన్ ఇన్‌డైరెక్ట్‌గా కౌంటర్ అటాక్ ఇచ్చాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్ ప్లే ఆఫ్స్‌లోకి అడుగుపెట్టిన తర్వాత తిరుమలశెట్టి సుమన్ సోషల్ మీడియాలో ఓ వీడియో పోస్ట్ చేశాడు. ఇందులో




హనుమ విహారీ పేరు డైరెక్ట్‌గా తీసుకురాకపోయినా.. గతంలో విహారీ చేసిన ఫ్లాట్ పిచ్‌లపైనే సన్‌రైజర్స్ గెలుస్తుందని, స్లో పిచ్‌లపై బ్యాటింగ్ చేయలేదు అన్న కామెంట్స్‌పైనే సుమన్ కౌంటర్ అటాక్ ఇచ్చాడు. చెపాక్‌లో అదే స్లో పిచ్‌పై సన్‌రైజర్స్ ఆడిన తీరును సుమన్ వివరించాడు.

సన్‌రైజర్స్ టీమ్‌లో ఛాంపియన్స్ ఉన్నారని.. ప్రపంచ క్రికెట్‌లో ఆడిన ఎంతో మంది మేటి ఆటగాళ్లు ఉన్నారని వాళ్లకు ఎప్పుడు ఎక్కడ ఎలా ఆడాలో తెలుసంటూ చెప్పుకొచ్చాడు. కెప్టెన్ ప్యాట్ కమిన్స్, హెన్రిచ్ క్లాసెన్, అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్ ఇలాంటి వాళ్లంతా ఛాంపియన్ క్రికెటర్స్ అని సుమన్ గుర్తు చేశాడు. మరోసారి ఎవరైనా సన్‌రైజర్స్ ఫ్లాట్ పిచ్‌లపైనే స్కోర్ చేస్తుంది అని అంటే వాళ్లకి చెపాక్‌లో విజయాన్ని గుర్తు చేయాలని చెప్పాడు.అయితే, తిరుమలశెట్టి సుమన్ పోస్టు చేసిన వీడియో కింద సన్‌రైజర్స్ హైదరాబాద్ ఫ్యాన్స్ హార్ట్ ఎమోజీలతో కామెంట్ బాక్స్‌ని నింపేశారు. అంతేకాకుండా కొందరు ఫ్యాన్స్ అయితే.. ఇవే మాటలు కొంచెం హనమ విహారీకి కూడా చెప్పు అన్న అంటూ కామెంట్స్ చేశారు. మొత్తానికి చెప్పొచ్చు.

## గేమ్ ఛేంజర్ హెన్రిచ్ క్లాసెన్.. మిడిల్ ఓవర్లలో సీఎస్కే బౌలర్లకు నరకం చూపెట్టాడు!




చెపాక్ స్టేడియం వేదికగా జరిగిన మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ విజయంలో హెన్రిచ్ క్లాసెన్ కీలక పాత్ర పోషించాడు. కీలకమైన మిడిల్ ఓవర్లలో వికెట్లు పడకుండా కాపాడటమే కాకుండా పరుగులు రాబట్టి గేమ్ ఛేంజర్ అయ్యాడు. ఈ మ్యాచ్‌లో 26 బంతులు ఆడిన క్లాసెన్ ఆరు ఫోర్లు, రెండు సిక్సర్లతో 47 పరుగులు చేసి అవుటయ్యాడు. సీఎస్కేపై చేసిన స్కోర్‌తో క్లాసెన్ మరోసారి ఆరెంజ్ క్యాప్ అందుకున్నాడు. ఈ సీజన్‌లో క్లాసెన్ మొత్తం 555 పరుగులు చేశాడు.ఐపీఎల్ 2026లో భాగంగా చెన్నై సూపర్ కింగ్స్ – సన్‌రైజర్స్ హైదరాబాద్ మ్యాచ్‌లో గేమ్ ఛేంజర్ హెన్రిచ్ క్లాసెనే. చెపాక్ లాంటి స్లో పిచ్‌పై కనీసం సింగిల్స్ తీయడానికి కూడా ఇబ్బంది పడుతున్న సమయంలో బ్యాటింగ్‌కు వచ్చని క్లాసెన్ వరుస బౌండరీలు, వీలు చిక్కినప్పుడల్లా సిక్సర్లు బాదుతూ సన్‌రైజర్స్‌పై ఒత్తిడి తొలగించాడు. క్లాసెన్ రాణించడంతో ఇషాన్ కిషన్ కూడా మరో ఎండ్ నుంచి స్కోర్ బోర్డును ముందుకు తీసుకెళ్లాడు.అభిషేక్ శర్మ అవుటైన తర్వాత క్రీజులోకి వచ్చిన హెన్రిచ్ క్లాసెన్ చెన్నై సూపర్ కింగ్స్ ప్లే ఆఫ్స్ ఆశలను చిదిమేశాడు. 7.4 ఓవర్లలో సన్‌రైజర్స్ హైదరాబాద్ కేవలం 56 పరుగులు మాత్రమే చేసి రెండు వికెట్లు కోల్పోయింది. ఓపెనర్ అభిషేక్ శర్మ 8 ఓవర్ల పాటు క్రీజులో ఉన్నా 21 బంతుల్లో 26 పరుగులు మాత్రమే చేశాడంటే పిచ్ పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.సన్‌రైజర్స్ ఇన్నింగ్స్ 8వ ఓవర్‌లో క్రీజులోకి వచ్చిన హెన్రిచ్ క్లాసెన్ సీఎస్కే స్పిన్ ద్వయం నూర్ అహ్మద్, అకేలా హోసెన్‌ను దీటుగా ఎదుర్కొన్నాడు. స్పెన్సార్ జాన్సన్ క్యాచ్ మిస్ చేయడం కూడా సన్‌రైజర్స్‌కు కలిసొచ్చింది. కీలకమైన మిడిల్ ఓవర్లలో వికెట్ పడకుండా కాపాడటమే కాకుండా గ్యాప్ షాట్స్‌తో బౌండరీలు రాబట్టాడు. దాంతో సీఎస్కే బౌలర్లపై ఒత్తిడి పెరిగి మ్యాచ్ చేజారిపోయింది.8వ ఓవర్‌లో క్రీజులోకి వచ్చిన క్లాసెన్ 15వ ఓవర్ వరకూ క్రీజులో కొనసాగాడు. ఈ కీలకమైన మిడిల్ ఓవర్లలో వికెట్ పడకుండా సన్‌రైజర్స్ జాగ్రత్త పడింది. క్లాసెన్ 26 బంతులు ఆడి ఆరు ఫోర్లు, రెండు సిక్సర్లతో 47 పరుగులు చేసి అవుటయ్యాడు. క్లాసెన్ అవుటయ్యే సమయానికి దాదాపు మ్యాచ్ సన్‌రైజర్స్ చేతిలోనే ఉంది. ఇక ఓవరాల్‌గా ఈ సీజన్‌లో 555 పరుగులు చేసి ఆరెంజ్ క్యాప్ సొంతం చేసుకున్నాడు.

క్లాసెన్ అవుటైన తర్వాత ఇషాన్ కిషన్ ఇన్నింగ్స్‌ను ముందుకు తీసుకెళ్లాడు. 19వ ఓవర్ వరకూ క్రీజులోనే ఉన్న ఇషాన్ విజయానికి ఆరు పరుగుల దూరంలో అవుటయ్యాడు.

## ఒక్క ప్లే ఆఫ్స్ బెర్త్.. ఐదు టీములు పోటీ, ఆ లక్కీ టీమ్ ఏదో..

ఐపీఎల్ 2026లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, గుజరాత్ టైటాన్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్లు ప్లే ఆఫ్స్‌కు క్వాలిఫై అయ్యాయి. తొలి మూడు స్థానాలు ఖరారు కావడంతో ఇప్పుడు నాలుగో స్థానంలోకి ఏ జట్టు వచ్చి చేరుతుందా అనేది ఆసక్తిగా మారింది. నాలుగో ప్లేస్ కోసం ఏకంగా ఐదు జట్లు పోటీపడుతున్నాయి. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఈ ఐదు జట్లకూ ప్లే ఆఫ్స్‌కు చేరుకునే అవకాశాలు ఉన్నాయి. పంజాబ్, రాజస్థాన్, చెన్నై, ఢిల్లీ, కోల్‌కతా జట్లు ప్లే ఆఫ్స్ రేసులో కొనసాగుతున్నాయి.ఐపీఎల్ 2026 లీగ్ స్టేజ్ మ్యాచ్‌లు దాదాపు ముగిసినట్టే. ప్లే ఆఫ్స్ బెర్త్‌లు కూడా మూడు ఖరారయ్యాయి. ఇక మిగిలింది ఒకే ఒక స్థానం. ఆ స్థానం కోసం ఐదు జట్లు పోటీపడుతున్నాయి. ఐదు జట్లకీ అవకాశం ఉంది.. కానీ ఒక్కటే క్వాలిఫై కాగలదు. ఆ ఒక్క జట్టు ఏది అనేదే ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.చెపాక్ స్టేడియం వేదికగా జరిగిన చెన్నై సూపర్ కింగ్స్ – సన్‌రైజర్స్ హైదరాబాద్ మ్యాచ్ తర్వాత ప్లే ఆఫ్స్‌పై ఒక క్లారిటీ వచ్చింది. చెన్నై ఓడిపోవడంతో గెలిచిన సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో పాటు రెండో



స్థానంలో ఉన్న గుజరాత్ టైటాన్స్ కూడా క్వాలిఫై అయింది. ఒకే రోజు రెండు జట్లు క్వాలిఫై అయ్యాయి. పంజాబ్‌ను ఓడించి ప్లే ఆఫ్స్‌లో ఆర్సీబీ తొలుత అడుగుపెట్టింది. దాంతో మొత్తం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, గుజరాత్ టైటాన్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ మూడు జట్లు ప్లే ఆఫ్స్‌కి క్వాలిఫై అయ్యాయి.

ఇక మిగిలిన నాలుగో స్థానం కోసం పెద్ద యుద్ధమే జరగనుంది. ప్లే ఆఫ్స్‌లో ఆఖరి స్థానం కోసం ఏకంగా ఐదు జట్లు పోటీ పడుతున్నాయి. ఇందులో ఐదు జట్లకు అవకాశాలు ఉన్నాయి. మరి ఏ జట్టు ప్లే ఆఫ్స్‌కి క్వాలిఫై అవుతుంది.. ఏ జట్టు ఇంటి దారి పడుతుంది అనే రెండ్రోజుల్లో ఫుల్ క్లారిటీ రానుంది.ప్రస్తుతం ప్లే ఆఫ్స్‌లో నాలుగు స్థానం కోసం పోటీపడుతున్న జట్లు పంజాబ్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్, చెన్నై సూపర్ కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్, కోల్‌కతా నైట్ రైడర్స్. ఇందులో రాజస్థాన్ రాయల్స్‌కు ఎక్కువ అవకాశాలు ఉన్నాయి. రాజస్థాన్ రాయల్స్ రెండు మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది.

# ఇళయరాజాపై సెటైర్లు.. క్షమాపణలు చెప్పిన సూర్య 'కరుప్పు' టీమ్!

ప్రముఖ సంగీత దర్శకుడు, 'మ్యాస్ట్రో' ఇళయరాజాకు సూర్య 'కరుప్పు' (తెలుగులో 'వీరభద్రుడు') చిత్ర బృందం బహిరంగ క్షమాపణలు చెప్పింది. నటుడు, దర్శకుడు ఆర్జే బాలాజీ దర్శకత్వంలో సూర్య, త్రిష ప్రధాన పాత్రల్లో తెరకెక్కిన ఈ సినిమా ఇటీవలే విడుదలై బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లతో దూసుకుపోతోంది. అయితే, ఈ సినిమాలో వచ్చే ఒక సీన్‌లో బ్యాక్‌గ్రౌండ్‌లో విజయ్‌కాంత్ సినిమా పాట వినిపిస్తున్న సమయంలో, పాటల 'కాపీరైట్' వివాదాలపై వచ్చే కొన్ని సంభాషణలు పరోక్షంగా ఇళయరాజాను కించపరిచేలా మరియు వ్యంగ్యంగా ఉన్నాయంటూ ఆయన అభిమానులు, సినీ విశ్లేషకులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇటీవలి కాలంలో తన అనుమతి లేకుండా పాటలు వాడుకుంటే ఇళయరాజా లీగల్ నోటీసులు ఇస్తున్న నేపథ్యంలో, సినిమాలో పెట్టిన ఈ సెటైర్లు ఆయన మనోభావాలను దెబ్బతీసేలా



ఉన్నాయని సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చ నడిచింది. ఈ వివాదం ముదరడంతో తక్షణమే స్పందించిన చిత్ర నిర్మాణ సంస్థ 'డ్రీమ్ వారియర్ పిక్చర్స్' సోషల్ మీడియా ద్వారా ఒక అధికారిక ప్రకటన విడుదల చేస్తూ, ఇళయరాజా గారిపై తమకు ఎంతో గౌరవం ఉందని, భారతీయ సినీ రంగానికి ఆయన చేసిన సేవలు ఎంతోమందికి స్ఫూర్తిదాయకమని పేర్కొంది. ఆయన్ను అగౌరవపరచడం లేదా కించపరచడం తమ ఉద్దేశం కాదని, కేవలం ఒక సాధారణ హాస్య సందర్భంలో భాగంగా మాత్రమే ఆ డైలాగ్స్ వచ్చాయని, అవి ఎవరినీ వ్యక్తిగతంగా ఉద్దేశించి చేసినవి కావని స్పష్టం చేసింది.

# ఉరి తాడుకు ఒకడే ముడి.. మాంగళ్యానికి మూడు ముళ్లు.. ఫన్‌గా 'పురుష :' ట్రైలర్

పవన్ కళ్యాణ్ హీరోగా ఎంట్రీ ఇస్తున్న సినిమా పురుషవీరు వులవల డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీ నుంచి ప్రతీ మగాడి యుద్ధం (విజయం) వెనుక ఓ ఆడది ఉంటుంది. స్వేచ్ఛ కోసం భర్త చేసే అలుపెరుగని పోరాటం.. అంటూ ఇప్పటికే విడుదల చేసిన టీజర్, పోస్టర్లు ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ పెంచేస్తున్నాయి. కమర్షియల్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిన ఈ మూవీ మే 22న గ్రాండ్‌గా విడుదల కానుంది. ప్రమోషన్స్‌లో భాగంగా మేకర్స్ ట్రైలర్‌ను లాంచ్ చేశారు.

బహ్మచారి భర్తగా మారాలని నిర్ణయించుకున్న తర్వాత జీవితం యుద్ధ భూమిలా మారుతుంది.. అంటూ వెన్నెల కిశోర్ వాయిస్‌తో మొదలైంది ట్రైలర్. పెళ్లాం తిట్టినప్పుడు మన లోపల ఉన్న మగాడు పవర్ ఫుల్‌గా బయటకు వస్తాడు అని వీటీవీ గణేశ్ అంటుంటే.. ఉరి తాడుకు ఒకడే ముడి బిడ్డ. మాంగళ్యానికి మూడు ముళ్లు.. అని అంటున్నాడు సప్తగిరి. ఇక బాగా డిప్రెషన్‌లో ఉన్నట్టున్నారు.. అంటూ అనంత్ శ్రీరామ్ ఎంట్రీ ఇవ్వడం చూడొచ్చు. అనంత్ శ్రీరామ్



తనదైన స్టైల్‌లో కామెడీ పండించబోతున్నాడనిపిస్తుంది. బ్రహ్మచారిగా ఉన్న పవన్ కల్యాణ్ ప్రేమ, పెళ్లి చుట్టూ తిరగడంతోపాటు సప్తగిరి, కసిరెడ్డి రాజ్‌కుమార్, వెన్నెల కిశోర్‌ల చుట్టూ సినిమా ఉండబోతున్నట్టు ట్రైలర్‌తో హింట్ ఇచ్చాడు డైరెక్టర్. ఈ చిత్రాన్ని బత్తుల సరస్వతి సమర్పణలో కళ్యాణ్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై బత్తుల కోటేశ్వర రావు నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో వెన్నెల కిశోర్, వీటీవీ గణేశ్, అనంత్ శ్రీరామ్, రాజీవ్ కనకాల, పమ్మి సాయి, మిర్చి కిరణ్, గబిరాక్, అనైరా గుప్తా, సప్తగిరి, కసిరెడ్డి రాజ్‌కుమార్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. వైష్ణవి కొక్కుర, విషిక, హాసిని సుధీర్ హీరోయిన్లుగా నటిస్తున్నారు.

# మోదీ పిలుపుతో వందే భారత్ ఎక్కిన అనుపమ్ ఖేర్.. పబ్లిసిటీ స్టంట్ అంటూ నెటిజన్ల ట్రోలింగ్!

ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన ఇంధన పొదుపు పిలుపునకు బాలీవుడ్ సీనియర్ నటుడు అనుపమ్ ఖేర్ తన మద్దతును ప్రకటించారు. పశ్చిమాసియా ఉద్రిక్తతల నేపథ్యంలో దేశంలో ఇంధనాన్ని ఆదా చేయాలని, సాధ్యమైనంత వరకు ప్రజా రవాణాను ఉపయోగించాలని ప్రధాని చేసిన విజ్ఞప్తికి స్పందిస్తూ ఆయన జైపూర్ నుండి ఢిల్లీకి వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలులో ప్రయాణించారు. ఈ ప్రయాణానికి సంబంధించిన ఒక సెల్ఫీ వీడియోను ఆయన తన సోషల్ మీడియా ఖాతాలో పంచుకుంటూ, ప్రధాని మోదీ చెప్పింది వందకు వంద శాతం నిజమని, ప్రజలందరూ పెట్రోల్, డీజిల్ పొదుపు చేయడానికి పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ లేదా కార్ పూలింగ్ అలవాటు చేసుకోవాలని కోరారు. దూర ప్రయాణాలకు విమానాలు, సొంత కార్లను కాకుండా తాను వందే భారత్ రైలును ఎంచుకున్నానని, ఇవి చిన్న ప్రయత్నాలే అయినా దేశంపై పెద్ద ప్రభావం చూపుతాయని ఆయన పేర్కొన్నారు.

అయితే, అనుపమ్ ఖేర్ షేర్ చేసిన ఈ వీడియో



సోషల్ మీడియాలో నెటిజన్ల మధ్య తీవ్ర చర్చకు, విమర్శలకు దారితీసింది. సాధారణంగా లగ్జరీ కార్లు, విమానాల్లో తిరిగే సెలబ్రిటీలు కేవలం ఒకరోజు ఇలా రైలు ఎక్కి వీడియోలు తీయడం ప్రచార ఆర్భాటమేనని పలువురు నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. దేశంలో సాధారణ సామాన్యుడు ఇంధన ధరల భారం మోయలేక ఇబ్బంది పడుతుంటే, సామాన్యుడికి ఏమాత్రం అందుబాటులో లేని వందే భారత్ లాంటి ప్రీమియం రైలు టికెట్లను కొనుగోలు చేసి ప్రయాణించాలనడం ఎంతవరకు సమంజసమని కొందరు ప్రశ్నిస్తుండగా.. ప్రభుత్వం ఇంధన ధరలను తగ్గించకుండా ప్రజలను ప్రయాణాలు తగ్గించుకోమనడం ఏంటని, దానికి ఈ నటుడు మద్దతు ఇవ్వడం ఏంటని మరికొందరు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# వచ్చే ఎన్నికల్లో భూమా మౌనిక పోటీ.. భార్య పొలిటికల్ ఎంట్రీపై క్లారిటీ ఇచ్చిన మంచు మనోజ్

టాలీవుడ్ నటుడు మంచు మనోజ్ త్వరలోనే తన భార్య భూమా మౌనిక రెడ్డి రాజకీయాల్లోకి అడుగుపెట్టబోతున్నట్లు అధికారికంగా ప్రకటించారు. మే 20న తన పుట్టినరోజును పురస్కరించుకుని మంగళవారం ఆయన మీడియాతో ప్రత్యేకంగా మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన ఇటీవల స్థాపించిన 'ఐక్య ధైర్యసేన సమితి' శయాలతో పాటు తన వ్యక్తిగత, రాజకీయ భవిష్యత్తుపై పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు."సమాజంలో మార్పు కోసం, ప్రజలకు సేవలందించడమే లక్ష్యంగా 'ఐక్య' సంస్థను ప్రారంభించినట్లు మనోజ్ వెల్లడించారు. దీనిపై వస్తున్న పుకార్లను కొట్టిపారేస్తూ ఇది కేవలం ఒక సేవా సంస్థ మాత్రమేనని, దీనికి ఎలాంటి రాజకీయ రంగు లేదని స్పష్టం



చేశారు. ఏ పార్టీతోనూ దీనికి ముడిపెట్టవద్దని కోరిన ఆయన, ఈ సంస్థ ద్వారా రెండు తెలుగు రాష్ట్రాల్లో చేపట్టే సేవా కార్యక్రమాలకు తన సొంత నిధులనే వెచ్చించనున్నట్లు ప్రకటించారు. సమాజంలో అణచివేతకు గురవుతున్న వారి తరఫున, ప్రజల సమస్యలపై నిలబడే ఒక గొంతుకగా ఈ వేదికను సిద్ధం చేసినట్లు తెలిపారు. అదే సమయంలో తన భార్య మౌనిక రాజకీయరంగ ప్రవేశంపై వస్తున్న వార్తలను మనోజ్ ధ్రువీకరించారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఆమె ఖచ్చితంగా పోటీ చేస్తారని స్పష్టం చేస్తూ, తాము ఇప్పటికే పరోక్షంగా రాజకీయాల్లో భాగమయ్యామని, మౌనిక వచ్చే ఎన్నికల బరిలో నిలవడం ఖాయమని పేర్కొంటూ ఆమె పొలిటికల్ ఎంట్రీపై ఉన్న ఉత్కంఠకు తెరదించారు.

# కమల్ హాసన్ నిర్మాణంలో శివకార్తికేయన్ 'సెయోన్'.. గ్రాండ్‌గా ప్రారంభమైన షూటింగ్!




'అమరన్' వంటి బ్లాక్‌బస్టర్ హిట్ తర్వాత నటుడు శివకార్తికేయన్, లోకనాయకుడు కమల్ హాసన్ కాంబినేషన్‌లో మరో క్రేజీ ప్రాజెక్ట్ పట్టాలెక్కింది. రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ టర్మరిక్ మీడియా బ్యానర్లపై కమల్ హాసన్, ఆర్. మహేంద్రన్ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న చిత్రం 'సెయోన్' శివకుమార్ మురుగేశన్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం యొక్క రెగ్యులర్ షూటింగ్ సోమవారం మధురైలో గ్రాండ్‌గా పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది. ఈ సందర్భంగా చిత్రయూనిట్ సోషల్ మీడియా వేదికగా సరికొత్త పవర్‌ఫుల్ పోస్టర్‌ను విడుదల చేస్తూ అనే హ్యాష్‌ట్యాగ్‌తో అధికారికంగా ప్రకటించింది. ఈ కొత్త పోస్టర్‌లో శివకార్తికేయన్ ఎంతో ఇంటెన్స్ అండ్ రగ్గడ్ లుక్‌లో, కోపంతో రగిలిపోతూ కనిపిస్తున్న విజువల్స్ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. మాస్, రూరల్ యాక్షన్ డ్రామా, మరియు ఆధ్యాత్మిక అంశాల కలబోతగా ఈ చిత్రం రూపొందుతోంది. ఈ సినిమాలో శివకార్తికేయన్ సరసన కింగ్‌డమ్ ఫేమ్ భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తోంది. ఆమె నటిస్తున్న మొదటి స్ట్రెయిట్ తమిళ్ సినిమా ఇది కావడం విశేషం. క్రేజీ మ్యూజిక్ డైరెక్టర్ సంతోష్ నారాయణన్ ఈ చిత్రానికి సంగీతాన్ని అందిస్తుండగా, బాల శరవణన్, అరుళ్ దాస్, రైచల్ రెబెక్కా తదితరులు కీలక పోషిస్తున్నారు

# సీఎం విజయ్‌ను కలిసిన వెంకట్ ప్రభు.. గిఫ్ట్‌గా ఐకానిక్ నంబర్ ప్లేట్

తమిళనాడు ముఖ్యమంత్రి దళపతి విజయ్‌ను ప్రముఖ దర్శకుడు వెంకట్ ప్రభు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన బ్లాక్‌బస్టర్ చిత్రం 'ది గోట్' (ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్)కు సంబంధించిన ఒక ప్రత్యేకమైన కానుకను సీఎం విజయ్‌కు ఆయన అందజేశారు. ఆ సినిమాలో విజయ్ పాత్ర ఉపయోగించిన కారుకు చెందిన ఐకానిక్ నంబర్ ప్లేట్ ఫ్రేమ్ కట్టించి మరీ ఆయనకు బహుమతిగా ఇవ్వడం విశేషం. గత 2024 ఫిబ్రవరిలో విజయ్ 'తమిళగ వెట్రి కజగం' (టీవీకే) పార్టీని స్థాపించిన కొన్ని నెలలకే 'ది గోట్' సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ చిత్రంలోని ఒక కీలక సన్నివేశంలో 'ఏచీ07జవీ2026' అనే నంబర్ ప్లేట్ ఉన్న కారును విజయ్ నడుపుతూ కనిపిస్తారు.




2026 అసెంబ్లీ ఎన్నికల్లో విజయ్ రాజకీయ ప్రస్థానాన్ని, ఆయన ముఖ్యమంత్రి అవుతారనే విషయాన్ని దర్శకుడు వెంకట్ ప్రభు అప్పట్లోనే ఈ నంబర్ ప్లేట్ ద్వారా ముందే ఊహించి క్రిప్టిక్‌గా చూపించారంటూ ఇటీవల సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున రీల్స్, మీమ్స్ వైరల్ అయ్యాయి. ఈ నేపథ్యంలోనే ఆ క్రేజీ నంబర్ ప్లేట్‌ను వెంకట్ ప్రభు స్వయంగా ముఖ్యమంత్రికి అందజేశారు. ఈ అపురూపమైన క్షణాలకు సంబంధించిన ఫొటోలను వెంకట్ ప్రభు తన అధికారిక ఎక్స్ (ట్విటర్) వేదికగా పంచుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు. విజయ్ అన్న చరిత్ర సృష్టించారని కొనియాడుతూ, మన ముఖ్యమంత్రి విజయ్ అన్నను కలిసి ఈ మొదటి అపురూప కానుకను ప్రెజెంట్ చేయడం తనకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని పేర్కొన్నారు. అంతేకాకుండా ఇది కేవలం ఒక ఆరంభం మాత్రమేనంటూ 'ఏచీ07జవీ2026' హ్యాష్‌ట్యాగ్‌ను జోడించారు. ఇటీవల మే 10న చెన్నైలోని నెహ్రూ ఇండోర్ స్టేడియంలో జరిగిన అత్యంత భారీ బహిరంగ సభలో విజయ్ తమిళనాడు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన విషయం తెలిసిందే. కాగా, రాజకీయాల్లో బిజీ అయిన విజయ్ నటించిన చివరి చిత్రం 'జననాయగన్' ఈ ఏడాది ఆగస్టులో సమాచారం ఇస్తున్నాయి.

# నేడే విధ్వంసం.. అర్ధరాత్రి ఎన్టీఆర్ ప్రశాంత్ నీల్ 'డ్రాగన్' గ్లింప్స్ అప్‌డేట్!

యంగ్ టైగర్ ఎన్టీఆర్, సెన్సేషనల్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో రూపుదిద్దుకుంటున్న మోస్ట్ అవైటెడ్ పాన్-ఇండియా చిత్రం నుంచి ఎట్టకేలకు ఒక భారీ అప్‌డేట్ వచ్చేసింది. యంగ్ టైగర్ ఎన్టీఆర్ పుట్టినరోజు (మే 20) పురస్కరించుకుని, మేకర్స్ అభిమానుల కోసం ఒక అద్భుతమైన సర్ప్రైజ్ ప్లాన్ చేశారు. ఈ రోజు అర్థరాత్రి సరిగ్గా 11:52 గంటలకి ఈ చిత్రం యొక్క ఫస్ట్ గ్లింప్స్ డిజిటల్ ప్లాట్‌ఫార్మ్‌తో పాటు, ఎంపిక చేసిన థియేటర్లలో భారీ ఎత్తున విడుదల చేయబోతున్నారు. ఈ చిత్రానికి "డ్రాగన్" అనే టైటిల్‌ను ఖరారు చేసినట్లు ఫిల్మ్ నగర్ సర్కిల్స్‌లో గట్టి టాక్ వినిపిస్తోంది. సెన్సార్ బోర్డ్ వెబ్‌సైట్‌లో




కూడా 'గ్లింప్స్ ఆఫ్ డ్రాగన్' పేరుతో సర్టిఫికేట్ పొందినట్లు సమాచారం రావడంతో అభిమానుల్లో అంచనాలు రెట్టింపయ్యాయి. ఈ రాత్రి గ్లింప్స్ ద్వారా టైటిల్‌ను అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. సాధారణంగా వచ్చే టీజర్లు లేదా గ్లింప్స్‌లు ఒకటి లేదా రెండు నిమిషాలు మాత్రమే ఉంటాయి. కానీ, ప్రశాంత్ నీల్ ఈసారి భిన్నంగా ఏకంగా 4 నిమిషాల 35 సెకన్ల రన్ టైమ్‌తో ఈ గ్లింప్స్‌ను కట్ చేసినట్లు తెలుస్తోంది. సినిమా యొక్క కథా నేపథ్యాన్ని, ఆ ప్రపంచాన్ని ప్రేక్షకులకు పరిచయం చేయడం కోసమే ఇంత సుదీర్ఘమైన విజువల్స్‌ను ప్లాన్ చేశారట. మైత్రీ మూవీ మేకర్స్ మరియు ఎన్టీఆర్ ఆర్ట్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ హై బడ్జెట్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో కన్నడ బ్యూటీ రుక్మిణీ వసంత్ కథానాయికగా నటిస్తుండగా, బాలీవుడ్ స్టార్ అనిల్ కపూర్ ఒక కీలక పాత్రలో కనిపించనున్నారు. 'కేజీఎఫ్', 'సలార్' చిత్రాలకు ఊపిరి పోసిన రవి బస్రూర్ ఈ చిత్రానికి సంగీతాన్ని అందిస్తున్నారు. ఈ క్రేజీ పాన్-ఇండియా థియేటర్లలోకి రానుంది.

# శ్రీలంక తమిళులకు సంఘీభావం.. ప్రభాకరన్‌కు నివాళులర్పించిన సీఎం విజయ్!

శ్రీలంక అంతర్యుద్ధం ప్రాణాలు కోల్పోయిన వేలాది మంది తమిళులను స్మరించుకుంటూ జరుపుకునే ముల్లివైకల్ స్మరణ దినోత్సవం సందర్భంగా తమిళనాడు ముఖ్యమంత్రి, తమిళగ వెట్రి కళగం అధినేత సి. జోసెఫ్ విజయ్ శ్రీలంక తమిళులకు తన గట్టి సంఘీభావాన్ని ప్రకటించారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. 'ముల్లివైకల్ సంబంధించిన చేదు జ్ఞాపకాలు, ఆనాటి మారణహోమం సృష్టించిన గాయాలు మన హృదయాలలో ఎప్పటికీ సజీవంగానే ఉంటాయి. సముద్రం అవతల నివసిస్తున్న మన తమిళ బంధువుల హక్కుల కోసం, వారి న్యాయమైన పోరాటాల కోసం మేము ఎల్లప్పుడూ అండగా ఉంటాం' అని విజయ్ స్పష్టం చేశారు.

శ్రీలంక అంతర్యుద్ధానికి ముగింపు పలుకుతూ



2009 మే 18న ఎల్‌టీటీఇ వ్యవస్థాపకుడు వేలుపిళ్లై ప్రభాకరన్ ముల్లివైకల్ తీరంలో హతమయ్యారు. ఈ నేపథ్యంలోనే, ఆ యుద్ధంలో ముల్లివైకల్ గ్రామంలో దారుణంగా ఊచకోతకు గురైన, అదృశ్యమైన వేలాది మంది అమాయక తమిళ పౌరుల జ్ఞాపకార్థం ప్రతి ఏటా మే 18ని ప్రపంచవ్యాప్త తమిళ సమాజం 'ముల్లివైకల్ స్మరణ దినోత్సవం'గా పాటిస్తోంది. దాదాపు 26 ఏళ్ల పాటు సాగిన ఈ రక్తపాతంలో ప్రాణాలు కోల్పోయిన తమ బంధువులకు నివాళులర్పించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

Printed by SREE SESHA SAI ENTERPRISES Published by KANDADI MAHENDER REDDY on behalf of KANDADI MAHENDER REDDY, printed at MEDCHAL MALKAJGIRI and published at Flat no.101, Ushodaya Towers, IDA Jeedimetla, Quthbullapur editor KANDADI MAHENDER REDDY, RNI NO ; TGTEL/25/A0880, CONTACT : 94906 17666, 9490617567